ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

ఆదివారం 7-9-2025 | సంపుటి : 21 | సంచిక : 353 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ముంబైలో ఉగ్ర బెదిరింపులు

నిందితుడిని పట్టుకున్న పోలీసులు

స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

ముంబయి,సెప్టెంబర్6(నినాదం): దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు.

2

Maoist Encounter

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

కోటి రూపాయల కలశం తస్కరణ



న్యూఢిల్లీ,సెప్టెంబర్6(నినాదం): దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు

## చర్లపల్లిలో మాదకద్రవ్యాల ఫ్యాక్టరీ

నిఘావేసి పట్టుకున్న పోలీసులు



హైదరాబాద్,సెప్టెంబర్6(నినాదం): పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మెఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ ముఠా నుంచి సుమారు రూ. 12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నా రు. మహారాష్ట్రకు చెందిన మీరాభయందర్, వసాయివిరార్ పోలీసులు కొన్నాళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢాచారులను రంగంలోకి దించి వారాల పాటు- రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్ లోని చర్లపల్లిలో ఉన్నట్లు- పక్కా సమాచారం సేకరించారు. ఈనేపథ్యంలో స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ

ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి

02



న్యూఢిల్లీ,సెప్టెంబర్6(నినాదం): జీఎస్టీ శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బీజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు



విజయవాడ,సెప్టెంబర్6(నినాదం: చేసుకుంది.. ఈ కేసులో ముగ్గురు కీలక నిందితులకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. శనివారం ఈ కేసు విచారణ జరిపిన ఏసీబీ కోర్టు ధనుంజయ్, కృష్ణమోహన్, బాలాజీ గోవిందప్పలకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని గంటల్లోనే ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు రూ.లక్ష చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసులో మే 13న అరెస్టయిన బాలాజీ గోవిందప్పను, మే 16న ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు పోలీసులు.లిక్కర్ స్కాం కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు.ఈ కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇప్పటివరకు నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందంటూ కేసు నమోదు కావడం ఏపీ రాజకీయాల్లో పెను సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఇవాళ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు.

## స్మార్ట్ ఫోన్ల రాకతో లఘుచిత్రాలకు ఆదరణ

సామాజిక స్పృహతో పాటు వినోదానికి ప్రాధాన్యం: మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు,సెప్టెంబర్6(నినాదం): స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు-, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహారావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సమాజంలో ప్రజలను చైతన్యపరిచి, సామాజిక రుగ్మతలను తొలగించేందుకు లఘు చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలు సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటికి విపరీతమైన ఆదరణ పెరిగింది. చిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి... ఇలా ఎందరో కళాకారులు రాణించారని నిమ్మల రామానాయుడు తెలిపారు.

## మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్




ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతి

విజయవాడ,సెప్టెంబర్6(నినాదం): మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు 5 రోజులపాటు- మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మిథున్ రెడ్డి విడుదల అయ్యారు. ఎంపీ మిథున్‌రెడ్డి రెగ్యులర్ బెయిల్‌పై ఎనిమిదో తేదీన విచారణ జరగనుంది. ఎంపీ మిథున్ రెడ్డికి రాజమండ్రి సెంట్రల్ జైలులో సకల మర్యాదలూ జరుగుతున్నాయి. ఆయన ఉండే జైలు గదిలో 8 ఫ్యాన్లు, జైలుకు వచ్చిన మూడో రోజు నుంచే కూలర్, మినరల్ వాటర్, మంచం, టేబుల్, కుర్చీలు, దుప్పట్లు- మార్చడానికి.. గది శుభ్రం చేయడానికి ఖైదీలు, దోమలు రాకుండా కిటికీలకు దోమ తెరలు సైతం ఏర్పాటు- చేయబడ్డాయి. కోర్టు ఆదేశాలకు మించి అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారంలో ఆదివారం తప్ప మిగతా ఆరు రోజులు కుటుంబీకులు, స్నేహితులు, న్యాయవాదులను మిథున్ రెడ్డి కలుస్తున్నారు.

02

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

### మంత్రి లోకేశ్ స్పష్టం



అమరావతి,సెప్టెంబర్6(నినాదం): రానున్న 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు-.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు- తెలిపారు.సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు.



సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు- వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటు-ంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

## నదిలోకి దూకి యువతి ఆత్మహత్య

అనకాపల్లి,(నినాదం): మునగపాక మండలం ఉమ్మలాడ వద్ద దారుణ ఘటన చోటు-చేసుకుంది. శారదా నది వంతెనపై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతి శారదా నదిలో దూకడాన్ని గమనించిన వాహన దారుడు పోలీసులకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లు- తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శారదా నది వంతెనపై ఉన్న యువతి ఫోను, చెప్పులు ఆధారంగా మృతురాలు కీర్తిగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. యువతి బలవన్మరణానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు.

## పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం

కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో ఆరుగురు దుర్మరణం

02

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

అపోలోకు తరలించి చికిత్స




హైదరాబాద్,(నినాదం): సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు- వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్???లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

## భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



అమరావతి,సెప్టెంబర్6(నినాదం): వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు.

02

## ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్



న్యూఢిల్లీ,సెప్టెంబర్6(నినాదం): ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈభారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు.


02

## పులకించిన భక్తజనం

శోభాయమానంగా గనేశ్ నిమజ్జనోత్సవం

ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ

మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి



హైదరాబాద్,సెప్టెంబర్6(నినాదం): వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు.



## కాళేశ్వరంతో కమిషన్లు లాగారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు

మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు

02

వనపర్తి,సెప్టెంబర్6(): కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమిషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



నిజామాబాద్,సెప్టెంబర్6(నినాదం): యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

02

### ఢిల్లీలోని ఎర్రకోటలో

# దొంగలు

కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపా యల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

**ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత**

**మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు**

**నిజామాబాద్,సెప్టెంబర్6(నినాదం):** యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.

## పులకించిన భక్తజనం

**శోభాయమానంగా గనేశ్ నిమజ్జనోత్సవం**

**ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ**

**మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి**

**హైదరాబాద్,సెప్టెంబర్6(నినాదం):** వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె-లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, -టె-లిఫోన్ భవన్, తెలుగు తల్లి ÷-లఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహాగణపతితో పాటు- అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.

## ముంబైలో ఉగ్ర బెదరింపులు

**నిందితుడిని పట్టుకున్న పోలీసులు**

**స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు**

**ముంబయి,సెప్టెంబర్6(నినాదం):** దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు-దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్విని కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు- నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు- వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో -క్రై-మ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ- -టె-ర్రరిస్ట్ స్క్వాడ్, ఇతర దర్యాప్తు సంఘాలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

## మద్దతు ధరల కోసం ఆందోళన

### రోడ్డుపై బైఠాయించిన పొగాకు రైతులు

**గుంటూరు,సెప్టెంబర్6(నినాదం):** న్యాయం చేయాలనీ, పొగాకుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పొగాకు రైతులు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టిచెరుకూరు మండలం ఐదవ మైలు కొనుగోలు కేంద్రం వద్ద పాత మద్రాసు రోడ్డు పై ఎండలో బైఠాయించి నిరసన తెలిపారు. పొగాకును మద్దతు ధరలకు కొనడం లేదని, ఏవో కారణాలు చెబుతూ రిజక్ట్ చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు చెక్కుల లోడుతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుగా పెట్టి ఆందోళన తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కొత్తగావచ్చిన బెయర్‌నీమార్చాలని కోరారు.పొగాకు రైతులంతా కాకుమాను నుండి దూరాల నుండి వస్తున్నారనీ, ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. పొగాకు చెక్కులు చూసి ఇరవై చెక్కులు ఉంటే ఇరవై చెక్కులను కూడా రిజెక్ట్ చేస్తున్నారని చెప్పారు. కొంత మందికి ఆరు వేల రూపాయలను వేస్తున్నారని, బెయర్‌ని మార్చాలని కోరారు. పొగాకు గిట్టు-బాటు- ధర ఏమిటో ప్రభుత్వమే బోర్డులు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో సుమారు కిలో మీటరు దూరం రెండు వైపుల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

### నేడు చంద్రగ్రహణంతో ఆలయం మూసివేత

**తిరుమల,సెప్టెంబర్6(నినాదం):**తిరుమలకు భక్తులు పోటెత్తారు. శనివారం వారాంతం కావడంతో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు- భక్తులతో కిటకిటలాడాయి. బయట 4 కిమీ మేర భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారు . ఉచిత సర్వ దర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. -టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు 7 గంటల సమయం.300/ రూపాయల ప్రత్యేక దర్శనం భక్తులకు 5 గంటల సమయం పట్టింది. ఇక శుక్రవారం తిరుమల శ్రీవారిని 69 వేల 531 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31 వేల 439 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.49 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. ఆదివారం చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు ఆలయాన్ని 12గంటల పాటు- మూసివేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం ఉదయం ఆరు గంటల వరకూ స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. ఆదివారం రోజున శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో తీసుకున్న భక్తులను మధ్యాహ్నం 1.30 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సెప్టెంబర్ 7 ఆదివారం చంద్రగ్రహణం కావడంతో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదని, ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశామని టీటీడీ అధికారులు తెలిపారు.

# రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

**జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ**

**ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(నినాదం):** జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టి- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

## ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

**ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి**

**కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(నినాదం):**ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ భారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు- పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు- భారీ వర్షాలు బియాస్, స-÷-లటె-జ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు- సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు-, చాలా మంది గల్లంతు అయినట్లు- సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్ళు, పశువులు, పండ్ల చెట్లు-, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు- నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

### శోభాయాత్రలో అపశృతి

**డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన వ్యక్తి**

**నారాయణపేట,సెప్టెంబర్6(నినాదం):** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నృత్యం చేస్తూనే ఓ వ్యక్తి కుప్పకూలాడు. నారాయణపేట పురపాలికలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శేఖర్(45) గుండెపోటుతో మృతి చెందాడు. నిమజ్జన ఉత్సవాల్లో డ్యాన్స్ చేస్తూ పడిపోయాడు. విషయాన్ని గమనించిన స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సీపీఆర్ చేసి.. స్థానికుల సాయంతో ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే శేఖర్ మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

### పావగఢ్ శక్తి పీఠంలో

## ఘోర ప్రమాదం

**కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో ఆరుగురు దుర్మరణం**

**గాంధీనగర్,సెప్టెంబర్6(నినాదం)** గుజరాత్‌లోని పంచ్‌మహల్ జిల్లాలోని పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం జరిగింది. కార్గో రోప్‌వే వైర్ అకస్మాత్తుగా తెగిపోవడంతో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు ఉన్నారని చెబుతున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. పంచ్‌మ హల్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హరీష్ దుధత్ ఈ సంఘటనను ధృవీకరించారు. ప్రమాదం తర్వాత, మొత్తం ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పావగఢ్ కొండ దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉంది. భక్తులు 2000 మెట్లు- ఎక్కడం ద్వారా లేదా రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకుంటారు. అయితే, శనివారం ఉదయం నుండి రోప్‌వే సేవ మూసివేయబడింది. వస్తువులను తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో రోప్‌వేలో ఈ ప్రమాదం జరిగింది. పావగఢ్ శక్తి పీఠం మహాకాళి అమ్మవారికి అంకితం ఇవ్వబడింది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మందిభక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ప్రమాదం జర గడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక దర్యాప్తు తర్వాతే ప్రమాదానికి అసలు కారణం స్పష్టంగా తెలు స్తుందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం, మృతుల కుటు-ంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు , అగ్ని మాపక శాఖ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆరుగురు మరణించి నట్లు- నిర్ధారించామని పావగఢ్ ఎస్పీ హరీష్ దుధత్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించామని వెల్లడించారు. బలమైన గాలుల కారణంగా, ప్రయాణీకుల భద్రత కోసం రోప్‌వే ఆపరేషన్‌ను కూడా నిలిపివేశారని చెప్పుకొచ్చారు.

### యూరియాపై

## 9న అన్నదాత పోరు

**వైసిపి కోఆర్డినేటర్ సజ్జల వెల్లడి**

**అమరావతి,సెప్టెంబర్6(నినాదం):** రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సిఎం చంద్రబాబు మాట్లాడతారా? అని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లిలో ఈ నెల 9 న వైఎస్‌ఆర్‌పి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, యూరియా కొరత, రైతాంగ సమస్యలపై నిరసనలకు పిలుపునిస్తున్నామని తెలియజేశారు. ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనులకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'అన్నదాత పోరు' పోస్టర్ ని ఆవిష్కరించనున్నామని పేర్కొన్నారు. తొక్కుతాం, నారతీస్తామంటూ రైతులను బెదిరిస్తారా? అని రైతులంటే ఏపి సిఎంచంద్రబాబు నాయుడుకు ఎందుకంత చిన్నచూపు?అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ మెడలు వంచుతామని, రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తామని సజ్జల హెచ్చరించారు. 9న ఆర్ డివో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతామని అన్నారు. యూరియాను టిడిపి నేతలే బ్లాక్ మార్కెట్ కు తరలించుకున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

### ఎట్టకేలకు తాడిపత్రికి

## చేరుకున్న పెద్దారెడ్డి

**అనంతపురం,సెప్టెంబర్6(నినాదం):** అనంతపురం జిల్లా తాడిపత్రికి వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేరుకున్నారు. 15 నెలల తర్వాత పెద్దారెడ్డి సొంత ఇంటికి చేరుకున్నారు. ఎన్నికల సమయంలో ఘర్షణల కారణంగా ఆయన తాడిపత్రికి దూరంగా ఉంటున్నారు. సుప్రీం అనుమతులతో పెద్దారెడ్డి తాడిపత్రి చేరుకున్నారు. ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు- చేశారు. తాడిపత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు- చేశారు. తిమ్మంపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్దారెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఓడినా గెలిచినా ప్యాక్షనిజం చేస్తామని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయనను తాడిపత్రికి రాకుండా టిడిపి కార్యకర్తలు అడ్డుకుంటు-న్నారు. హైకోర్టు ఆర్డర్స్ ఉన్నప్పటి తనని తాడిపత్రి రానివ్వడంలేదని కేతిరెడ్డి ఘాటు- విమర్శలు చేసిన విషయం తెలిసిందే. గతంలో తాడిపత్రికి కేతిరెడ్డి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తులు ఆయన ఇంటిని చుట్టు-ముట్టడానికి ప్రయత్నించారు.

### మాతృభాషతో చదువు

## ఉద్యోగాల అనుసంధానం

**అప్పుడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గుతుంది**


**తూమాటి దోణప్ప వర్ధంతి కార్యక్రమంలో వెంకయ్య**

**విజయవాడ,సెప్టెంబర్6(నినాదం):** చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి

**గేమ్ ఛేంజర్ కానుందన్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం,సెప్టెంబర్6(నినాదం):** ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారి ఖమ్మం జిల్లాకు వరంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మం నగర శివారులో ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు, మున్నేరు బ్రిడ్జి పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ- ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఖమ్మం???దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటు-లో తేవాలని ఆదేశించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు.. తెలంగాణకు గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తికావడం వల్ల గంటన్నర సమయంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్, గోదావరి జిల్లాలవారు, ఒడిశా వెళ్ళేవారికి ప్రయాణం 150 కిలోమీటర్లు తగ్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం



ఎగ్జిట్ ఎ÷-లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ÷-లఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి - జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతులకు ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు- చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు- ఉన్నందున 365 రోజుల పాటు- హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జితో పాటు- ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ- చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డిఒ నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరికరుణ సైదుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,వ డ్డెబోయిన నర్సింహారావు, బ్రహ్మారెడ్డి, ఏడుకొండలు, అంజిరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జగన్ యూరియా

# రాజకీయం తగదు

**రైతులకు లోటు లేకుండా యూరియా సరఫరా**

**మండిపడ్డ టిడిపి అధికార ప్రతినిధి వర్మ**

కాకినాడ,సెప్టెంబర్6(నినాదం): రైతుకు కావాల్సినంత యూరియా అందుతున్నప్పటికీ జగన్ కావాలని రాద్ధాంతం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఏపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లాకు 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటికే 19, 385 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ-ల ద్వారా అందిందని వివరించారు సత్యనారాయణ వర్మ. శనివారం పిఠాపురంలో వర్మ మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకునే వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటు-కే యూరియా అందుతుంటే జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు యూరియాను సంపూర్ణంగా రైతులకు అందించని ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. జగన్ హయాంలో ధాన్యం రైతులకు ఏడాది గడిస్తేనే కానీ పైసలు వచ్చేవి కాదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నెల రోజుల్లోనే అన్నదాతలకు డబ్బులు అందించి రైతు పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారని మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పేర్కొన్నారు.



## భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

**ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ**

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**

**అమరావతి,సెప్టెంబర్6(నినాదం):** వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు- కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు- చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు- తెలిపారు.

అయితే.. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని ఊరువాడా డప్పు కొట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లకు గాను కేవలం రూ.1,451 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఇందులో రూ.975 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నియోజకవర్గం పులివెందుల కాలేజీకి రూ.168 కోట్లు- పెండింగ్ వర్క్స్ ఉన్నాయని తెలిపారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపూరు, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లోని కళాశాలల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని.. జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్తున్నాం





**రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం**

**ఆబ్కారీ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**ఇందిరమ్మ మంజూరులో గత పాలకుల్లా ముఖం చూసి బొట్టుపెట్టలే**

**పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**


**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం):** గత పాలకులు 10 సంవత్సరాల్లో రూ. 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి వెళ్లినప్పటికీ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. ప్రజల దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం అసలు ప్రభుత్వం అంటే ఇలా ఉండాలని ప్రజల చేత శభాస్ అని మెప్పులు పొందుతున్నామని చెప్పారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 500 లకే సిలిండరు, రూ. 21 వేల కోట్లతో రెండు లక్షల వరకు రైతు రుణ మాఫీ, గత ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు రూ. 10 వేల చొప్పున రైతు భరోసా ఇస్తే ఈ ప్రభుత్వం రూ. 12 వేల చొప్పున ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని అంటే ఈ ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో కొత్తగా 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు పాత రేషన్ కార్డుల్లో పెళ్ళైన, పుట్టిన వారి పేర్లు కొత్తగా చేర్చడం జరిగిందన్నారు. గత పాలకులు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని, కనీసం సంవత్సరానికి 2 లక్షల ఇల్లు కట్టిన ఐదు సంవత్సరాల్లో 10 లక్షల ఇళ్లు కట్టేవారని కానీ వారికి పేదల సంక్షేమం కంటే కమిషన్లే ముఖ్యమని కాళేశ్వరం కట్టారని ఆయన దుయ్యబట్టారు. ప్రజాపాలనలో తొలి విడతగా రూ. 22,500 కోట్ల నిధులతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో కలెక్టర్ ఆదర్శ్ సురభి చాలా బాగా పనిచేస్తున్నారని అభినందించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పాలకుల ముందు ప్రభుత్వాలు నడిపిన పాలకులు రూ. 70 వేల కోట్ల రుణాలు చేస్తే గత పాలకులు 10 సంవత్సరాల్లో రూ. 8 లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి వందకు ఒకరిద్దరి మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పారు. రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి స్వంత ఇల్లు లేదని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకోసం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.



ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజక వర్గంలో తూడి మేఘా రెడ్డిని గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇప్పటికే రూ. 1000 కోట్లు ఒకసారి మరోసారి రూ. 280 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 6,127 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 3565 ఇళ్లకు మార్క్ అవుట్ ఇవ్వగా నేటి వరకు 180 చెత్తు లెవెల్ పూర్తి అయ్యాయని, 150 ఇళ్లు రూఫ్ లెవెల్, 1220 బేస్మెంట్ లెవెల్ పూర్తి అయి మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని వీరేశ్ ఆధ్వర్యంలో.. గణపతికి ఘనంగా పూజలు

**హైదరాబాద్, నినాదం:** బాచుపల్లిలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహ మండపంలో కాసాని వీరేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సు సంపన్నం కావాలని, అట్టడుగు వర్గాలు అభివృద్ధి పదంలో నడవాలని ఆయన ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించి గణపతిని వేడుకొన్నారు.









# నిద్రమత్తులో ఆధ్యాత్మికం.. చిత్తయిన పేదకుటుంబం

**గణేష్ నిమజ్జన వేళ అపశృతి**

**గోదావరి నదిలో గల్లంతైన యువకుడు**

**విగ్రహాన్ని తరలిస్తుండగా ప్రమాదం**

**ఏటా పెరుగుతున్న విగ్రహాలు, కంట్రోల్ తప్పిన చర్యలు**

**గోదావరిఖని, సెప్టెంబరు 06(నినాదం):** గణేష్ నవరాత్రుల వేడుకలకు పూర్తిగా అర్థం, పరమార్థం మారుతోంది. భక్తి శ్రద్ధలు, నిష్టనియమాలతో సాగాల్సిన యాత్రకాస్తా నిద్రమత్తులో మునిగి తేలు తోంది. ఈ నిమజ్జనం కాస్తా ఓ పేద కుటుంబం లో నిండువిషాదాన్ని నింపింది. ఉన్న ఒక్కగా నొక్క కొడుకును ఆ కుటుంబానికి దూరం చేసింది.

**వివరాలిలా ఉన్నాయి.....**

రామగుండం పారిశ్రామిక ప్రాంత వ్యాప్తంగా వెలసిన గణేష్ విగ్రహాలకు శుక్రవారం నిమజ్జనం జరిగింది. దీనికి గాను గోదావరి బ్రిడ్జిపై 35 పాయింట్లను అధికారులు ఏర్పాటు చేయగా, రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంతంలోని అక్బర్ నగర్ కు చెందిన ఓ విగ్రహం 11 వ నెంబర్ పాయింట్ వద్దకు చేరుకుంది. ఆపై విగ్రహాన్ని గోదావరిలోకి దింపేలోపే నడకట్ల రాజేష్ అనే 23 ఏళ్ల యువకుడు అదుపుతప్పి గోదావరిలో పడిపోయాడు. విషయం గమనించిన రెస్క్యూ సిబ్బంధి కాపాడేందుకు ప్రయత్నించినా నీటి ఫ్లో ఎక్కువగా ఉండటంతో ఫలితం లేకపోయింది. శనివారం సాయంత్రం వరకూ రాజేష్ ది ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో రామగుండంలో విశాదచాయలు అలుముకున్నాయి. ఉన్న ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన రాజేష్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.



**విచ్చలవిడి మద్యం.. నియంత్రణ వైఫల్యం.....**

కాగా ఊరేగింపు తెల్లవార్లు సాగడంతో ఏర్పడ్డ నిద్రమత్తు వల్లే ప్రమాదం జరిగిందని, ఆ సమయంలో తనతో ఉన్న మరి కొందరు సైతం తీవ్రమైకంలో ఉన్నట్లు రాజేష్ ప్రమాదఘటనను దగ్గరగా చూసిన కొందరు చెబుతున్నారు. ఈ ఒక్కటే కాదు శుక్రవారం ఊరేగింపులో పాల్గొన్న అనేక విగ్రహాల వెంట మద్యం విచ్చలవిడిగా సేవించి నానా హంగామా జరిగిందని పలువురు చెబుతున్నారు. అదేవిధంగా విగ్రహాల ఏర్పాటు, వాటి నిర్వహణ విషయంలో నియంత్రణ లోపం ప్రస్ఫుటంగా కనిపించిందని సామాజికవాదులు అభిప్రాయపడుతున్నారు. గతేడాది 520 విగ్రహా లను ప్రతిష్టిస్తే ఆ సంఖ్య ఈ సారి 600 లకు పెరిగిందని, కొందరైతే కేవలం మందు, సిగరెట్లు, చిందులకోసమే విగ్రహాలను ఏర్పాటు చేసుకు న్నారని అలా సంఖ్య పెరిగి పోవటంతో అధికా రులకు సైతం భద్రతా చర్యలు తలకుమించిన భారంగా మారినట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**ముందస్తు చర్యలతోనే నష్టనివారణ....**

రాజేష్ ఘటన విన్న ప్రతిఒక్కరూ బరువెక్కిన హృదయంతో స్పందిస్తున్నారు. ఇది కేవలం ఒక్క రామగుండం సమస్య మాత్రమే కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉందని చెబుతున్నారు. చిన్న చిన్న గల్లీల్లో సైతం విచ్చల విడిగా ఇన్ని విగ్రహాలు అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. నియంత్రణా పరమైన కారణాల దృష్ట్యా పోలీసువారు విచ్చలవిడి తనానికి కాస్త అడ్డుకట్ట వేయాల్సి వుండెనని భావిస్తున్నారు. ఎటువంటి బరువు బాధ్యత లేకపోవటంతో ఇష్టానుసారం విగ్రహాల సంఖ్య యేటా పెరుగుతోందని, గననీయమైన రుసుము లాంటివి నిర్ణయిస్తే సంఖ్య కొంత అదుపులో ఉండేదని, పర్యవేక్షణ సైతం అధికారులకు సులువై ఈ తరహా ప్రమాదాలకు తావుండేది కాదేమోనని వ్యాఖ్యానిస్తున్నారు.



గల్లంతైన రాజేష్ (ఫైల్)

# గణేష్ మహారాజ్‌కు.. ప్రత్యేకపూజలు



**మహేశ్వరం సెప్టెంబరు 6(నినాదం):** చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీలో శ్రీరామ్ సేన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మనోహర్ కార్తీక్ ముదిరాజ్ వినాయకుని మండపం లో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం లడ్డు వేలం పాటు లో సాయి కృష్ణ68000 రూపాయలకి పెద్ద లడ్డుని కైవసం చేసుకున్నారు రెండవ లడ్డు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అమల గోపాల్ ముదిరాజ్ గారు27000 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో బి ఏ ప్రకాష్ రెడ్డి శ్రీనివాసరావు సాంబమూర్తి యాదవ రెడ్డి రంజిత్ గుప్తా శ్యామ్ దీపక్ ముదిరాజ్ హరీష్ ముఖేష్ భావేష్ కుమార్ మరియు మహిళా సోదరిమణులు బి అనిత రెడ్డి రాణి శృతి అమ్మ సిరిసినగండ్ల యాదమ్మ పద్మమ్మ కిష్టమ్మ సరిత అనూష సుస్మిత మమత నిర్మల వాణి ముదిరాజ్ ఈషా ముదిరాజ్ అక్షయ ముదిరాజ్ అమలా ముదిరాజ్ పాల్గొన్నారు.


**Union Bank of India — నార్కెట్‌పల్లి బ్రాంచ్ (SOL ID: 11922) - మహబూబ్‌నగర్ రీజియన్,**
మొబైల్ నెం. 9959198004,
ఇ-మెయిల్ ఐడి: ubin0911925@unionbankofindia.Bank

Ref No. 11922/SARFAESIA/Possession Notice/39375933/2025-26 Date: 03.09.2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్కెట్‌పల్లి బ్రాంచ్ (SOL Id: 11922)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 10.06.2025** (డిమాండ్ నోటీసు **17.06.2025**న పత్రికలలో ప్రచురించడమైనది) ప్రకారము రుణగ్రహీత/లు, **దరఖాస్తుదారు/రుణగ్రహీత: శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ తండ్రి రాజవరపు వీరయ్య, చిరునామా-1:** ఇంటి నెం. 6-2-430/2, శ్రీ నగర్ కాలనీ, ఎన్‌జి కాలేజ్, హైదరాబాద్ రోడ్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001. **చిరునామా-2:** ఇంటి నెం. 6-120-6-293, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, మొబైల్ నెం. 9949981524. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి రాజవరపు భూ లక్ష్మి భర్త రాజవరపు వెంకట సుబ్బా రావ్, చిరునామా-1:** ఇంటి నెం. 6-2-430/2, శ్రీ నగర్ కాలనీ, ఎన్‌జి కాలేజ్, హైదరాబాద్ రోడ్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001. **చిరునామా-2:** ఇంటి నెం. 6-120-6-293, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, మొబైల్ నెం. 7013595788 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 28,41,177.34 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల నూట డెబ్బై ఏడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **03 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్కెట్‌పల్లి బ్రాంచ్ (SOL ID: 11922)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 28,41,177.34 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల నూట డెబ్బై ఏడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే)+ వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.** రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ తండ్రి రాజవరపు వీరయ్య కు** చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం -508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, అర్జలబాయి ఏరియా, ఇండస్ట్రియల్ ఆర్‌టిఎ ఆఫీస్ ఏరియా, బ్లాక్ నెం. 3, వార్డు నెం. 10 వద్ద సర్వే నెం. 1554లో నివాస జోన్ లోపల 112.50 చ॥గ॥లు = 94.06 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2 (ఉత్తర భాగము)లోని ఇంటి భాగము, నివాస భూమి మరియు భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **పడమర:** 25'-0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 1, **దక్షిణం:** ప్లాట్ నెం. 2లోని భాగము.

తేది: 03.09.2025 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: నల్గొండ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**Chola — Enter a better life**
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు,
**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)**లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన **కాలమ్-(సి)**లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)** లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే"** ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు)**, ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://www.cholamandalam.com & www.auctionfocus.in** లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E] రిజర్వు ధర (రూ.లలో) | [F] బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం(లు): HL23BIR000123978<br>1. శ్రీ/శ్రీమతి మురారి శెట్టి లక్ష్మణ్ (అలియాస్) మురారి లక్ష్మణ్<br>2. శ్రీ/శ్రీమతి మురారి శెట్టి రజని, (క్ర.సం. 1 & 2ల చిరునామా: ఇంటి నెం. 10-5-391/ఎ, తుకారం గేట్, సికింద్రాబాద్, ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500017. (క్ర.సం. 1 & 2ల చిరునామా: ఫ్లాట్ నెం. 402, ఇంటి నెం. 18-24/402, ఫ్లాట్ నెం. 114 & 115, గోపాల్ నగర్, శ్రీ సాయి దీప్తి హ్యాపీ హోమ్స్, మల్కాజ్‌గిరి, మేడ్చల్, హైదరాబాద్, తెలంగాణ-500047. | 04-09-2025 నాటికి రూ. 31,18,185/- (రూపాయలు ముప్పై ఒక్క లక్ష పద్దెనిమిది వేల నూట ఎనభై ఐదు మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ పరిధిలో మల్కాజ్‌గిరి, గోపాల్ నగర్ వద్ద సర్వే నెంలు. 860, 861,862, 863లలో 786.00 చ॥గ॥లు లేదా 657.09 చ॥మీ॥లలో 26.00 చ॥గ॥లు లేదా 21.73 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ఫ్లాట్ నెంలు. 114 & 115లోని శ్రీ సాయి దీప్తి హ్యాపీ హోమ్స్ లో నిర్మించబడిన 1225 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలు కలుపుకొని, కార్ పార్కింగ్ గల 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 02 లోని ఆవరణ నెం. 18-24 మరియు 18-25 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్, స్టెయిర్‌కేస్, లిఫ్ట్, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 01. **భూమి సరిహద్దులు: తూర్పు:** శ్రీ సాయి దీప్తి ఎన్‌క్లేవ్ ఫ్లాట్ నెం. 116, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 111 & 1113. | సింబాలిక్ స్వాధీనం | రూ. 45,32,500/- (రూపాయలు నలభై ఐదు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందలు మాత్రమే) | రూ. 4,53,250/- (రూపాయలు నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల యాభై మాత్రమే) | 10.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 2 | రుణ ఖాతా నెం(లు): HL10NIR000053451<br>1. శ్రీ/శ్రీమతి అన్వర్ అహ్మద్ ఖాన్,<br>2. శ్రీ/శ్రీమతి షామ నాజ్, (క్ర.సం. 1 & 2ల చిరునామా: ఇంటి నెం. 6-161, టవర్స్ కాలనీ, పద్మావతి నగర్, ఖానాపూర్, మజీద్ దగ్గర, ఆదిలాబాద్, తెలంగాణ-504203. (క్ర.సం. 1 & 2ల చిరునామా: సర్వే నెం. 114/ఎ, ఫ్లాట్ నెంలు. 10,11,12,13, షాప్ నెంలు. 5-16/10, 5-16/11, 5-16/12, 5-16/13, ఎఎంకె కాంప్లెక్స్, ఇంటి నెం. 6-16, ఖానాపూర్ టౌన్, ఖానాపూర్ మం॥, నిర్మల్, ఆదిలాబాద్, తెలంగాణ-504203. | 04-09-2025 నాటికి రూ. 51,68,563/- (రూపాయలు యాభై ఒక్క లక్ష అరవై ఎనిమిది వేల ఐదు వందల అరవై మూడు మాత్రమే) | నిర్మల్ జిల్లా, ఖానాపూర్ టౌన్ వద్ద సర్వే నెం. 114/బిలో 40.00 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ఫ్లాట్ నెంలు. 12 & 13 లైన్ గా గల యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** ఆకుల వీరన్న గృహము ఇంటి నెం. 5-16, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 11, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 14. **షెడ్యూల్-2 (సెక్యూర్డ్ ఆస్తి వివరణ):** నిర్మల్ జిల్లా, ఖానాపూర్ టౌన్ వద్ద సర్వే నెం. 114/బిలో 40.00 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ఫ్లాట్ నెంలు. 10 & 11 లైన్ గా గల యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** ఆకుల వీరన్న గృహము ఇంటి నెం. 5-16, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 09, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 12. | సింబాలిక్ స్వాధీనం | రూ. 79,85,000/- (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేలు మాత్రమే) | రూ. 7,98,500/- (రూపాయలు ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందలు మాత్రమే) | 10.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| 3 | రుణ ఖాతా నెం(లు): HL24JAG000116615<br>1. శ్రీ/శ్రీమతి దుండి ధన్‌రాజ్<br>2. శ్రీ/శ్రీమతి దుండి దివ్య, (క్ర.సం. 1 & 2ల చిరునామా: ఇంటి నెం. 1-14/7/10, ముప్కాల్ గ్రా॥, ముప్కాల్ మం॥, బైపాస్ రోడ్, నిజామాబాద్, తెలంగాణ-503218. (క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 1-14/7/10, ఫ్లాట్ నెం. 17 భాగము, సర్వే నెం. 34 మరియు 45, ముప్కాల్ గ్రా॥ మరియు మం॥, నిజామాబాద్ జిల్లా, ముప్కాల్ గ్రా॥, ముప్కాల్ మం॥, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ-503218. | 04-09-2025 నాటికి రూ. 25,39,707/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఏడు మాత్రమే) | నిజామాబాద్ జిల్లా, సబ్ జిల్లా ఆర్మూర్ అధికార పరిధి క్రింద నిజామాబాద్, ముపకల్ గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెం. 34 & 35 లలో 133 చ॥గ॥ల విస్తీర్ణము, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 600 చ॥అ॥ల గల ఇంటి నెం 1-14/7/10 (భాగము) యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** 24 అడుగుల రోడ్డు, **పడమర:** ఫ్లాట్ నెం. 14 (భాగము), **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 17(భాగము), **దక్షిణం:** ఫ్లాట్ నెం. 18 (భాగము) | సింబాలిక్ స్వాధీనం | రూ. 31,83,000/- (రూపాయలు ముప్పై ఒక్క లక్ష ఎనభై మూడు వేలు మాత్రమే) | రూ. 3,18,300/- (రూపాయలు మూడు లక్షల పద్దెనిమిది వేల మూడు వందలు మాత్రమే) | 10.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| | తనిఖీ తేది మరియు సమయం: 08.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | |
| | బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 09.10.2025న సా. 05.00 గం॥ల వరకు | | | | | | |
| 4 | రుణ ఖాతా నెం(లు): LAP1MOO000096134<br>1. శ్రీ/శ్రీమతి ఎండి పర్వేజ్ బేగ్<br>2. శ్రీ/శ్రీమతి మొహ్మద్ హుసైన్ బేగ్<br>3. శ్రీ/శ్రీమతి పర్వీన్ బేగం, (క్ర.సం. 1, 2 & 3ల చిరునామా: ఇంటి నెం. 6-3-37/బి/ఎ/3, హనుమాన్‌పుర నగర్, మహబూబ్‌నగర్, దేవాలయం దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001, (క్ర.సం. 1, 2 & 3ల చిరునామా: ఇంటి నెం. 6-3-37/బి/ఎ/3, హనుమాన్‌పుర నగర్, మహబూబ్‌నగర్, ఫ్లాట్ నెం. 23, దేవాలయం దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001. | 04-09-2025 నాటికి రూ. 20,00,894/- (రూపాయలు ఇరవై లక్షల ఎనిమిది వందల తొంభై నాలుగు మాత్రమే) | మహబూబ్‌నగర్, శివార్ మం॥ & జిల్లా, మహబూబ్‌నగర్ హెచ్/ఓ. బండమీదిపల్లి గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 676 లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ఫ్లాట్ నెం. 23 భాగము యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** మిగిలిన ఫ్లాట్ భాగము, **పడమర:** 15'0" రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 17, **దక్షిణం:** 20'0" రోడ్డు. | సింబాలిక్ స్వాధీనం | రూ. 36,19,800/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందలు మాత్రమే) | రూ. 3,61,980/- (రూపాయలు మూడు లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై మాత్రమే) | 15.10.2025న మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటో పొడిగింపులతో) |
| | తనిఖీ తేది మరియు సమయం: 13.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల మధ్య | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | |
| | బిడ్/ధరావత్తు/పాల్గొనుటకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 14.10.2025న సా. 05.00 గం॥ల వరకు | | | | | | |

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు **శ్రీ అల్తాఫ్**, సంప్రదించు నెం. **9966867687** మరియు ఇ-మెయిల్: maramsrinivas@chola.murugappa.com/శ్రీమతి కోమల్ శర్మ **8870464652**/శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు నెం. **9618237560** మరియు ఇ-మెయిల్: maramsrinivas@chola.murugappa.com/శ్రీ విక్రమ్ రెడ్డి ఏరుపాక, అతని మొబైల్ నెం. **9291506151**, ఇ-మెయిల్: vikramre@chola.murugappa.com//శ్రీమతి కోమల్ శర్మ, **8870464652** వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఎటువంటి ఆక్రమణలు లేవు.

తేది: 06.09.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, తెలంగాణ — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో.. మరో ఖైరతాబాద్ వినాయకుడు

**30 అడుగుల ఎత్తైన మహాశక్తి సప్తముఖ మహాగణపతి ఏర్పాటు**

**మహాశక్తి సప్తముక మహాగణపతిని దర్శించుకున్న భక్తులు**


**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో మాజీ కార్పొరేటర్లు ఆగం పాండు, ఆగం రాజు సోదరుల ఆధ్వర్యంలో శిల్పి రాజేంద్ర బృందం 32 రోజులు అహర్నిశలు శ్రమించి ఖైరతాబాద్ వినాయకుడిని పోలిన మహాశక్తి సప్తముఖ మహా వినాయకుడి విగ్రహాన్ని తయారు చేయించారు. బాచుపల్లి లో విగ్రహము పూర్తయిన అనంతరం వినాయక చవితి రోజు నుండి నేటి వరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలతోపాటు సమీపంలోని మున్సిపాలిటీలకు చెందిన వేలాది మంది భక్తులు బాచుపల్లి చేరుకొని మహాశక్తి సప్తముఖ మహా వినాయకుడిని దర్శించుకుని తన్మయత్వం పొందారు. భక్తి పారవశ్యమ్ ఉట్టిపడే విధంగా మహాశక్తి సప్తముఖ గణపతి విగ్రహం తయారు చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో భక్తులు తన్మయత్వంతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. వినాయక చవితి నుండి శుక్రవారం వరకు 9 రాత్రులు మహాశక్తి సప్తముఖ మహా వినాయకుడు ప్రజలందరితో ప్రత్యేక పూజలు అందుకొని శనివారం బాచుపల్లి లోని బైరన్ చెరువులో నిమజ్జనానికి ఆగం పాండు సోదరులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బాచుపల్లి లో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి మండప నిర్వహణ కోసం ఆగం పాండు ముదిరాజ్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి వారి సమక్షంలో నవరాత్రుల వేడుకలను కన్నుల విందుగా నిర్వహింపజేశారు. ప్రతిరోజు ప్రత్యేకతలు సంతరించుకునే విధంగా స్వామివారి సన్నిధిలో ఏర్పాటు చేయడంతో పాటు అక్కడికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందజేస్తూ భక్తులకు కావలసిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశారు. మహాశక్తి సప్తముఖ మహా గననాయకుడి నిమజ్జన వేడుకలకు ఏర్పాటుచేసిన ప్రత్యేక విద్యుత్ కాంతుల మధ్య ఎంతో కోలాహలంగా ఆద్యంతం చెరువు వరకు కొనసాగే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి తన్వయత్వం పొందారు. ఎంతో ఓర్పు, నేర్పుతో మహాశక్తి సప్తముఖ మహా వినాయకుడిని సిద్ధం చేయించిన మాజీ కార్పొరేటర్ సోదరులు ఆగం పాండు ముదిరాజ్ ఆగము రాజులను భక్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# 9న మండల స్థాయి రాజకీయ ప్రతినిధుల సమావేశం

**● ఎంపీడీవో రవీందర్ రెడ్డి**

**దమ్మపేట, సెప్టెంబర్ 6(నినాదం):** త్వరలో మండలంలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల దృష్ట్యా సెప్టెంబర్ 9వ, తేదీన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చనున్నట్లు స్థానిక ఎంపీడీవో బి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం సెప్టెంబర్ 6వ, తేదీన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్ట్రోలియం పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ఫోటో జాబితాలపై పోలింగ్ బూత్ లపై మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 9న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చర్చించడం జరుగుతుందని, ప్రతినిధులందరూ హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 44,543 మంది ఉండగా, వారిలో పురుషులు 21, 288 మంది, స్త్రీ ఓటర్లు 23,255 మంది ఉండగా, మండలం మొత్తం ఎంపీటీసీలు 17 స్థానాలు, జడ్పిటిసి స్థానం ఒకటి ఉందని పేర్కొన్నారు.



# దక్షిణ భారత దేశానికే గేమ్‌చేంజర్ ఖమ్మం-దేవరపల్లి రహదారి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం):** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్‌ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఈ నిర్మాణ%శ% ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్‌ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అలాగే ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని, జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కమర్థపు మురళి,సాదు రమేష్ రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బచావో మూమెంట్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

### బచావో మూమెంట్ రాష్ట్ర నాయకులు జయశంకర్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నినాదం):** తెలంగాణ బచావో మార్వాడి హటావో మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఈనెల 8న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు బచావో మూమెంట్ రాష్ట్ర నాయకులు వంగూరు జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు రౌండ్ టేబుల్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు

## రైతన్నపై ఉరిబిగించే చర్యలను మానుకోవాలి



**ఖమ్మం, సెప్టెంబర్ 06(నినాదం):** కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11% శాతం పన్నును రద్దు చేయటానికి వ్యతిరేకిస్తూ రఘునాథపాలెం మండలం డిప్యూటీ తాసిల్దార్‌కు మెమోరండం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం. జిల్లా నాయకులు కేలోతూ. లక్ష్మణ్ మాట్లాడుతూ ఆగస్టు 15 రోజున మాట్లాడిన నరేంద్ర మోడీ దేశరహితంగా ప్రయోజనాల్ని కాపాడతానని చెప్పి నాలుగు రోజుల తర్వాత పత్తిపై 11 శాతం సుఖాన్ని రద్దుచేస్తూ బహుళ జాతి కంపెనీలకు ప్రయోజనాలకు కోసం అమెరికా కంపెనీల ప్రయోజనాల కోసం రైతులను బలి పశువులుగా చేయడమే తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు పత్తి ధర పడిపోవడంతో రైతులు మరింత అప్పుల అయిపోతారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతంగం పట్ల కపట ప్రేమను చూపటం మానుకొని రైతుల ప్రయోజనాల కోసం స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు పత్తికి కనీసం మద్దతుల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ధరవత లక్ష్మణ్ జిల్లా నాయకులు జరపల దేవాల యం గోనగంటి వీరబాబు బలవంతుల లాలయ్య కురాకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ఘన వీడ్కోలు

### స్వాగతం పలికిన మంత్రి తుమ్మల, కలెక్టర్, సిపి

### భారీ బందోబస్తు మధ్య వినాయక నిమజ్జనం



**ఖమ్మం, సెప్టెంబర్ 06(నినాదం):** గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. నవరాత్రులు భక్తుల చేత పూజలు అందుకున్న బుద్ధి వినాయకుడిని భక్తులు ఊరేగింపుగా తరలించి శనివారం నిమజ్జనం చేశారు. ఖమ్మం నగరంలో ఆయా డివిజన్లో ఏర్పాటుచేసిన వినాయకులను నగర పరిధిలోని మున్నేరు ప్రాంతానికి తరలించారు. ఆ ప్రాంతానికి తరలివచ్చిన వినాయకులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్, సీపీ, నీరజ స్వాగతం పలికారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు వినాయక స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.


## పట్టణ పీహెచ్‌సీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం):** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు ఎక్కడి నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది, అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలనీ,కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసిహెచ్, ఎన్సిడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. కె. రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో దూడ మృతి



**పాలేరు, సెప్టెంబర్6(నినాదం):** నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలోని కుమ్మరి బజారు వీధి కుక్కల,దాడి లో లేగ దూడ మరణించింది. వీధి కుక్కలు సంచరిస్తూ మనుషులు, పశువులపై దాడులు చేస్తున్నా యని, ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదని గ్రామస్తులు తెలి పారు. అధికారులు తక్షణమే స్పందించి కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు,తెలియజేస్తున్నారు.

## సొంత ఖర్చులతో డ్రైనేజీని పునరుద్ధరించిన గురజాల గోపి



**మణుగూరు, సెప్టెంబర్ 5 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రాజీవ్ గాంధీ నగర్ ముత్యాలమ్మ గుడి వద్ద డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్తంగా మారి వరదనీరుకు కోతకు గురైంది. స్థానిక ప్రజలు మున్సిపాలిటీ కమిష నర్‌కు జిల్లా ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసిన అక్కడ ఫలితం లభించలేదు. స్థానికులు సీనియర్ కాంగ్రెస్ నేత గురజాల గోపి విషయాన్నీ వివరించగా వెంటనే స్పందించారా ఆయన. స్థానిక మున్సిపల్ సిబ్బందిని పిలిపించి సొంత ఖర్చులతో మోరీలు తీసుకొని వచ్చి మున్సిపల్ సిబ్బంది ద్వారా ఆ పనులు నిర్వహించారు. దీంతో అక్కడ వర్షం వచ్చినా వరద వచ్చినా మురుగు నీరంతా డ్రైనేజ్ ద్వారా బయటికి వెళ్లే విధంగా డ్రైనేజీని పునరుద్ధీకరించారు. స్థానిక అధికారులు సైతం స్పందించకపోవడంతో స్వయానా కాంగ్రెస్ నేత గురజాల గోపి తన సొంత ఖర్చులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో ఈ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధీకరించినట్టు గురిజాల గోపి పేర్కొన్నారు. దీంతో రాజీవ్ గాంధీ నగర్ ముత్యాలమ్మ బజారుకు చెందిన ప్రజలు గురిజాల గోపి చేసిన పనికి హర్ష వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపాలిటీ అధికారులు సిబ్బందిని గ్రామస్తులు నిలదీసే పరిస్థితికి రావడంతో అటువైపు మున్సిపల్ అధికారులు వెళ్ళటమే మానేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఎటువంటి వివాదాలు ఉండకూడదు అనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేత గోపి తన సొంత ఖర్చులతో నిర్మించడం ఈ ప్రాంతంలో సంచలనం సృష్టిస్తుంది. ఈరోజుల్లో ఎవరు స్వార్థం వాళ్ళు చూసుకునే రోజులు అయినా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజల కోసం నేనున్నాను అంటూ ముందుండి ఆ పనులు డ్రైనేజ్ వ్యవస్థను పూర్తి చేయడం స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక శోభాయాత్రలో పాల్గొన్న మల్లి బాబుయాదవ్



**ఖమ్మం, సెప్టెంబర్ 06(నినాదం):** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం కొత్త కొత్త కాలనీ సెంటర్‌లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణనాథుడు కొలువై నవరాత్రి పూజలు, ఉత్స వములు జరుపుకొని శనివారంతన మాతృమూర్తి గంగమ్మ ఒడిలో నిమజ్జనం జరుపుకోవడానికి శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైన వాతావర ణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుం దని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకో వాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంట లతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు. మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, బోడ గణేష్, గూగులోతు కిషన్ బోడ రాజు,పాడిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బోడ గణేష్, తురక బిక్షం రాయల ఉపేందర్, తురక రవి,హరి , గొడుగు సాయి మంజుల వెంకన్న భాస్కర్, బత్తుల ఉమారాజు, మంజుల రామారావు గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎండ్ర సత్యం, గుగులోత్ రవి, మరియు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో జర్నలిస్టులది కీలకపాత్ర

### సమాజ అభివృద్ధిలో కీలకభూమిక పోషించేదే జర్నలిస్టులు

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సెప్టెంబర్ 6 (నినాదం):** సమాజం దేశం అభివృద్ధిలో చెందాలంటే జర్నలిస్టు దే కీలక పాత్రని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శనివారం మణుగూరులో సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ లో జరిగిన జర్నలిస్ట్ డే సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. సమాజంలో రోజురోజుకి పెరుగుతున్న నేర ప్రవృత్తి ఆర్థిక నేరాలు అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను బహిర్గతం చేసే దే కూడా జర్నలిస్టులేనని ఆయన అన్నారు. ఈ జర్నలిజం అనేదిప్రతి మనిషికి కత్తి మీద స్వాము లాంటిదని ఈ వృత్తిలో నిత్యం అప్రమత్తంగా ఉంటేనే సమాజంలో రాణించడం జరుగుతుందని ఆయన అన్నారు. సమాజంలో ఎక్కడ అవినీతి జరిగినా ఏ కోణంలో జరిగిన ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన అధికారి కార్యాలయంలో జరిగిన రాజకీయ నేతలు దగ్గర జరిగిన అవినీతిని కూడా నిర్భయంగా అక్షర రూపంలో చూపించే వాడే జర్నలిస్ట్ అని ఆయన అన్నారు. పాలకపక్షాన్ని పాలక పక్ష నేతలు చేస్తున్న తప్పిదాలను కూడా నిర్భయంగా పత్రికలో ప్రచురించిన నాడే ఈ సమాజం ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. మణుగూరులో జర్నలిస్టుని అందర్నీ ఒకే తాటిపై తీసుకువచ్చిన జర్నలిస్టు నాయకులు వెంకట్ నాగేశ్వరావు మహమ్మద్ భాషను అభినందించారు. అనంతరం డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం పత్రికలు పోలీసులు జ్యుడీషియల్ అడ్మినిస్ట్రేషన్ నాలుగు కలిసి పనిచేస్తేనే సమాజంలో నేరాలను అరికట్టే అవకాశం ఉందని అని అన్నారు. పోలీసు ప్రెస్ రెండు సమాజానికి దిక్సూచిగా పనిచేస్తాయని నేరాలు అదుపు చేయడంలో జర్నలిస్టులు కూడా కీలకపాత్రనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జర్నలిజంలో ప్రతి జర్నలిస్టు ఒంటెద్దు పోకడ వెళ్లకుండా వాస్తవాలను విచారణ చేసి వాస్తవాలను ప్రచురించినప్పుడు పత్రికలకు వ్యక్తులకు జర్నలిస్టులకు సమాజంలో గౌరవం పెరిగే అవకాశం ఉంటుందని అని అన్నారు. సమాజం ఎప్పుడు నేరాలు వైపు తొంగి చూడదని నేరాలు చేసేదే సమాజంలో ఉన్న వ్యక్తులని ఆ వ్యక్తుల పట్ల వ్యవస్థ అంతా అప్రమత్తంగా ఉంటే అన్ని వేళల్లో లాండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు చేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.


## ఎల్లన్న మరణం తెలంగాణ సమాజానికే పెద్దలోటు



**పఠాన్‌చెరు, సెప్టెంబర్ 6 (నినాదం):** ఒక సాధారణ కుటుంబం నుండి కార్మికుడిగా బి హెచ్ ఈ ఎల్ లో కార్మికుడిగా చేరిన ఎల్లన్న అనతికాలంలోనే ఏ ఐ టీ యూ సి కార్మిక నాయకుడిగా ఎదిగి కార్మికుల హక్కులకోసం జీవితాంతం రాజీలేని పోరాటం చేసిన యోధుడు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమ కారిడిగా తెలంగాణ ఉద్యమంలో నిలిచాడు. తెలంగాణ ఉద్యమంలో ఎల్లన్న పాత్ర మరువలేనిది. కంపెనీలో తెలంగాణ వాసులకు ఉద్యోగాల కల్పన కోసం, తెలంగాణ అస్తిత్వత్వం కోసం అనేక పోరాటాలను నిర్వహించాడు. తెలంగాణ సాంస్కృతిక ఉద్యమం కోసం కళాకారులతో అనేక కార్యక్రమాలు నిర్వహించాడు. రైలు రోకో, రాస్తా రోకో విజయవంతం చేయడంలో ఎనలేని కృషి చేశాడు. సాగరహారం సందర్భంగా సభాస్థలికి చేరడానికి పోలీసుల నిర్బంధం నుండి తప్పించుకుని రావడానికి చేసిన ప్రయత్నం లో కాలు విరిగి పోయినప్పటికీ విశ్రమించక పోరాటం చేశాడు. ఎల్లన్న మరణం కేవలం కార్మికులకే కాదు తెలంగాణ సమాజానికే తీరని లోటని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## జై భవాని అసోసియేషన్ గణేష్

### ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం):** బబ్లూ సింగ్, ఆశిష్ పండిత్ ఆంటో, దినేష్, నాగరాజ్ వినోద్ పవన్ బాబ్జి, సునీల్, బాబ్జా, సాగర్ ఆనంద్ భక్తుల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు గణేష్ నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని దినదిన అభివృద్ధి చెందాలని స్వామివారిని, ఆ దేవుడు గణపతి దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించమని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. యువతీ, యువకులు, డబ్బు వాయిద్యాల నడుమ ఊరేగింపులు చేస్తూ, డాన్స్, పాటల నాట్యమండలి లో చురుకుగా పాల్గొన్నారు. స్థానికులు అసోసియేషన్ సభ్యుల సేవా స్థానికులు

## కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు

### ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్‌కు నివాళులు

### సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



**ఖమ్మం, సెప్టెంబర్06(నినాదం):** ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటం దురదృష్టకరమన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరపున హృదయపూర్వక నివాళులర్పించారు.

**ర్యాలీగా నర్రా రమేశ్ అంతిమయాత్ర**

నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బురహాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు




**పఠాన్‌చెరు, సెప్టెంబర్ 6 (నినాదం):** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమీన్‌పూర్ మున్సిపల్టీలో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని జిల్లా అడిషనల్ కలెక్టర్ అమీన్ పూర్ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం నాడు అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయలక్ష్మి నగర్ నిమజ్జనం పాయింటును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు భక్తులు సిద్ధమవుతుండగా ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర సాగేందుకు జిల్లా యంత్రాంగం తో పాటు మున్సిపాలిటీ పోలీస్ మరియు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారని ఆయన అన్నారు. ప్రధానంగా అమీన్పూర్ వ్యాప్తంగా అన్ని కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకులు పెద్ద ఎత్తున నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని దానికి అనుగుణంగా మున్సిపల్ యంత్రాంగం మరియు పోలీస్ శాఖ విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని ఎక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. ఆయనతో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్పూర్ సిఐ నరేష్, వివిధ శాఖల అధికారు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్ల రాకతో లఘుచిత్రాలకు ఆదరణ

**సామాజిక స్పృహతో పాటు వినోదానికి ప్రాధాన్యం**

**మంత్రి నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు, సెప్టెంబర్ 6(నినాదం) :** స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు-, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహారావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.సమాజంలో ప్రజలను చైతన్యపరిచి, సామాజిక రుగ్మతలను తొలగించేందుకు లఘు చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలు సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటికి విపరీతమైన ఆదరణ పెరిగింది. చిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి... ఇలా ఎందరో కళాకారులు రాణించారని నిమ్మల రామానాయుడు తెలిపారు.

## మిథున్‌రెడ్డికి మధ్యంతర బెయిల్

**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతి**



**విజయవాడ, సెప్టెంబర్ 6(నినాదం) :** మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు 5 రోజులపాటు- మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మిథున్ రెడ్డి విడుదల అయ్యారు. ఎంపీ మిథున్‌రెడ్డి రెగ్యులర్ బెయిల్‌పై ఎనిమిదో తేదీన విచారణ జరగనుంది. ఎంపీ మిథున్ రెడ్డికి రాజమండ్రి సెంట్రల్ జైలులో సకల మర్యాదలూ జరుగుతున్నాయి. ఆయన ఉండే జైలు గదిలో 8 ఫ్యాన్లు, జైలుకు వచ్చిన మూడో రోజు నుంచే కూలర్, మినరల్ వాటర్, మంచం, టేబుల్, కుర్చీలు, దుప్పట్లు- మార్చడానికి.. గది శుభ్రం చేయడానికి ఖైదీలు, దోమలు రాకుండా కిటికీలకు దోమ తెరలు సైతం ఏర్పాటు- చేయబడ్డాయి. కోర్టు ఆదేశాలకు మించి అధికారులు సౌకర్యాలు కల్పిస్తున్నారు. వారంలో ఆదివారం తప్ప మిగతా ఆరు రోజులు కుటుంబీకులు, స్నేహితులు, న్యాయవాదులను మిథున్ రెడ్డి కలుస్తున్నారు.

## పారిపోయిన ఇద్దరు రిమాండ్ ఖైదీల పట్టివేత

**అనకాపల్లి, సెప్టెంబర్ 6(నినాదం) :** తప్పించుకు పారిపోదాం అనుకున్న వారి ఇద్దరి వ్యూహం ఫలించలేదు. తిరిగి మరలా కటకటాలు లెక్కపెట్టాల్సి వచ్చింది. చోడవరం సబ్‌జైలు నుంచి శుక్రవారం పరారైన ఇద్దరు ఖైదీలు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. మాడుగుల చోరీ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బెజవాడ రాము హెడ్ వార్డర్ వీర రాజుపై సుత్తితో దాడి చేయగా.. నక్కా రవికుమార్ హెడ్‌వార్డర్ వద్ద ఉన్న తాళాలు తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి ప్రధాన ద్వారం లాక్ తీసి పరారయ్యారు. పంచాయతీ మాజీ కార్యదర్శి నక్కా రవికుమార్ ఫించను డబ్బు కాజేసిన కేసులో రిమాండ్ ఖైదీగా సబ్‌జైలులో ఉన్నాడు. వీరిద్దరినీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని అనకాపల్లి పోలీసులకు అప్పగించారు.

## నదిలోకి దూకి యువతి ఆత్మహత్య

**అనకాపల్లి, సెప్టెంబర్ 6(నినాదం) :** మునగపాక మండలం ఉమ్మలాడ వద్ద దారుణ ఘటన చోటు-చేసుకుంది. శారదా నది వంతెనపై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతి శారదా నదిలో దూకడాన్ని గమనించిన వాహన దారుడు పోలీసులకు కాల్ చేసి సమాచారం ఇచ్చినట్లు- తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. శారదా నది వంతెనపై ఉన్న యువతి ఫోను, చెప్పులు ఆధారంగా మృతురాలు కీర్తిగా గుర్తించినట్లు- పోలీసులు తెలిపారు. అనకాపల్లిలో భారీ గణపతి ఏర్పాటు- చేసిన ఉత్సవ కమిటీ-కి చెందిన నిర్వాహకుడి కుమార్తెగా పేర్కొన్నారు. అయితే యువతి బలవన్మరణానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు.

## సెప్టెంబరు 9న ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ స్నాతకోత్సవం

**విజయవాడ, సెప్టెంబర్ 6(నినాదం) :** ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27, 28వ వార్షిక స్నాతకోత్సవ వేడుకలు ఈ నెల సెప్టెంబరు 9వ తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి ఇవాళ(శనివారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన ఈ స్నాతకోత్సవం జరుగనుందని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 120 మంది విద్యార్థులకు 156 బంగారు, వెండి పతకాలు, క్యాష్ ప్రైజెస్ అందించనున్నామని పేర్కొన్నారు. 115 గోల్డ్, 41 సిల్వర్, 38 మందికి క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నామని ప్రకటించారు. న్యూఢిల్లీకి చెందిన నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ సీఈవో డాక్టర్ ఓపీ యాదవ్‌కు డాక్టర్ ఆఫ్ సైన్సెస్ గౌరవ డిగ్రీ అందించనున్నామని చెప్పుకొచ్చారు. పీహెచ్డీ చేసిన ఐదుగురికి, సూపర్ స్పెషాలిటీలో ఒకరికి డిగ్రీ సర్టిఫికెట్ల ప్రదానం చేయనున్నామని ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి వెల్లడించారు.

## మాతృభాషతోచదువు, ఉద్యోగాల అనుసంధానం

**అప్పుడే ఇంగ్లీష్ వ్యామోహం తగ్గతుంది**

**తూమాటి దోణప్ప వర్ధంతి కార్యక్రమంలో వెంకయ్య**



**విజయవాడ, సెప్టెంబర్ 6(నినాదం) :** చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్తలైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు- పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు- అని.. తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని... సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా... కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు

**నేడు చంద్రగ్రహణంతో ఆలయం మూసివేత**



**తిరుమల, సెప్టెంబర్ 6(నినాదం) :** తిరుమలకు భక్తులు పోటెత్తారు. శనివారం వారాంతం కావడంతో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు- భక్తులతో కిటకిటలాడాయి. బయట 4 కిమీ మేర భక్తులు క్యూ లైన్లలో బారులు తీరి ఉన్నారు . ఉచిత సర్వ దర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. -టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు 7 గంటల సమయం.... 300/ రూపాయల ప్రత్యేక దర్శనం భక్తులకు 5 గంటల సమయం పట్టింది. ఇక శుక్రవారం తిరుమల శ్రీవారిని 69 వేల 531 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 31 వేల 439 మంది భక్తులు తలనీలాలను సమర్పించుకున్నారు. సెప్టెంబర్ 5 వ తేది తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.49 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని టీ-టీ-డీ అధికారులు తెలిపారు. ఆదివారం చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. సాయంత్రం 3.30 నుంచి మరుసటిరోజు తెల్లవారుజామున అనగా సెప్టెంబర్ 8వ తారీఖు 3 గంటల వరకు ఆలయాన్ని 12గంటల పాటు- మూసివేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సోమవారం ఉదయం ఆరు గంటల వరకూ స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించరు. ఆదివారం రోజున శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో తీసుకున్న భక్తులను మధ్యాహ్నం 1.30 గంటలకు దర్శనానికి అనుమతిస్తారు. సెప్టెంబర్ 7 ఆదివారం చంద్రగ్రహణం కావడంతో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలను స్వీకరించడం లేదని, ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేశామని టీటీడీ అధికారులు తెలిపారు.

## భ్రష్టు పట్టిన వ్యవస్థలకు పునరుజ్జీవం

**ధనదాహంతో వైద్యరంగం నిధులు దోపిడీ**

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**

**అమరావతి, సెప్టెంబర్ 6(నినాదం) :** వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు- కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు- చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వా మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు- తెలిపారు. అయితే.. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని ఊరువాడా డప్పు కొట్టుకుంటున్న జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లకు గాను కేవలం రూ.1,451 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు. ఇందులో రూ.975 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందించిందని పేర్కొన్నారు. జగన్ రెడ్డి నియోజకవర్గం పులివెందుల కాలేజీకి రూ.168 కోట్లు- పెండింగ్ వర్క్స్ ఉన్నాయని తెలిపారు. జాతీయ వైద్య మండలి పాడేరు, మార్కాపూరు, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లోని కళాశాలల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు.

## ఎట్టకేలకు తాడిపత్రికి చేరుకున్న పెద్దారెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 6(నినాదం) :** అనంతపురం జిల్లా తాడిపత్రికి వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేరుకున్నారు. 15 నెలల తర్వాత పెద్దారెడ్డి సొంత ఇంటికి చేరుకున్నారు. ఎన్నికల సమయంలో ఘర్షణల కారణంగా ఆయన తాడిపత్రికి దూరంగా ఉంటున్నారు. సుప్రీం అనుమతులతో పెద్దారెడ్డి తాడిపత్రి చేరుకున్నారు. ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు- చేశారు. తాడిపత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు- చేశారు. తిమ్మంపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్దారెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఓడినా గెలిచినా ప్యాక్షనిజం చేస్తామని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయనను తాడిపత్రికి రాకుండా టిడిపి కార్యకర్తలు అడ్డుకుంటు-న్నారు. హైకోర్టు ఆర్డర్స్ ఉన్నప్పటి తనని తాడిపత్రి రానివ్వడంలేదని కేతిరెడ్డి ఘాటు- విమర్శలు చేసిన విషయం తెలిసిందే. గతంలో తాడిపత్రికి కేతిరెడ్డి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు ఆయన ఇంటిని చుట్టు-ముట్టడానికి ప్రయత్నించారు.

## జగన్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి



**అమరావతి, సెప్టెంబర్ 6(నినాదం) :** వైద్య రంగం నిధులను దోపిడి చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ధన దాహాన్ని తీర్చుకున్నారని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపిం చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా భ్రష్టుపడ్డ.. అనేక వ్యవస్థలను తిరిగి స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీవ్ర కృషి జరుగుతోందని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి దాహానికి బలి అయిపోయిన రంగాలను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

**వైద్యరంగం నిర్లక్ష్యం..**

గత ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో వైద్యశాఖ తీవ్రంగా దెబ్బతిన్నట్లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. దాని పర్యవసానాలను కోవిడ్ సమయంలో అందరూ ప్రత్యక్షంగా అనుభవించారని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో కేవలం ఐదు కాలేజీలను మాత్రమే తెచ్చారని విమర్శించారు. అవి కూడా నిర్మాణాలు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి అసంపూర్ణంగా వదిలిపోయిన కాలేజీ నిర్మాణాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. ఇంకా అదనంగా 10 కొత్త మెడికల్ కాలేజీలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

## నిద్రపోతున్న భర్తను చంపిన భార్య

**60 ఏళ్ల వయసులో ఇదేం పని..**



**అమలాపురం, సెప్టెంబర్ 6(నినాదం) :** నిద్రలో ఉన్న భర్తను ఇనుపరాడ్‌తో తలపై మోది భార్య హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలంలోని నడిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని రాంజీ కాలనీలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటనను శుక్రవారం మధ్యాహ్నం వరకు బయటకు రానీయకుండా చూసిన భార్య, ఆపై భర్తను ఎవరో చంపి పారిపోయారని బంధువులకు, చుట్టుపక్కల వారికి తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు అమలాపురం సీఐ ప్రశాంత్ కుమార్ సారథ్యంలో దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు దొమ్మేటి రాంబాబు(60) కాకినాడ ఆర్టీసీ డిపోలో స్క్వాడ్ టీమ్‌లో పనిచేస్తుండగా అక్టోబర్ చివరలో రిటైర్ కానున్నాడు. ఆయనకు భార్య వెంకటరమణ, చెన్నైలో నివసిస్తున్న ఒక కుమార్తె హిమబేబి ఉన్నారు. భార్యతో కలిసి రాంబాబు రాంజీ కాలనీలోని ఇంట్లో నివసించేవాడు. భర్త ప్రతిరోజూ మద్యం తాగి ఆలస్యంగా ఇంటికి వచ్చి చిత్రహింసలు పెట్టేవాడని, మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని జీతం డబ్బులు వ్యసనాలకు ఖర్చు చేస్తున్నాడని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. భర్త టార్చర్ భరించలేకనే రాంబాబును చంపాలని నిర్ణయించుకున్నట్లు ఆమె పోలీసుల ముందు ఒప్పుకుంది. గురువారం రాత్రి కూడా వేధింపులకు పాల్పడడంతో నిద్రిస్తున్న సమయంలో ఇనుపరాడ్‌తో తలపై మోది రాంబాబును హత్య చేసినట్లు విచారణలో బయటపడింది. మొదట్లో భార్య ఇచ్చిన తప్పుడు సమాచారం ఆధారంగా పోలీసులు క్లూస్ టీమ్‌ను రప్పించి దర్యాప్తు చేపట్టగా, ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## మద్దతు ధరల కోసం ఆందోళన

**రోడ్డుపై బైఠాయించిన పొగాకు రైతులు**

**గుంటూరు, సెప్టెంబర్ 6(నినాదం) :** న్యాయం చేయాలనీ, పొగాకుకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం పొగాకు రైతులు ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టి చెరుకూరు మండలం ఐదవ మైలు కొనుగోలు కేంద్రం వద్ద పాత మద్రాసు రోడ్డు పై ఎండలో బైఠాయించి నిరసన తెలిపారు. పొగాకును మద్దతు ధరలకు కొనడం లేదని, ఏవో కారణాలు చెబుతూ రిజక్ట్ చేస్తున్నారని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు చెక్కుల లోడుతో ఉన్న ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డుగా పెట్టి ఆందోళన తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న కొత్తగా వచ్చిన బెయర్ నీ మార్చాలని కోరారు. పొగాకు రైతులంతా కాకుమాను నుండి దూరాలనుండి వస్తున్నారనీ, ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. పొగాకు చెక్కులు చూసి ఇరవై చెక్కులు ఉంటే ఇరవై చెక్కులను కూడా రిజెక్ట్ చేస్తున్నారని చెప్పారు. కొంత మందికి ఆరు వేల రూపాయలను వేస్తున్నారని, బెయర్‌ని మార్చాలని కోరారు. పొగాకు గిట్టు-బాటు- ధర ఏమిటో ప్రభుత్వమే బోర్డులు పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో సుమారు కిలో మీటరు దూరం రెండు వైపుల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

**ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు**

**విజయవాడ, సెప్టెంబర్ 6(నినాదం) :** ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో ముగ్గురు కీలక నిందితులకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. శనివారం ఈ కేసు విచారణ జరిపిన ఏసీబీ కోర్టు ధనుంజయ్, కృష్ణమోహన్, బాలాజీ గోవిందప్పలకు బెయిల్ మంజూరు చేసింది ఏసీబీ కోర్టు. ఈ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని గంటల్లోనే ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు రూ.లక్ష చొప్పున 2 పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసులో మే 13న అరెస్టయిన బాలాజీ గోవిందప్పను, మే 16న ధనుంజయ్, కృష్ణమోహన్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు పోలీసులు.లిక్కర్ స్కాం కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు.ఈ కేసులో అరెస్టయిన నిందితుల్లో ఇప్పటివరకు నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందంటూ కేసు నమోదు కావడం ఏపీ రాజకీయాల్లో పెను సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఊరట లభించింది. ఇవాళ మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కోర్టు.

## జగన్ యూరియా రాజకీయం తగదు

**రైతులకు లోటు లేకుండా యూరియా సరఫరా**

**మండిపడ్డ టిడిపి అధికార ప్రతినిధి వర్మ**

**కాకినాడ, సెప్టెంబర్ 6(నినాదం) :** రైతుకు కావాల్సినంత యూరియా అందుతున్నప్పటికీ జగన్ కావాలని రాద్ధాంతం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఏపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లాకు 23,359 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటికే 19,385 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ-ల ద్వారా అందిందని వివరించారు సత్యనారాయణ వర్మ. శనివారం పిఠాపురంలో వర్మ మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా యూరియాను అమ్ముకునే వారని ఆరోపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మార్పీ రేటు-కే యూరియా అందుతుంటే జగన్‌కు కనిపించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు యూరియాను సంపూర్ణంగా రైతులకు అందించని ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. జగన్ హయాంలో ధాన్యం రైతులకు ఏడాది గడిస్తేనే కానీ పైసలు వచ్చేవి కాదని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నెల రోజుల్లోనే అన్నదాతలకు డబ్బులు అందించి రైతు పక్షపాతిగా సీఎం చంద్రబాబు నిలిచారని మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పేర్కొన్నారు.

## యూరియాపై 9న అన్నదాత పోరు

**వైసిపి కోఆర్డినేటర్ సజ్జల వెల్లడి**

**అమరావతి, సెప్టెంబర్ 6(నినాదం) :** రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సిఎం చంద్రబాబు మాట్లాడతారా? అని ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లిలో ఈ నెల 9 న వైఎస్ఆర్‌పి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, యూరియా కొరత, రైతాంగ సమస్యలపై నిరసనలకు పిలుపునిస్తున్నామని తెలియజేశారు. ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'అన్నదాత పోరు' పోస్టర్ ని ఆవిష్కరించనున్నామని పేర్కొన్నారు. తొక్కుతాం, నారతీస్తామంటూ రైతులను బెదిరిస్తారా? అని రైతులంటే ఎపి సిఎంచంద్రబాబు నాయుడుకు ఎందుకంత చిన్నచూపు?అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ మెడలు వంచుతామని, రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తామని సజ్జల హెచ్చరించారు. 9న ఆర్ డివో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతామని అన్నారు. యూరియాను టిడిపి నేతలే బ్లాక్ మార్కెట్ కు తరలించుకున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

**మంత్రి లోకేశ్ స్పష్టం**



**అమరావతి, సెప్టెంబర్ 6(నినాదం) :** రానున్న 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు-.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు- తెలిపారు.సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు- వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటు-ంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

## పర్యాటకులకు బిగ్ అలర్ట్

**మరోసారి తెరుచుకున్న శ్రీశైలం గేట్లు**

**అమరావతి, సెప్టెంబర్ 6(నినాదం) :** వరుసగా నెల రోజుల పాటు తెరుచుకున్న శ్రీశైలం జలాశయం గేట్లు రెండు రోజుల క్రితం మూసివేశారు. అయితే ఎగువన ఉన్న తుంగభద్ర జలాశయం నుంచి కంటిన్యూగా వరద వస్తుండటంతో డ్యామ్ పూర్తిస్థాయిలో నిండిపోయింది. దీంతో అప్రమత్తం అయిన అధికారులు ఎగువ నుంచి వస్తున్న వరదకు తగ్గట్టుగా ఒ గేటును 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సీజన్ లో శ్రీశైలం డ్యామ్ గేట్లను ఎత్తడం ఇది ఐదోసారి కావడం విశేషం. ప్రస్తుతం డ్యామ్‌లో నీటిమట్టం 884.1 అడుగుల వద్ద కొనసాగుతోంది. ప్రస్తుత నీటి నిల్వ 210.5 టీఎంసీలు కాగా కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని అధికారులు నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే వరుస సెలవులు రావడం, వినాయక నిమజ్జనాలకోసం శ్రీశైలానికి భక్తులు, పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో ఘాట్ రోడ్లు మొత్తం వాహనాలతో నిండిపోయాయి.





## ట్రంప్‌కు పట్టిన దెయ్యం

# దిగివచ్చేలా చేయాలి !

**సంపాదకీయం**

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కెంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేధావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించకుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు– చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు– వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండిరచింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు– వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమైపోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్ధం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.

## వలసల హోదాతో

# పొలిటికల్ పంచాయతీ



### లంబాల, బంజారా,సుగాలి ఎస్టీ హోదాపై అగ్గి!

### సుప్రీంకోర్టు ఆదేశాలు, పెరుగుతున్న రాజకీయ వేడి!

లంబాడీలు, బంజారా సుగాలి ఎస్టీ హోదాపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. లంబాడీలు ఎస్టీలేనా కాదా అని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను అడగాలని సుప్రీంకోర్టు కోరిన నేపథ్యంలో, వలసవాద లంబాడీలు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని లంబాడీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇది ఒకరకంగా ముఖ్యమంత్రిని బ్లాక్‌మెయిల్ చేయడమేనని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

అసలు వివాదం ఎక్కడ మొదలైంది?

ఈ సమస్య కొత్తది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1976లో లంబాడీలను డీఎస్టీ (Denotified Tribe) తెగగా ఎస్టీల్లో చేర్చారు. విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారనే కారణంతో వారి అభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, దీన్ని ఆసరాగా చేసుకొని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో బీసీ, ఓసీలుగా ఉన్న వలస లంబాడీలు ఉమ్మడి రాష్ట్రానికి వచ్చి ఎస్టీ సర్టిఫికెట్లు పొందారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన వారికి మాత్రమే ఎస్టీ సర్టిఫికెట్ ఉండాలని, వలస వచ్చిన వారికి బీసీ సర్టిఫికెట్లు ఇవ్వాలని, కబ్జా చేసిన భూములను నిజమైన ఎస్టీలకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఎన్నో ఏళ్లుగా న్యాయ పోరాటం కొనసాగుతోంది.

ఆదివాసీల ప్రశ్నలు, లంబాడీలకు సవాళ్లు

సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో ఆదివాసీ సంఘాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. జనాభా వృద్ధిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, "1976లో మీ జనాభా ఎంత? ఇప్పుడు అది 20 లక్షలకు ఎలా పెరిగింది? ఒక్క లంబాడీ రోజుకు ఎంతమంది పిల్లలను కంటున్నాడు?" అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ జనాభా పెరుగుదల వెనుక వలసలదే ప్రధాన పాత్ర అని వారి వాదన. అలాగే, 2000 నుంచి 2006 మధ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేల సంఖ్యలో కొత్త తండాలు ఏర్పడ్డాయని, అటవీ ప్రాంతాలను కబ్జా చేశారని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో 50 కుటుంబాల ఎస్టీ సర్టిఫికెట్లను రద్దు చేసి, కేసులు నమోదు చేసిన సందర్భాలను వారు ఉదాహరణగా చూపుతున్నారు. ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇలాంటివి దాదాపు 500 తండాలు ఏర్పడ్డాయని, వీరంతా బీసీలకు చెందిన వ్యక్తులని వారి వాదన.

విద్యా, భూముల్లో ఆధిపత్యం

ఆదివాసీ సంఘాల ఆరోపణల ప్రకారం, లంబాడీలు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో ఆదివాసుల వాటాను దోచుకుంటున్నారు. విద్య పరంగా రిజర్వేషన్లను వినియోగించుకొని, సంక్షేమ పథకాలను చేజిక్కించుకుంటూ ఆదివాసులను అన్యాయం చేస్తున్నారని వారు వాదిస్తున్నారు. ఉద్యోగాల విషయానికి వస్తే, అటెండర్ స్థాయి నుండి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వరకు లంబాడీలే బలపడి, అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ స్థాయి నుండి కేంద్ర మంత్రుల వరకు కూడా లంబాడీ తెగకు చెందిన వారే ఉన్నారని, రాజకీయంగా వారు బలపడి ఆదివాసులకు దక్కాల్సిన న్యాయాన్ని అడ్డుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, ఆవేదన!

సుప్రీంకోర్టు విచారణ జరుగుతున్న తరుణంలో, కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన నాయకులను పార్టీ నుంచి బహిష్కరించాలని కోరడం అన్యాయమని, ఇది సుప్రీంకోర్టును కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వారు మండిపడుతున్నారు. ఆదివాసులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని, లేదంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నారు. ఐటీడీఏ వంటి సంస్థలలో కూడా లంబాడీ తెగకు చెందిన అధికారులే ఉన్నారని, దీనివల్ల ఆదివాసీలకు న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను, ఉద్యోగాలను లంబాడీలు దోచుకున్నారని, అందుకే సుప్రీంకోర్టు ఈ సమస్యపై సమగ్ర దర్యాప్తు చేసి, అర్హత లేని వారికి ఎస్టీ హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నిజమేమిటో నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే..

లంబాడీ తెగకు చెందిన నాయకులు రాజకీయంగా బలంగా ఉన్నారని, దాదాపు 20 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకునే సత్తా వారికి ఉందని, ఈ బలంతోనే బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆదివాసీ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సుమన్ రాథోడ్ ఎస్టీ కాదని హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇవ్వడం, ఆమె ఎస్టీ సర్టిఫికెట్‌ను రద్దు చేయడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోంది. ఇలాంటి స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, తాము ఎస్టీలమని లంబాడీలు ఎలా చెప్పుకోగలుగుతున్నారు? దీనిపై ప్రభుత్వాలు నిజాలను వెల్లడించాల్సిందేనని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా రాజకీయాలను పక్కన పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వాస్తవ నివేదికను సమర్పించాలని వారు ఆశిస్తున్నారు. సుప్రీంకోర్టు నిజాలను దర్యాప్తు చేసి, ఎవరు అభివృద్ధి చెందారు, ఎవరు వెనుకబడి ఉన్నారో తేల్చి, అర్హత లేని వారికి ఎస్టీ హోదాను రద్దు చేయాలని వారు కోరుతున్నారు.

**వెంకగారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్**
**సెల్.. 9848559863**



# నిన్నటితరం హీరోలు నేటి తాతాబామ్మలు

**(07 సెప్టెంబర్ "జాతీయ తాతబామ్మల దినోత్సవం" సందర్భంగా)**

మన జీవితంలో ప్రముఖ పాత్రను పోషించే నిన్నటితరం నేతలు నేటి మన తాతాబామ్మలు. మన కుటుంబానికి వారే కనిపించని తల్లి వేర్లు.మన కుటుంబ వృక్షానికి శిఖరాగ్రంలో వారు ఉన్నారు. గ్రాండ్‌పేరెంట్స్ లేదా తాత, బామ్మలు గత తరం పౌర సమాజ యంత్ర ఇంధనాలు. నిన్నటి జయాపజయాలకు వారే పునాదులు. ఒక వ్యక్తి తల్లితండ్రుల తల్లిదండ్రులను తాత బామ్మలుగా ముద్దుగా పిలుస్తాం. తండ్రి గారి తండ్రి లేదా తల్లి గారి తండ్రిని తాత అని పిలుస్తాం. అలాగే తండ్రి గారి తల్లి (నానమ్మ) లేదా తల్లి గారి తల్లిని (అమ్మమ్మ) బామ్మ అని అంటున్నాం. వీరినే గ్రాండ్‌పేరెంట్స్ అని ఆంగ్లంలో వ్యవహరిస్తున్నాం. మీ పిల్లలు మీ తల్లితండ్రులకు మనుమలు లేదా మనుమరాళ్లు (గ్రాండ్ చిల్డ్రన్) అవుతారని మనకు తెలుసు. తాత, బామ్మలతో మనుమలు లేదా మనుమరాళ్లతో విడదీయరాని సంబంధం ఏర్పడుతుంది. నేటి డిజిటల్ న్యూక్లియర్ ఫ్యామిలీ కాలంలో తాతాబామ్మలకు దక్కవలసినంతగా ఆదరణ, ప్రేమ, ఓదార్పు అందడం లేదు. తాతాబామ్మలతో మనుమలు, మనుమరాళ్లు అత్యంత చనువుగా, రక్త సంబంధంతో ఏకమై పోతారు.

జాతీయ తాతాబామ్మల దినోత్సవం–2025:

గతంలో కుటుంబ పెద్దలుగా భారాన్ని మోసి, బాధ్యతగా వారి ఎదుగుదలకు జీవితాలను దారపోసి వృద్ధాప్యంలో తాతాబామ్మలుగా ఎవరికీ పట్టని, గిట్టని ముసలి వాళ్ల వలె దీనంగా బతుకులను కొనసాగిస్తున్న తాతాబామ్మలకు ప్రేమను పంచడం, వారి బాగోగులు పట్టించుకోకపోవడం, వారి పట్ల తర్వాత తరానికి వారి పాత్రను అవగాహన కల్పించడం, అవసర సమయాల్లో వారికి ఊతకర్రలుగా మఆరడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రతి ఏట కార్మికపు దినం (సెప్టెంబర్ తొలి సోమవారం) తర్వాత వచ్చే తొలి ఆదివారం రోజున, అనగా 07 సెప్టెంబర్ 2025న "జాతీయ తాతబామ్మల దినోత్సవం (నేషనల్ గ్రాండ్‌పేరెంట్స్ డే)" పాటించడం 1960ల్లో ప్రారంభం అయ్యింది. జాతీయ గ్రాండ్‌పేరెంట్స్ దినోత్సవాన్ని ప్రారంభించిన మరియన్ లుసైల్–మాక్ క్వేడ్ దంపతులకు 14 మంది సంతానం, 43 మంది మనుమలు–మునుమరాళ్లు, 10 ముని మనుమలు–మనుమరాళ్లు, ఒక ముని ముని మనుమడు–మనుమరాలు ఉన్నారు. ఈ దినోత్సవం రోజున మన తాతబామ్మలతో కలిగి గడపడం, పిక్నిక్‌కు వెళ్లడం, గత గుర్తులను నెమరు వేసుకోవడం, దూరంగా ఉన్నట్లు అయితే గిఫ్టులా లేదా కార్డులను పంపించడం, వారి దీవెనలను తీసుకోవడం, వారిని సంతోష పెట్టే కార్యాలు నిర్వహించడం, వారు చెప్పిన కథలను గుర్తు చేసుకోవడం, వారి అనుభవాలతో మన జీవన గమనాలను నిర్దేశించుకోవడం, వారితో ఫోటోలు దిగడం, వారి ఆరోగ్యాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపడం, మనుమలు–మునుమరాళ్లు లేని తాతాబామ్మలతో కొంత కాలం గడపడం లాంటి సత్కార్యాలు చేపట్టవచ్చు.

తాతాబామ్మవల అనుభవం – నేటి తరం అభివృద్ధికి ఊతం ఇస్తుంది:

అపార మనుభవం పునాదిగా మన తాతాబామ్మలు మనకు అవసరమైన సమయాల్లో మంచి సూచనలు, జాగ్రత్తలు, మార్గ నిర్దేశాలు చేస్తారు. తమ అపార వివేకం, జయాపజయాల అనుభవంతో కుటుంబానికి సురక్షిత గమనాన్ని చూపగలరు. నిన్నటి "సూపర్ హీరోలు" నేటి మన గ్రాండ్‌పేరెంట్స్. తాతాబామ్మలతో మనుమలు–మునుమరాళ్లకు విడదీయరాని బేషరతు ప్రేమ, అనుబంధం, ఆప్యాయతలు ఉంటాయి. తాతాబామ్మలతో మనుమలు–మనుమరాళ్లు చేసే ఆలింగనాల్లో పవిత్ర ప్రేమ ఇమిడి ఉంటుంది. తాతాబామ్మలు చెప్పే చిట్టిపొట్టి కథలు మనుమలు–మనుమరాళ్లకు రేపటి జీవిత పాఠాలు. వారు చెప్పే నీతి కథలు, ఆసక్తికర అంశాలు రేపటి తరానికి వ్యక్తిత్వ వికాస పాఠాలుగా మారిపోతాయి. తాతాబామ్మలకు మనం ఊత కర్ర కావాలి. మనం కాలు జారినపుడు వారు మనకు ధైర్యాన్ని నూరి పోస్తారు. నేటి మనుమలు–మనుమరాళ్లు వారి వారి తాతాబామ్మలకు అపరిమిత ప్రేమ, ఆదరణ, గౌరవం అందజేయాలని మరువరాదు. తాతాబామ్మలను కలిగి ఉండడం ఓ అదృష్టం. వారు మన కుటుంబానికి అనుభవ పాఠాలు నేర్పుతారు. వారిని సంతోష పెట్టడం మన కనీస కర్తవ్యం. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టరాదు. నేటి తండ్రి రేపటి తాత అని, నేటి మనుమలు రేపటి తండ్రి అని మరువరాదు. తాతాబామ్మలు అత్యుత్తమ గుణగణాలు, నైతికత, మానవీయ విలువలను ప్రేమగా, అవలీలగా, ఉచితంగా, ఆసక్తికరంగా నేర్పే మేధావులు అని గుర్తుంచుకోవాలి. నేటి పిల్లల ఎదుగుదలలో తాతాబామ్మల పాత్ర అనిర్వచనీయం.

భారత్‌లో పెళ్లిళ్లు త్వరగా చేయడం వల్ల 50 ఏండ్లకే తాతాబామ్మలుగా మారుతున్నారు. న్యూక్లియర్ కుటుంబాల సంస్కృతి పెరగడంతో తాతాబామ్మలు ఎవరికీ కాని వారు అవుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నారు. నిరాదరణకు గురి అవుతున్నారు. బలవంతంగా అనాధాశ్రమాల్లో చేరుతున్నారు. వారి సంతానం నుంచి దూరం అవుతున్నారు. చివరి రోజుల్లో శోక సముద్రంలో మునిగి ఊపిరాడక శ్వాస వదులుతున్నారు. ఏ విధంగా ప్రవర్తించినా తాతాబామ్మలకు ముడనుమలు–మనుమరాళ్లు చిట్టి పొట్టి యువ రాజులు, యువ రాణులే అని గమనించాలి. తాతాబామ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. వారి జీవిత చర్మ అంకం సుఖ సంతోషాలతో కొనసాగే విధంగా చూసుకోవాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

### ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో

# ముగియలేదు

**ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తిక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ :

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు– మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు. అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండటంతో.. అది చాలా రోజులు కొనసాగింది. ఆ విషయాలన్నీ ఇక్కడ వెల్లడిరచలేను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ మద్దతు ఉన్న ఉగ్రవాదులు ఇంకా ఉన్నారని, సరిహద్దు వెంబడి వారి చొరబాటు– ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో ఎంత మంది ఉగ్రవాదులు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. ఆపరేషన్ సమయంలో సాయుధ దళాల సహకారాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ద్వివేది స్వాగతించారు. డ్రోన్‌లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజులపాటు– భీకర ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. ఈ క్రమంలో ద్వివేది చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.


**(ఆధ్యాత్మిక చింతన)**



# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

**యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత**

ఆదివారం రాత్రి సంపూర్ణ చందగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు– అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారుజామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.



# యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

### ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత

### మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

నిజామాబాద్ :

యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని వేముల అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.


# అమ్మాయిలు.. ఇలా చేస్తే.. పింపుల్స్ క్లియర్



**కలబంద:** కలబందతో ఎలాంటి ప్రయోజనాలు న్నాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎన్నో పోషకా లున్న అలోవెరా జెల్‌ను చర్మంపై రాయడం వల్ల చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. ఇందుకోసం ఏం చేయాలంటే రాత్రి పడుకునే ముందు నుదుటిపై ఉండే మొటిమలపై మెత్తని అలోవెరా జెల్‌ను రాసుకోవాలి. కొంత సమయం తర్వాత పరిశుభ్రమైన నీటితో కడిగేసుకుంటే సరి.



**దాల్చిన చెక్క:** వంటకాలకు రుచిని పెంచే దాల్చిన చెక్కతో చర్మ సమస్యలను కూడా అధిగమించవచ్చు. ఇందుకోసం దాల్చిన చెక్క పొడిని తీసుకుని దానికి కొద్దిగా తేనె కలపండి. ఇప్పుడు ఈ పేస్ట్‌ను నుదుటిపై ఉండే మొటిమల మీద అప్లై చేయండి. ఇలా కొన్ని రోజుల పాటు కంటిన్యూగా చేస్తే కొద్ది రోజుల్లో మొటిమలు తగ్గిపోతాయి.




**పుదీనా, రోజ్ వాటర్:** నుదుటిపై ఉండే మొటిమలను తొలగించడానికి మీరు చర్మ సంర క్షణలో పుదీనాను కూడా చేర్చవచ్చు. ఇందుకోసం 10 నుంచి 12 పుదీనా ఆకులను గ్రైండ్ చేసి అందులో కొద్దిగా రోజ్ వాటర్ కలపాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ను మొటిమల మీద రాసి కొన్ని నిమిషాల తర్వాత సాధారణ నీటితో కడిగేయండి.




**గ్రీన్ టీ టోనర్:** చర్మం ఆరోగ్యంగా, తాజాగా ఉండా లంటే రాత్రి పడుకు నే ముందు టోనర్ అప్లై చేయడం ఉత్తమం. మీరు ఇంట్లో గ్రీన్ టీ నుంచి సహజసిద్ధంగా టోనర్ తయారు చేసుకో వచ్చు. ఇందుకోసం గ్రీన్ టీ పొడిని తీసుకుని అందులో కొంచెం రోజ్ వాటర్ మిక్స్ చేసి స్ప్రే బాటిల్ లో భద్ర పరుచు కోవాలి. దీనిని క్రమం తప్పకుండా వాడితే మంచి ఫలితముంటుంది.





**అలా చేయవద్దు:** నుదిటిపై మొటిమలను స్క్రబ్ చేయడం లేదా రుద్దడం అసలు చేయవద్దు. ఇలా చేయడం వల్ల మొటిమలు మరింత ఎక్కువవుతాయి. పైన సూచించిన సహజ పద్ధతులను పాటించండి. మొటిమలను తగ్గించుకోండి.



### దురదగా ఉంటే

# నిర్లక్ష్యం చేయకండి

శరీరంలో అతి ముఖ్యమైన అవయవం కాలేయం. మానవ శరీరానికి గుండె, మెదడు ఎంత ముఖ్యమో కాలేయం కూడా అంతే ముఖ్యం. కాలేయం ప్రభావితమైతే మొత్తం శరీరం అంతా ప్రభావితమవుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ కాలేయ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి. కాలేయం చెడిపోతే దాన్ని బాగుచేయలేము.. అయితే ప్రస్తుత ఆహారం, ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది కాలేయం చెడిపోవడం, ఊపిరితిత్తులు చెడిపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. మద్యం సేవించడం, ధూమపానం వంటి అలవాట్ల కారణంగా చాలా మంది ఈ సమస్యలతో బాధపడుతున్నారు. శరీరంలో కాలేయం చెడిపోతే, కొన్ని లక్షణాల ద్వారా ముందుగానే గుర్తించవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటో ఇక్కడ చూద్దాం..

**అరికాళ్ళపై దురద:** కాలేయం దెబ్బతిన్నప్పుడు అరికాళ్ళు తరచుగా దురదగా మారుతాయి. ఈ దురద తేలికగా తగ్గదు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే విస్మరించకూడదని నిపుణులు చెబుతున్నారు. అరికాళ్ళలో వాపు, నొప్పి: కొంత మందికి తరచుగా పాదాల అడుగు భాగంలో లేదా అరికాళ్ళలో వాపు, నొప్పి వస్తుంది. ఇటువంటి లక్షణాలను విస్మరించకూడదు. ఎందుకంటే కాలేయంలో ఏదో లోపం ఉందని సంకేతంగా అర్థం చేసుకోవాలి. ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే, కాలేయం క్షీణించడం ప్రారంభమవుతుంది.

**పాదాలలో దుర్వాసన:** పాదాలలో ముఖ్యంగా అరికాళ్ళలో తరచుగా దుర్వాసన వస్తుంటే దానిని విస్మరించకూడదని నిపుణులు చెబుతున్నారు.



పాదాలలో దుర్వాసన కాలేయ వ్యాధి లక్షణం కావచ్చు అంటున్నారు నిపుణులు.

**కాలి గోళ్ళలో తెల్లటి రంగు:** గోళ్ళు తెల్లగా మారడం ప్రారంభిస్తే అది కాలేయం దెబ్బతిన్న దానికి సంకేతం కావచ్చు అంటున్నారు నిపుణులు.. ఈ లక్షణాలన్నీ ఇతర కారణాల వల్ల సంభవించవచ్చు. అయితే అలాంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం అవసరం. కాలేయ ఆరోగ్యానికి, పౌల్ట్రీ, సీఫుడ్, బీన్స్ వంటి తక్కువ కొవ్వు ప్రోటీన్ ఆహారాలను తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

# వెల్లుల్లి - తేనె కలిపి తింటే ఏమవుతుందో తెలుసా..?

రోగనిరోధక శక్తి : వెల్లుల్లి, తేనె రెండింటికీ యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ప్రతి ఉదయం తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా జలుబు, గొంతు నొప్పి, తరచుగా వచ్చే జ్వరం వంటి సమస్యల నుండి రక్షణ లభిస్తుంది.

జీర్ణవ్యవస్థ – జలుబు : వెల్లుల్లి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణమవడానికి సహాయపడుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. తేనెలో ఉండే మంచి బ్యాక్టీరియా కడుపు సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. ఈ మిశ్రమం ఒక సహజ మైన కఫహరమైనదిగా పనిచేస్తుంది. ఇది శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. సైనసలు, చెస్ట్ కంజెషన్‌ను తగ్గిస్తుంది. అంతేకాకుండా తేనె గొంతు నొప్పిని కూడా తగ్గిస్తుంది.

గుండె ఆరోగ్యానికి మంచిది: ఆయుర్వేదంలో వెల్లుల్లిని గుండెకు ఎంతో మేలు చేసేదిగా భావిస్తారు. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ధమనులను శుభ్రంగా ఉంచుతుంది. రక్తాన్ని పలచుగా చేసి అడ్డంకులను నివారిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

శక్తిని అందిస్తుంది : తేనె తక్షణ శక్తిని అందిస్తుంది. వెల్లుల్లి రక్త ప్రసరణను మెరుగుపరిచి



శరీరం మొత్తానికి ఆక్సిజన్‌ను అందిస్తుంది. రెండింటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. గోరువెచ్చని నీటితో తీసుకుంటే జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

ఎలా తీసుకోవాలి: తాజా వెల్లుల్లి రెబ్బలను తొక్క తీసి శుభ్రం చేయండి. ఈ రెబ్బలను ఒక శుభ్రమైన గాజు కూజాలో వేయండి. వెల్లుల్లి రెబ్బలు పూర్తిగా మునిగిపోయేలా తగినంత తేనెను పోయండి. కూజాను మూత పెట్టి గది ఉష్ణోగ్రత వద్ద 7 నుండి 10 రోజులు ఉంచాలి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి తినవచ్చు. పిల్లలు, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తీసకోకూడదు.


### బ్రహ్మాస్త్రం.. ఒకే ఒక కప్పుతో..

# లివర్‌ను కాపాడుకోండి

తరచుగా ప్రజలు అలసట, తలనొప్పి నుంచి ఉప శమనం పొందడానికి, నిద్ర నుండి బయటప డటానికి కాఫీని తీసుకుంటారు. కాఫీ తాగడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కాఫీ కాలేయ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని మీకు తెలుసా?.. అవును బ్లాక్ కాఫీ (చక్కెర పాలు లేకుండా) తాగడం వల్ల కాలేయ సమస్యలు నయమవుతాయి. కాఫీ తాగడం వల్ల కాలేయ వాపు, కొవ్వు కాలేయం, సిర్రోసిస్ వంటి సమస్య లు నయమవుతాయి. కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కాఫీ కాలేయానికి మేలు చేస్తుంది..**
కాఫీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కాలేయంలో మంట లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఆల్కహాల్ లేని ఫ్యాటీ లివర్ సమస్యను నయం చేయవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం.. రోజుకు 1 నుండి 2 కప్పుల బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**కాఫీ ఎలా, ఎప్పుడు తాగాలి? ..**
పాలు, చక్కెరతో అలాగే.. తప్పుడు సమయంలో కాఫీ తాగితే మీకు ఎటువంటి ప్రయోజనం లభిం చదు.. మీరు ఎప్పుడు కాఫీ తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.. మీరు ఖాళీ కడుపుతో కాఫీ తాగకూడదు. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల సమస్య పెరుగు తుంది.
అల్పాహారం తర్వాత 1 నుండి 2 గంటల తర్వాత మీరు కాఫీ తాగవచ్చు. ఇది కాకుండా, రాత్రి కాఫీ తాగకూడదు. రాత్రి కాఫీ తాగడం వల్ల నిద్ర సమస్యలు వస్తాయి.




ముఖ్యంగా బ్లాక్ కాఫీని మాత్రమే తీసుకోవాలి.. దానిలో పాలు, చక్కెరను అస్సలు కలపకూడదు..

**కాఫీ ఎవరు తాగకూడదు**
కాఫీ తాగడం వల్ల కాలేయ సంబంధిత సమస్యలు నయమవుతాయి. కానీ కాఫీ తాగడం వల్ల కొంతమందికి కూడా హాని కలుగుతుంది.
అధిక రక్తపోటు ఉన్న రోగులు కాఫీ తాగకూడదు. కాఫీ తాగడం వల్ల అధిక బిపి సమస్య పెరుగు తుంది. గర్భిణీ స్త్రీలు కూడా కాఫీ తాగకూడదు.
అలెర్జీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు.




# భారీగా పెరిగిన బంగారం ధర

**-తులంపై ఎంతో తెలిస్తే అస్సలు కొనరు!**



దేశంలో బంగారం ధరలు సెప్టెంబర్ 6 శనివారం ఆల్ టైమ్ గరిష్ఠ రికార్డును చేరుకున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. లక్ష స్థాయికి చేరుకుంది. అదే సమయంలో 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు రూ. 1.08 లక్షల దాటేసింది. మీరు ఆభరణాలు తయారు చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, తాజా ధరలను ఒకసారి తప్పకుండా తనిఖీ చేయండి. బంగారం, వెండి ధరలు ప్రతిరోజూ హెచ్చుతగ్గులకు లోనవుతాయి. అటువంటి పరిస్థితిలో సరైన సమాచారం లేకుండా కొనుగోలు చేయడం వల్ల మీరు నష్టపోవచ్చు. ఉదయం నుంచి ఇప్పటి వరకు కొన్ని గంటల వ్యవధిలోనే తులం బంగారం ధరపై భారీగా పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 870 రూపాయలు పెరిగి ప్రస్తుతం 1,08,490 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై ఏకంగా 800 రూపాయలు పెరిగి ప్రస్తుతం 99,450 రూపాయల వద్ద ఉంది. అంటే ఇది కూడా లక్ష రూపాయలకు దగ్గరలోనే ఉంది. ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా తగ్గేదేలే అన్నట్లుగా ఉంది. కిలోపై ఏకంగా 2000 రూపాయల వరకు ఎగబాకింది. ప్రస్తుతం కిలో సిల్వర్ ధర 1 లక్షా 28 వేల రూపాయల వద్ద ఊగిసలాడుతోంది. చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో మాత్రం కిలోకు 1 లక్షా 38 వేల వద్ద ఉంది.

### రూ.100 కే

# 90 రోజులు చూడొచ్చు.. ఎలాగంటే..?

ప్రస్తుతం ఓటీటీల యుగం నడుస్తోంది. ఇంటి వద్దే కూర్చుని కొత్త లు, వెబ్ సిరీస్‌లు చూడటానికి చాలా మంది జియో , నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, హాట్‌స్టార్ వంటి ప్లాట్‌ఫామ్‌లను ఆశ్రయిస్తున్నారు. అయితే చాలా మందికి ఈ ప్లాట్‌ఫామ్‌ల సబ్‌స్క్రిప్షన్ ఖరీదైనదిగా అనిపించవచ్చు. అలాంటి వారి కోసమే టెలికాం సంస్థలు అతి తక్కువ ధరకే కొన్ని ప్రత్యేక రీఛార్జ్ ప్లాన్‌లను తీసుకొచ్చాయి. కేవలం రూ.100 లోపే లభించే ఈ ప్లాన్‌లతో డేటాతో పాటు, ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ వంటి వాటి సబ్‌స్క్రిప్షన్‌ను కూడా పొందవచ్చు. ఎయిర్‌టెల్, జియో, వోడాఫోన్ ఐడియా అందిస్తున్న అలాంటి కొన్ని ఉత్తమ ప్లాన్‌ల గురించి ఇప్పుడు చూద్దాం.

**జియో రూ. 100 ప్లాన్**
జియో అందిస్తున్న రూ. 100 ప్లాన్ అత్యంత ఆకర్షణీయమైనది. ఈ ప్లాన్‌తో మీకు 5 జీబీ డేటా లభిస్తుంది. అయితే ఈ ప్లాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఓటీటీ ప్రయోజనం. కేవలం రూ.100తో మీకు 90 రోజుల పాటు జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. ఇది మొబైల్‌తో పాటు టీవీలో కూడా చూడవచ్చు.

**ఎయిర్‌టెల్ రూ. 100 ప్లాన్**
ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం రూ.100 ప్లాన్‌ను అందిస్తుంది. ఈ ప్లాన్‌తో మీకు 5 జీబీ హై స్పీడ్ డేటా, జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. కానీ జియో ప్లాన్‌తో పోలిస్తే.. ఈ ప్లాన్ కేవలం 30 రోజుల వాలిడిటీని మాత్రమే అందిస్తుంది. కాల్స్ లేదా ప్రయోజనాలు ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉండవు. ఇది మొబైల్‌లో మాత్రమే చూడొచ్చు.

### ఆగస్టులో భారత్‌లో విడుదలైన

# 7 అద్భుతమైన కార్లు.. ధర ఎంతంటే..

భారతదేశంలో పండుగ సీజన్ ప్రారంభానికి ముందే కార్ల మార్కెట్ జోరుగా ఉంది. కార్ కంపెనీలు ఒకదాని తర్వాత ఒకటి కొత్త మోడల్‌ను తీసుకువస్తున్నాయి. గత ఆగస్టు నెలలో మొత్తం 7 కొత్త కార్లు విడుదలయ్యాయి. అవి వేర్వేరు కంపెనీల నుండి వచ్చాయి. కొన్ని కంపెనీలు తమ ప్రస్తుత కార్ల కొత్త వేరియంట్‌లను లేదా ఎడిషన్‌లను ప్రవేశపెట్టగా, కొన్ని కంపెనీలు కొత్త తరం మోడళ్లను ప్రవేశపెట్టాయి. దేశీ కార్ల కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా తన ఎలక్ట్రిక్ 6 కొత్త బ్యాట్‌మ్యాన్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. అలాగే ఈ పరిమిత ఎడిషన్ 999 యూనిట్లు రెండున్నర నిమిషాల కంటే తక్కువ సమయంలో బుక్ అయ్యాయి. గత నెలలో ప్రారంభించిన 7 కార్లు ఏమిటో తెలుసుకుందాం.

**మారుతి సుజుకి:** ఆగస్టు నెలలో తన ప్రసిద్ధ మిడ్‌సైజ్ గ్రాండ్ విటారా కొత్త ఫాంటమ్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఇది నలుపు రంగులో చాలా అద్భుతంగా కనిపిస్తుంది. ప్రత్యేకమైన మాట్టే నలుపు రంగులో ఉన్న ఈ ఫీచర్ల పరంగా కూడా గొప్పది. ప్రస్తుతం గ్రాండ్ విటారా ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.42 లక్షల నుండి ప్రారంభమై రూ. 20.68 లక్షల వరకు ఉంది.

**మహీంద్రా అండ్ మహీంద్రా:** గత నెలలో మహీంద్రా అండ్ మహీంద్రా దాని ప్రసిద్ధ ఎలక్ట్రిక్ 6 పరిమిత రన్ బ్యాట్‌మ్యాన్ ఎడిషన్ (మహీంద్రా 6 బ్యాట్‌మ్యాన్ ఎడిషన్)ను కూడా విడుదల చేసింది. దాని ఎక్స్-షోరూమ్ ధర



రూ. 27.79 లక్షలు. లుక్స్, ఫీచర్ల పరంగా 6 బ్యాట్‌మ్యాన్ ఎడిషన్ అద్భుతమైనది. దాని 999 యూనిట్లు కేవలం 135 సెకన్లలో బుక్ అయ్యాయి.

**రెనాల్ట్ కిగర్, నిస్సాన్ మాగ్నైట్ కురో:** ఆగస్టు నెలలో రెనాల్ట్ ఇండియా తన సరసమైన కిగర్ కొత్త తరం మోడల్‌ను విడుదల చేసింది. 2025 రెనాల్ట్ కిగర్ ఇప్పుడు లుక్స్, ఫీచర్ల పరంగా చాలా మెరుగ్గా కనిపిస్తోంది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.30 లక్షల నుండి ప్రారంభమై రూ. 11.30 లక్షల వరకు ఉంటుంది. గత నెలలో నిస్సాన్ ఇండియా కూడా నిస్సాన్ మాగ్నైట్ కురో ఎడిషన్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 8.31 లక్షల నుండి ప్రారంభమై రూ. 10.87 లక్షల వరకు ఉంటుంది. లుక్స్, ఫీచర్ల పరంగా మాగ్నైట్ కురో ఎడిషన్ మిగిలిన వేరియంట్‌ల కంటే మెరుగ్గా ఉంది.

సిట్రోయెన్ ఇండియా గత ఏడాది ఆగస్టు నెలలో తన హ్యాచ్‌బ్యాక్ 3, సిట్రోయెన్ స్పోర్టీ, ఫీచర్లతో కూడిన వేరియంట్‌ను కూడా విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 7.91 లక్షల నుండి రూ. 9.90 లక్షల వరకు ఉంటుంది.

**టయోటా, మెర్సిడెస్ నుండి కొత్త కార్లు:** ఆగస్టు 2025లో టయోటా కిర్లోస్కర్ మోటార్ తన క్యామ్రీ స్పోర్టీ ఎడిషన్, క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 48.50 లక్షలు. మెర్సిడెస్ ఇండియా తన కొత్త కారు మెర్సిడెస్-53ని కూడా విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.35 కోట్లు.

## జీఎస్టీ ఉందా లేదా..? ఏ వస్తువుపై ఎంత ట్యాక్స్.. ఇలా ఈజీగా తెలుసుకోవచ్చు




ఇటీవలె జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అయి.. జీఎస్టీని సవరించింది. పలు స్లాబులు తొలగించి, అనేక రకాలైన వస్తువులపై ట్యాక్స్‌ను తగ్గించింది. అయితే ఏ వస్తువుపై ఎంత జీఎస్టీ పడుతుంది, రాష్ట్ర ప్రభుత్వం విధించే (వ్యాల్యూ యాడెడ్ ట్యాక్స్) ఎంత పడుతుందనేది సింపుల్‌గా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అందుకోసం మై గౌట్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఏ వస్తువుపై ఎంత జీఎస్టీ పడుతుందో తెలుసుకోవడానికి ఆ వస్తువును కార్ట్‌లోకి యాడ్ చేసి, వ్యూ కార్ట్‌పై క్లిక్ చేస్తే చాలు.. ఆ వస్తువు అసలు ధర, దానిపై వ్యాట్ ఎంత, జీఎస్టీ ఎంత అనేది తెలిసిపోతుంది. గోధుమలపై ఎంత జీఎస్టీ పడుతుంది, టామాటా సాస్‌పై ఎంత జీఎస్టీ పడుతుందో కూడా సింపుల్‌గా ఒక్క క్లిక్‌తో తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఇందుకోసం కింద ఇచ్చిన ట్వీట్‌లోని చేసినా తెలుసుకోవచ్చు లేదా savingswithgst.in ఈ లింక్‌పై క్లిక్ చేసి కూడా తెలుసుకోవచ్చు. దీని వల్ల జీఎస్టీ కొత్త రిఫామ్స్ వల్ల మీకు ఎంత డబ్బు ఆదా అవుతుందో తెలుసుకోవచ్చు అన్నమాట.

### రైలు టికెట్ కన్ఫర్మ్ అయ్యాక క్యాన్సియల్ చేసుకుంటే

# ఎంత రీఫండ్ వస్తుంది? రైల్వే రూల్స్ ఏంటి?

చాలా మంది రైలు ప్రయాణం చేసి ఉంటారు. అయితే రైలు ప్రయాణం కోసం ముందుగా ఐఆర్‌సీటీసీలో టికెట్స్ బుక్ చేసుకుంటాము. టికెట్స్ బుక్ చేసుకున్న తర్వాత కొన్ని కారణాల వల్ల ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో బుక్ చేసుకున్న టికెట్లను క్యాన్సిల్ చేస్తుంటాము. మరి బుక్ అయిన టికెట్లు రద్దు చేసుకుంటే రీఫండ్ ఎంత వస్తుం? పూర్తిగా వస్తుందా? లేదా ఏవైనా ఛార్జీలు కట్ అవుతాయా.. తెలుసుకుందాం..

రైలు టికెట్ క్యాన్సిల్ చేసినప్పుడు పూర్తి రిఫండ్ పొందాలంటే కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. రైలు రద్దు అయినప్పుడు, లేదా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న టికెట్ కన్ఫర్మ్ కానప్పుడు పూర్తి డబ్బు తిరిగి వస్తుంది. అయితే కన్ఫర్మ్ అయిన టికెట్లను మీరు రద్దు చేసుకుంటే క్యాన్సిలేషన్ ఛార్జీలు ఉంటాయి. పూర్తి రిఫండ్ రాదు.

**పూర్తి రిఫండ్ వచ్చే సందర్భాలు:**
రైలు రద్దు అయినప్పుడు: అదేనా కారణంగా రైలు రద్దు చేసినట్లయితే



మీరు చెల్లించిన పూర్తి ఛార్జీని తిరిగి పొందవచ్చు. వెయిటింగ్ లిస్ట్ టికెట్ కన్ఫర్మ్ కానప్పుడు: మీరు బుక్ చేసిన వెయిటింగ్ లిస్ట్ టికెట్, ఫస్ట్ చార్ట్ ప్రిపేర్ అయిన తర్వాత కూడా కన్ఫర్మ్ అవ్వకపోతే ఆటోమేటిక్‌గా క్యాన్సిల్ అవుతుంది. అప్పుడు పూర్తి రిఫండ్ వస్తుంది. టికెట్ పూర్తిగా కన్ఫర్మ్ కానప్పుడు: కొంతమంది ప్రయాణికులకు వచ్చినప్పుడు మిగిలిన వారికి వెయిటింగ్ లిస్ట్ వస్తే టికెట్‌ను ఆన్‌లైన్‌లో(టికెట్ డిపాజిట్ రసీదు) ఫైల్ చేసి రద్దు చేస్తే, కన్ఫర్మ్ అయిన ప్రయాణికులకు కూడా పూర్తి రిఫండ్ వస్తుంది.

**కన్ఫర్మ్ టికెట్లు:** కన్ఫర్మ్ అయిన టికెట్లను మీరు సొంతంగా రద్దు చేసుకుంటే, నిర్ణీత సమయ పరిమితిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు ఉంటాయి.

**తత్కాల్ టికెట్లు:** కన్ఫర్మ్ అయిన తత్కాల్ టికెట్లను రద్దు చేసుకుంటే ఎలాంటి రిఫండ్ ఉండదు.

**ఫైలింగ్:** కొన్ని సందర్భాల్లో టికెట్ రద్దుకు సంబంధించి (టికెట్ డిపాజిట్ రసీదు) ఫైల్ చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా పాక్షికంగా కన్ఫర్మ్ అయిన టికెట్ల విషయంలో..

**కన్ఫర్మ్‌డ్ టికెట్ల క్యాన్సిలేషన్ రూల్స్..**
టికెట్ కన్ఫర్మ్‌డ్ ట్రైన్ టికెట్లకు అయితే మీరు టికెట్లు బుక్ చేశాక ఎన్ని రోజులకు.. ఇంకా ట్రైన్ బయల్దేరే ఎంత సమయం ముందు క్యాన్సిల్ చేశారనే దాన్ని బట్టి ఉంటుంది. ట్రైన్ బయల్దేరే 48 గంటలకు ముందే టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే ఛార్జీలు ఇలా ఉంటాయి. ఏసీ ఫస్ట్ క్లాస్/ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు అయితే రూ. 240 ప్లస్ జీఎస్టీ పడుతుంది. ఏసీ2 టైర్/ఫస్ట్ క్లాస్‌కు అయితే రూ. 200 ప్లస్ జీఎస్టీ పడుతుంది. ఏసీ 3 టైర్/ఏసీ ఛెయిర్ కార్/ఏసీ 3 ఎకానమీలో టికెట్లు క్యాన్సిల్ చేసుకోవాల్సి వస్తే రూ. 180 ప్లస్ జీఎస్టీ పడుతుంది. స్లీపర్ క్లాస్ అయితే రూ. 120, సెకండ్ క్లాస్‌కు అయితే రూ. 60 క్యాన్సిలేషన్ ఛార్జీ పడుతుంది. ఇది ఒక ప్యాసింజర్‌కు పడే ఛార్జీలు అని గుర్తుంచుకోవాలి.

ఇక రైలు బయల్దేరే 48 గంటల నుంచి 12 గంటల మధ్యలో అయితే టికెట్ రద్దు ఛార్జీలు టికెట్ ఫేర్‌లో 25 శాతం పడుతుంది. ఇక్కడ ఏసీ తరగతికి అయితే కనీస ఛార్జ్ ప్లస్ జీఎస్టీ విధిస్తారు. ఈ లెక్కన చూస్తే రుసుములు ఉంటాయి. మిగతా మొత్తం రిఫండ్ అవుతుంది.

**ఇక టికెట్ కన్ఫర్మ్ అయ్యాక ..**
ట్రైన్ బయల్దేరే 12 గంటల నుంచి 4 గంటల మధ్య టికెట్ క్యాన్సిల్ చేస్తే.. ఇక్కడ టికెట్ ధరలో నుంచి 50 శాతం క్యాన్సిలేషన్ ఛార్జీ పడుతుంది. ఇక ట్రైన్ బయల్దేరే 4 గంటల్లోపు టికెట్ క్యాన్సిల్ చేస్తే రీఫండ్ రాదు. టికెట్ ధర మొత్తం కోల్పోవాల్సి వస్తుంది. ఉదాహరణకు మీ టికెట్ ధర రూ.170 అయితే 20 రోజుల ముందుగానే బుక్ చేసుకుని వెంటనే క్యాన్షిల్ చేసుకుంటే కనీసం 60 రూపాయలు కట్ చేసుకుని మిగతా అమౌంట్ రీఫండ్ అవుతుందని నివేదికల ద్వారా తెలుస్తోంది.

## ప్రత్యేకపూజలో పాల్గొన్న సాంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్, 129 సూరారం డివిజన్ లో గల ద్వారకా నగర్, అంబేడ్కర్ నగర్ ,ఎన్టీఆర్ నగర్, బేకరీ గడ్డ , ఎన్టీఆర్ నగర్, కైలాస్ హిల్స్ , యండమూరి లేఅవుట్, మెక్సికో ఎన్క్లేవ్ లలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవ మండపాలను టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సుంటిరెడ్డి పున్నారెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. అనంతరం పున్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుని కోరుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. తగు శ్రీ వినాయక నిమజ్జనం సమయంలో భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు, దండే రాజు , హర్షవర్ధన్ సింగ్, అన్వర్ ,శ్రీనివాస్ గౌడ్ ,జలీల్ , పవన్, మరళింగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడం పట్ల హర్షం



**వికారాబాద్, సెప్టెంబర్ 6 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, శుక్రవారం గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి 5610 మంది గ్రామ పాలనాధికారులను నియమించి వారికి నియామక పత్రాలు అందించిన సందర్భంగా శనివారం (ట్రెసా) సమావేశమై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ గ్రామ పరిపాలన వ్యవస్థ పునరుద్ధరణ తో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడం తో పాటు సాధారణ ప్రజలకు, రైతులకు మేలు కలుగుతుందని పాటు సత్వర సేవలు అందనున్నాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ ప్రజాపాలన అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని ట్రెసా అభిప్రాయం వ్యక్తం చేసింది. గ్రామ స్థాయిలో రెవెన్యూ పాలన సజావుగా నడిచేందుకు ఈ వ్యవస్థ ఎంతో దోహదపడుతుందని భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి, తాండూరు శాసనసభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**వికారాబాద్, సెప్టెంబర్ 6(నినాదం):** కేంద్ర ప్రభుత్వం పేదలకు భారం కాకుండా పలు వస్తువులపై జి ఎస్ టి తగ్గించడం చారిత్రక నిర్ణయమని బిజెపి నాయకులు అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట తదితర మండలాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల అధ్యక్షుడు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు మాజీ జిల్లా కార్యదర్శి జగన్ మండల ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రత్నం సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభు, సీనియర్ నాయకులు నర్సింహులు, మండల కార్యదర్శి సభ్యులు పద్మారావు యువమోర్చా అధ్యక్షులు శ్రీహరి యువ నాయకులు మహేందర్ రెడ్డి, మాణిక్యం, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, ఆంజనేయులు, అధ్యక్షులు మానయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఘాటును పరిశీలించిన అధికారులు



**అల్వాల్, సెప్టెంబర్ 6 (నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని నిమజ్జన ఘాటును ఎమ్మార్వో రాములు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో పృథ్వి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పార్వతీ తనయుని ఆశీస్సులు.. ప్రజలందరిపై ఉండాలి

## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**జవహర్ నగర్, సెప్టెంబర్ 6 (నినాదం):** పార్వతి తనయుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని, ఆ దేవదేవుని ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలకు దీవెనలై వెలగాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన మహా వినాయక మండపాన్ని పార్టీ నేతలతో శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్వతి తనయుడు దేవదేవుడు అఖిల కోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిదేవుడు ఆ విఘ్న వినాయకుడని ఆ వినాయకుని ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలపై ఉండాలని దేవదేవుని వేడుకున్నట్లు తెలిపారు. భక్తి భావమే మానవాళికి శ్రేయస్కరమని భక్తి ద్వారానే శాంతి , సామరస్యాన్ని, ఆధ్యాత్మిక భావనే వసుదైక సమాజానికి నిర్మితమని సమాజంలోని చెడును రూపుమాపి మంచిని నెలకొల్పాలని అన్నారు. ఆధ్యాత్మిక వేడుకలు ప్రగతికి సోపానాలని భక్తి భావమే స్నేహ భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, ఓబీసీ బిజెపి మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, స్థానిక మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ యాదవ్, మాజీ కార్పొరేటర్ లావణ్య గౌడ్, జవహర్ నగర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కమల్, జోగారావు, పుణ్యరాజు, రంగుల శంకర్ ,సన్నీ, యాదగిరి, కాలనీవాసులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రధాని నరేంద్రమోడీకి అభినందనలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 6 (నినాదం):** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి మరియు రైతులకు సంబంధించినటువంటి ఉపయోగించినటువంటి వస్తువుల పైన జీఎస్టిని సుమారుగా 10 శాతం తగ్గించడం మరియు పేదలవాడే ఔషధాల పైన జీఎస్టి పూర్తిగా నిషేధించడం జరిగింది. భారత నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలమాలలు వేసి చిత్రపటానికి పాలాభిషేకం చారగొండ మండల బిజెపి శాఖ నుండి ప్రజల తరపున ధన్యవాదాలు బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ గారు ప్రధాన కార్యదర్శి వేణు శర్మ గారు ఉపాధ్యక్షులు శ్రీకాంత్, తోట శంకర్, రవి నాయక్, నరేష్ యాదవ్, రాములు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులకు ప్రతీక వినాయక నవరాత్రోత్సవాలు

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన వినాయక శోభాయాత్రకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరాలను సిద్ధింప చేసే వరసిద్ధి వినాయక నవరాత్రి వేడుకలు ఆత్మీయతకు, భక్తి ప్రపత్తులకు వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకలు ప్రతీక అని అన్నారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను గెలుచుకున్న కాలే గణేష్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, కాలే నాగేష్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి చెరువును సందర్శించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర, సెప్టెంబర్ 06, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చెరువు వద్ద వినాయకుని నిమజ్జనం ఏర్పాటు పనులను పరిశీలించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, ఈ సందర్భంగా రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగి మైపాల్ రెడ్డి చెరువుకి ఇంలెట్ అవుట్లెట్ రోడ్లను మున్సిపల్ డిఈ సంతోష్ కి చూయించి వచ్చే సంవత్సరం వినాయకుడి నిమర్జనం కల్లా రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించడం జరిగింది. దానికి డిఈ సంతోష్ సానుకూలంగా స్పందించి చెరువు నుంచి బయటకు వెళ్లే దారిలో మట్టి పోయించి రోడ్డు పనులు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు రామ్మోహన్ శ్రీనివాస్ గౌడ్, మామిడాల సతీష్, కోటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వినాయక మండపాలు సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ వోక్షిత్ హిల్స్ వ్యూ, కైలాస్ హిల్స్, బాలాజీ లేఔట్, హెచ్ ఏ ఎల్ కాలనీ, చింతల్ డివిజన్ న్యూ లాల్బహదూర్ నగర్, సూరారం డివిజన్ ఏ.పీ.ఐ.ఐ.సి కాలనీ, లక్ష్మీ నగర్ పరిధిలో పలు వినాయక మండపాలను బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని ఆహార పదార్థాలు వడ్డించారు.

## బాధిత కుటుంభాన్ని పరామర్శించిన స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్, సెప్టెంబర్ 6 (నినాదం):** తెలంగాణా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం వికారాబాద్ మండల పరిధిలో ని కామారెడ్డి గుడా గ్రామానికి చెందిన బాధితులు రాములు కుటుంబాన్ని పరామర్శించారు. రాములు కూతురు స్వాతి భర్త చేతిలో దారుణంగా హత్య చేసిన నేపథ్యంలో ఆయన వారిని ఓదార్చి సానుభూతి ని తెలిపారు. ఈ సందర్భంగా హత్య చేసిన వ్యక్తిని కఠిన శిక్ష పడేవిధంగా చూడాలని గ్రామస్తులు కోరారు. వికారాబాద్ మండల నాయకులు బి.రాజశేఖర్ రెడ్డి, జాఫర్, మాజీ ఎంపీటీసీ మల్లేషం గౌడ్, పాల్గొన్నారు.

## గణనాథునికి మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



**అల్వాల్, సెప్టెంబర్ 6 (నినాదం):** మల్కాజిగిరి నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలలో వెలిసిన గణనాథులను దర్శించుకోవడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెల్లడించారు. గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఎక్కడ చూసినా భక్తి పరవశంతో పాటుగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని తధార భాగ్యనగరం ఇట్టి వేడుకలను దర్పణం పడుతుందని మాజీ ఎమ్మెల్యే వివరించారు. శనివారం అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా మంటపంలో ఏర్పాటుచేసిన గణనాథుని దర్శించుకోవడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మంటమండపాల నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు తోపాటు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కు ఘనంగా సత్కరించారు. సాయి నగర్ కాలనీ వివిధ గణనాథులను మాజీ ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ కాంత్ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకట్రాంరెడ్ చెట్ల రవి, లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, జ్యోతి యాదవ్, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీడిమెట్ల ఆర్టీసీ డిపో వద్ద తెలుగు తల్లి విగ్రహం ధ్వంసం


### బీఆర్ఎస్ నేతల నిరసనలు

### జీడిమెట్ల సీఐ మల్లేశం చొరవతో తిరిగి విగ్రహం ఏర్పాటుకు బస్సు యజమాని హామీ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో వద్ద తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సులో నడుపుతూ విగ్రహాన్ని ఢీకొట్టి, తెలంగాణ తల్లి విగ్రహం, దిమ్మె పూర్తిగా ధ్వంసం చేశారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే సుభాష్ నగర్ 130 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ విప్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద కు సమాచారం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి సూరారం 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, కార్యకర్తలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేశారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ చొరవతో సంబంధిత బస్ యజమాని తక్షణమే విగ్రహాన్ని పునర్ప్రతిష్ట చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, రవికుమార్, ఇస్మాయిల్,శేఖర్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేకపూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ లో వొక్షిత్ హిల్స్ వ్యూ, ఎండమూరి లేఔట్, కైలాస్ హిల్స్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణపతి మండపాలను మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ సందర్శించి విఘ్న నాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వొక్షిత్ హిల్స్ వ్యూ, ఎండమూరి లేఔట్, కైలాస్ హిల్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు సిఎచ్ బుచ్చిరెడ్డి, సాయి ప్రసాద్, సురేందర్, సోమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి, చందు, వెంకటేశ్వర్ రెడ్డి, రాజు, యాదన్న, సందేశ్ రెడ్డి, కొల్లు సందీప్, శ్రీకాంత్ రెడ్డి, సురేంద్ర, వేణు, గణేష్, సురేష్, రాము, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లంబోధరునికి ఎమ్మెల్యే పూజలు



**అల్వాల్, సెప్టెంబర్ 6 (నినాదం):** వినాయక నవరా త్రుల ఉత్సవాలను పురస్కరించు కొని నియోజక వర్గంలోని ఆయా డివిజన్లలో కొన్ని గణనాథుల వద్ద దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని దయానంద్ నగర్ గౌతం నగర్ మల్లికార్జున నగర్ గోపాల్ నగర్ జ్యోతి నగర్ మిర్జాలగూడ ఇందిరా నెహ్రూ నగర్ రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6 (నినాదం):** పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపికై సంవత్సర కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాభవన్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహేష్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విజయ దుందుభి మోగించంచ బోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసి కార్యదర్శి విశ్వనాథన్,కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం



**అల్వాల్, సెప్టెంబర్ 6 (నినాదం):** శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావుసభ్యులు శ్రీ సుబ్బారావుసహకారంతో కాలనీలో ఉన్న రిటైర్ అయిన ఉపాధ్యాయులందరినీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ పటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి కాలనీలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు అందరినీ కాలనీలో అమ్మవారి గుడిలో ఘనంగా సన్మానించారు. స్వర్గీయ శ్రీ రాధాకృష్ణన్ చిత్రపటం తో కూడిన మెమొంటోలను రిటైర్ అయిన గురువులు శ్రీ సుబ్బారావు, శంకర్ సార్, శివరాజ్, జైపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గాబ్రీలమ్మ గోపాలకృష్ణ, నాగేశ్వరరావు సన్మానించారు. ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు శ్రీమతి హేమలత, దీప పూర్ణిమ,రమ్య ,అనురాధ,ప్రమీల ,రోజా, విశ్వసేన చారి లను సన్మానం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాధాకృష్ణ గొప్ప తత్వవేత్త అని 1952 నుండి 1962 వరకు మొదటి ఉపరాష్ట్రపతిగా 1962 నుండి 67 వరకు రెండవ రాష్ట్రపతిగా భారతదేశమునకు ఉత్తమ సేవలందించి వారి జన్మదిన ఉపాధ్యాయ దినోత్సవంగా అప్పటి జవహర్ లాల్ నెహ్రూ ప్రకటించారని వారికి వచ్చిన జీతం నుండి 25% తీసుకొని 75% ప్రధానమంత్రి సహాయ నిధికి ఇచ్చేవారని కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని భారతదేశం యొక్క భవిష్యత్తు నేడు తరగతి గదులలో రూపొందుతున్నదని నేటి బాలురే రేపటి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని చదువుతోపాటు సంస్కారాన్ని సాంప్రదాయాన్ని నేర్పాలని సాధ్యమనేంతవరకు ఇతరులకు సహాయ పడాలని మనము ఈ భారత భూభాగం మీద పుట్టినందుకు సంతోషిస్తూ మనము కూడా దేశానికి తోడ్పడాలని అవసరమైన సందర్భంలో మన సహాయ సహకారాలు అందించాలని కోరిరి. ఉపాధ్యాయుడు అంటే సోషల్ ఇంజనీర్ అని, విద్యార్థులను ఉన్నత స్థాయి కి చేర్చే నిచ్చెన లాంటి వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రవి, సాయిరాం గౌడ్, మధుకర్ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా.. ప్రసాదం వితరణ



**మహేశ్వరం సెప్టెంబర్ 6 (నినాదం):** లాల్ దర్వాజా గౌలిపురలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ కోటయ్య శ్రీధర మల్లికార్జున గుప్త గారి పర్యవేక్షణలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త, మాజీ అధ్యక్షులు ఇరుకుల నరసింహులు, అడ్మిన్ ఉపాధ్యక్షులు ఇరుకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్, కోశాధికారి పడుకుంటే వెంకటేశం గారు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ సామాజిక సేవలో అగ్రగామిగా కొనసాగుతుందని నొక్కిచెప్పారు.

## రాంపల్లి చెరువును సందర్శించిన మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**కీసర, సెప్టెంబర్ 06, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చెరువు వద్ద వినాయకుని నిమజ్జనం ఏర్పాటు పనులను పరిశీలించిన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో గణనాధుని నిమజ్జన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## శ్యామలమ్మకు ఘని నివాళి



**మహేశ్వరం సెప్టెంబర్ 6 (నినాదం):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కేంద్ర నికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ అమ్మ కటికల శ్యామలమ్మ దశదిశ కర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు తెలంగాణ రాష్ట్రం మాజీ వైస్ చైర్మన్ మిషన్ భగీరథ ఉప్పల వెంకటేష్. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ నిర్మల శ్రీశైలం మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ మాజీ జడ్పీటీసీ నర్సింహ్మా మాజీ సర్పచ్ లు గోపాల నాయక్ లలిత జ్యోతయ్య లక్ష్మణ్ నాయక్ మోహన్ రెడ్డి మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య రమేష్ సంపత్ మల్లేష్ రాజు పాండు రొయ్యల యాదయ్య రాములు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో**
**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** ప్రస్తుత కాలంలో విద్యార్థుల కు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ అర్బన్ క్రీడా సమా ఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో కరీంనగర్ పద్మనగర్ లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వ హించిన ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంబిం చారు. అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నూతన క్రీడా పాలసీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుండడం గర్వకారణమన్నారు. జిల్లాలో మానేరు విద్యాసంస్థలు క్రీడారంగాని చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర పోటీలు జరుగడం ఆనందించ దగ్గ విషయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటీల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సుడా పరంగా జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సహాయ సహకా రాలు అందిస్తామన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ, విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. భవిష్యత్‌లో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ పోటీల నిర్వాహణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం సుడా చైర్మన్ క్రీడాకారులు పరిచయం చేసుకొని పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు అతిథులతో సరదాగా కబడ్డీ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణు గోపాల్, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యాక్షులు సీహెచ్ సంపత్ రావు, పెటా టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడేపు శ్రీనివాస్, అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, సైక్లింగ్, వుషు క్రీడా సంఘాల అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, బార విద్యాసాగర్, పీఈటీఏ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్, దారం గౌతం రెడ్డి తో పాటు పీడీ, పీఈటీలు సిలివేరి మహేందర్, కూరపాటి లక్ష్మీనారాయణ, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట కేవీకేకు దక్కిన అరుదైన గౌరవం

**కేవీకేకు జోనల్ స్థాయిలో మూడవ ర్యాంకు.. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు**




**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** వ్యవసాయ సాంకేతిక అను ప్రయోగ పరిశోధన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుండి 4వ తేదీ వరకు 2024 వ సంవత్సరానికి సంబంధించి కృషి విజ్ఞాన కేంద్రం, వెల్లూరు, తమిళనాడులో వార్షిక సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జోన్ పరిధిలోని తెలంగాణ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన 72 కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొని 2024 వ సంవత్సరం లో వారు చేసిన ప్రగతిని వివరించారు. ఇందులో భాగంగా 2024వ సంవత్సరంకు సంబంధించి కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంటకు జోనల్ స్థాయిలో మూడవ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో మొద టి ర్యాంకు రావడం జరిగింది. ఈ ప్రశంసా పత్రాన్ని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు హెడ్, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట, డాక్టర్ షేక్. ఎన్.మీరా డైరెక్టర్, అటారీ, జోన్-ఎక్స్ హైదరాబాద్ డాక్టర్ భారతి హరిశంకర్, వైస్ ఛాన్సలర్, అవినాశలింగం విశ్వవిద్యాలయం, తమిళనాడు ల చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయ గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారు మాట్లాడుతూ ఈ గుర్తింపు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బాధ్యతను మరింత పెంచిందని రాబోయే రోజుల్లో జిల్లా రైతాంగానికి మరింత సేవలందించాలని కోరడం జరిగింది.

## కలెక్టర్, పోలీస్ కమిషనర్ అభినందించిన కేంద్ర మంత్రి

**శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు**
**ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్స వాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వ హణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థినికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుఃడా వాటిలో పాల్గొనేదెందుకు తగినటువంటి ప్రోత్సాహాన్ని అందిం చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థిని అభినం దన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కళల పట్ల కూడా అవగాహన పెంపొందించి వివిధ కళా ప్రదర్శనల లో పాల్గొనేందుకు ఆసక్తిని పెంపొందిం చడమే కాకుండా వాటిలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. కళల ద్వారా విద్యార్థులకు రోజువారి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కల్పించవచ్చని, కళలు విద్యార్థులకు ఎంతో సంతోషాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను చాటి పాఠశాల ఔనత్యాన్ని పెంపొందించాలని సూచించారు.. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సుమారు 4500 మంది విద్యార్థుల పైగా వారితో నిర్వహించి నటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాఠశాల చెందినటువంటి గజబింకార్ శ్రీ నిత్య, ఆరో తరగతి, సుమారు 4500 మంది కళాకారులతో నిర్వహించి నటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కాకుండా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జనం శోభయాత్రకు మార్గం సుముఖం చేసిన మాజీ మేయర్



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** కరీంనగర్ లో మిత్ర యూత్ క్లబ్ గణేష్ భారీ విగ్రహానికి విద్యుత్ తీగలు, సీసీ సర్వలెన్స్ కెమెరాల పోల్స్ సమస్యగా నిమజ్జనం శోభయాత్ర కు అడ్డంకిగా మారాయి. దీంతో నిన్న రాత్రి నుండి గణేష్ నిమజ్జనం శోభ యాత్ర అక్కడే నిలిచిపోవడంతో శనివారం రోజు ఉదయం మిత్ర యూత్ క్లబ్ మండప నిర్వాహకులు అక్షయ్, మాజీ కార్పోరేటర్ కూమారుడు నాగసముద్రం ప్రవీణ్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్లకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హుటా హుటిన వెళ్లి. గణేష్ శోభయాత్ర అడ్డంకిగా మారిన విద్యుత్ తీగలు, సీసీ కెమెరా పోల్ సమస్యను పరిశీలించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విద్యుత్ శాఖ అధికారులు, నగరపాలక సంస్థ కమీషనర్ తో మాట్లాడి సంబంధిత శాఖల అధికారులను పిలిపించారు. తీవ్ర సమస్యగా మారిన విద్యుత్ తీగలను, కెమెరా పోల్ ను స్థానికంగా ఉండి తొలగించి సమస్యను పరిష్కరించి మిత్ర యూత్ గణేష్ భారీ విగ్రహం నిమజ్జనం శోభయాత్ర కు మార్గం సుముఖం చేశారు. అనంతరం పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి శోభయాత్ర వెంట భారీ బందోబస్తు ఏర్పాటు చేయించి...వినాయకుడిని శోభయాత్ర తో నిమజ్జంకు తరలించారు. దీంతో మిత్ర యూత్ క్లబ్ మండప నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేసి. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కూమారుడు నాగసముద్రం ప్రవీణ్, మిత్ర యూత్ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## ఇరువురిపై దాడి నలుగురిపై కేసు నమోదు



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** ప్రశాంతమైన వాతావరణం లో మా వినాయకుడిని నిమజ్జనం చేసుకోవడానికి వెళుతుంటే పట్టణంలోని శాలవాడకు చెందిన యువసేన యూత్ క్లబ్ సభ్యులు శ్యామ్ సందీప్ రాకేష్ హేమంత్ అనే నలుగురు యువకులు మా నిమజ్జన ఊరేగింపు వద్దకు వచ్చి దౌర్జన్యం చేసి గాయపరిచారని పట్టణానికి చెందిన గెల్లు రాజశేఖర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు ఫిర్యాదుదారుడు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ లో మేము పెట్టుకున్న గణపతి మండపం వద్ద నిమజ్జానానికి సిద్ధమవుతూ సౌండ్ బాక్సులు పెట్టుకొని ఊరేగింపుగా వెళుతున్న సమయంలో చాలావరకు చెందిన యువసేన యూత్ క్లబ్ సభ్యులు వచ్చి మేము కూడా డ్యాన్స్ చేస్తాం పాటలు పెట్టండి అని అడగగా మేము పాటలు పెట్టామని ఎంతసేపటికి వారు కదలక పోవడంతో ఇబ్బంది అవుతుంది ఇక చాలు అన్నందుకు మాపై నిర్దాక్షిణ్యంగా దాడి చేసి గాయపరిచారని గెల్లు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అనవసరంగా భౌతిక దాడులకు దిగితే సహించేది లేదని ఈ ఫిర్యాదు పై పూర్తి విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని సిఐ పేర్కొన్నారు.

## వేలంపాటలో గణపతి లడ్డూను దక్కించుకున్న గండు శ్రీనివాస్



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 20వ వార్డులో విజ్ఞాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న గండు శ్రీనివాస్ సుమలత దంపతులు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ, గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజ్ఞాన్ యువజన సంఘం వారు ఏర్పాటుచేసిన గణేష్ మండ పంలో లడ్డూను వేలంపాట వేయగా 32,716 రూపాయలకు దక్కించుకోవడం జరిగిందని ఇది ఆ గణపతి ఆశీస్సులతో మాకు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆ స్వామివారి ఆశీస్సులు మాపై మా కుటుంబ పై ఎల్లవేళలా ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని కోరుకోవడం జరిగిందని తెలిపారు.

## ఘన నాథుడికి ఘనంగా వీడ్కోలు



**వెల్గటూర్,సెప్టెంబర్06(నినాదం):** ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని వినాయకులు నవ రాత్రులు పూజలందు కొని శనివారంతో సెలవు తీసుకున్నాడు. పలు మండపాల దగ్గర ఉదయం నుండే ప్రత్యేక పూజలందుకొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. గ్రామాల లోని వీది వీధిలో ఊరేగిన వినాయక ప్రతిమలకు భక్తులు,మహిళలు టెంకా యలు,నైవేద్యాలు,మంగళ హారతులు అందజేశారు. మండప నిర్వాహకులు డప్పు చప్పుళ్ళతో గణేశుని ఊరేగిం పుగా వాడ వాడలా తిప్పుతూ భక్తులకు ప్రసా దాలు అంద జేశారు. మండల కేంద్రం లోని ప్రతిష్టించిన వినాయక విగరహాలను దాదాపుగా అన్ని గణేశులను నిమజ్జనం చేశారు. పలు గణేష్ మండపాల దగ్గర అన్న దాన కార్యక్ర మం నిర్వహించారు. యువకులు, పిల్లలు, మహిళలు వినాయక నిమజ్జనం లో అధిక సంఖ్య లో పాల్గొని ఆట పాటలతో సందడి చేశారు. యువకులు హుషరెత్తించే నృత్యాలతో వినాయకుడికి వీడ్కోలు పలి కారు. పోలీస్ సిబ్బంది వినాయక నిమజ్జనం దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

## పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి గురుబ్రహ్మ పురస్కారం

**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** నగరంలోని పద్మ నగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పరంకుశం గోపీకృష్ణ కి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుబ్రహ్మ పురస్కారాన్ని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ మాజీ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమ ర్యాంకులు, రెండు ద్వితీయ ర్యాంకులు, ఒక తృతీయ స్థానం, మరొక నాలుగవ స్థానం విద్యార్థులు సాధించినందుకు, విద్యారంగానికి విశేష కృషి చేస్తున్నందుకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయడం జరిగింది. ఈ పురస్కారాన్ని అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.



ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన,అనుకర్ రావు, రష్మిత, టి యస్. వి రమణ, వినోద్ రావు, వి యుయం. ప్రసాద్, హనుమంతరావు, కో-ఆర్డినేటర్స్,ఉపాధ్యాయులు అభినందించారు.

## సత్యసాయి దివ్యాంగుల పాఠశాలలో బీఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు

**విద్యార్థులకు 50 కేజీల బియ్యంతో పాటు పండ్ల పంపిణీ**
**పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తా**
**బిఆర్ఎస్ యువనేత పర్లపల్లి రమేష్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** జమ్మికుంట మండలం మాచ నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నియోజకవర్గం యువ నాయ కుడు పర్లపల్లి రమేష్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో వికలాంగుల పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని సత్యసాయి వికలాంగుల పాఠశాలకు 50 కేజీల బియ్యాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పర్లపల్లి రమేష్ మాట్లాడుతూ, దివ్యాంగుల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని పిల్లలు దేవుడితో సమానమని వారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత సేవ చేస్తానని తన వంతు గా తప్పకుండా సత్యసాయి దివ్యాంగుల పాఠశాలకు అండగా ఉంటూ సహాయం చేస్తానని తెలిపారు. పుట్టినరోజు వేడుకల కొరకు వృధా ఖర్చు పెట్టకుండా ఇలాంటి విద్యార్థులకు అండగా నిలబడితే ఆ భగవంతుడి ఆశీస్సులు మనపై ఉంటాయని భవిష్యత్తులో కూడా వీధి మధ్యలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. అనంతరం పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సత్యసాయి వికలాంగుల పాఠశాల వ్యవస్థాపకుడు సూత్రం బుచ్చిరాములు కు పర్లపెల్లి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిల్లలు రమేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

**వృద్ధులే లక్ష్యంగా వరుస చోరీలు**
**అనుమానితుడిని పట్టుకున్న వీణవంక పోలీసులు**
**పోలీసులను అభినందించిన ఏసీపీ మాధవి**




**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** జల్సాలకు, పేకాటకు బానిసైన ఒక యువకుడు పలు చోట్ల దొంగతనాలకు పాల్పడి, వృద్ధుల వద్ద నుండి బంగారు గొలుసులను అపహరించిన కేసును హుజూరాబాద్ పోలీసులు ఛేదించారు. హుజూరాబాద్ ఏసీపీ మాధవి తెలిపిన వివరాల ప్రకారం, శనివారం జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారా యణ, వీణవంక ఎస్సై అవుల తిరుపతి సిబ్బంది వీణవంక మండలంలో ని చల్లూరు గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నా క్రమంలో, కోర్కల్ గ్రామానికి చెందిన కొలిపాక రవి (37) అనే యువకుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో రవి అనేక దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించాడని వారు తెలిపారు. అతను జల్సాలు, పేకాట వ్యసనాలకు బానిసై, డబ్బుల కోసం ఒంటరిగా నివసించే వృద్ధులను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో వారి వద్ద ఉన్న బంగారు గొలుసులను దొంగిలించేవాడు అని పేర్కొన్నారు. దొంగిలించిన బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్‌లో పెట్టి, ఆ డబ్బుతో మహారాష్ట్రలోని గడ్చందుర్‌లో పేకాట ఆడేవాడు. ఆ డబ్బును తిరిగి పేకాట, ఇతర జల్సాల కోసం ఖర్చు చేసేవాడు. నిందితుడి నుండి దాదాపు రూ. 9 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడం లో చాకచక్యంగా వ్యవహరించిన జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్సై అవుల తిరుపతి, సిబ్బంది మోహన్, కోమల్, ప్రశాంత్, రమేష్, మహేష్‌ల ను ఏసీపీ మాధవి ప్రత్యేకంగా అభినందించారు.

## యూరియా ఇవ్వడంలో విఫలమైన మంత్రులు

**రోడ్లపై రైతులు. స్టార్ హోటల్‌లో మంత్రులు**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తీవ్రమైన యూరియా కొరత**
**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రు లు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముగ్గురు రైతుకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. యూరియా కొరత రోజురోజుకూ తీవ్రం అవుతున్నది. అన్నదాతలు అరిగోస పడాల్సి వస్తున్నది. రోజుల తరబడి తిరుగు తున్నా ఒక్క బస్తా దొరకడం గగనమే అవుతున్నది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వర్ రావు ఇన్‌చార్జిగా ఉన్న కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు యూరియా కొరత అనేదే ఉంది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను ఒప్పించి ఉమ్మడిజిల్లాకు సరిపోయే రీతిలో యూరియాను తెప్పించడంలో జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. మంత్రులు జిల్లాను వదిలి హైదరాబాద్ హోటల్‌లో మీటింగ్‌లు. సకాలంలో అందకపోతే పంటలు దెబ్బతిని, రైతులు నష్టపోయే ప్రమాదం కనిపిస్తున్నది. నిజానికి నెలరోజులుగా రైతులు అల్లాడుతున్నా.. ఇన్‌చార్జి మంత్రి గానీ, జిల్లా మంత్రులు గానీ కొరత తీరుస్తామని స్పష్టమైన ప్రకటన చేసిన దాఖలాలు లేవు యూరియా లేనిది అడిగితే కేంద్రం ప్రభుత్వం ఇవ్వడం లేదని మంత్రుల సమాధానం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా నిద్రాహారాలు మాని పడిగాపులు గాస్తున్నారు. నెల రోజులుగా సాగు పనులు వదిలి, కోడికూయక ముందే సహకార సంఘాల వద్దకు చేరుకొని క్యూ కడుతున్నారు. అయినా దొరక్కా తీవ్ర నిరా శతో వెనుదిరుగుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సమైక్య రాష్ట్రంలో మాదిరిగానే చెప్పులను లైన్‌లో పెట్టి గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. చుక్క తెగి పడినట్టు ఎప్పుడో ఒకసారి.. ఆయా ప్రాథమిక సహకారం సంఘాలకు యూరియా లోడ్ వస్తే అక్కడ కిక్కడే అయిపోతున్నది. ఉమ్మడి జిల్లాలో యూరియా కొరత తీర్చడా నికి తీసుకున్న చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## సామాన్య మధ్యతరగతి ప్రజలకు, రైతులకు మోదీ దసరా, దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు

**ఇకనుంచి జీఎస్టీలో రెండే స్లాబ్లులు 5శాతం, 18 శాతం**
**సామాన్యుల జీవన ప్రమాణాలపై మోదీ ముందు చూపు**
**ప్రధాని నరేంద్ర మోదీ చిత్రానికి పాలాభిషేకం చేసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 6 (నినాదం) :** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత ప్రభుత్వం జీఎస్టీ పన్నులపై భారీగా తగ్గింపు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్లో భారత ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి రైతులకు ఊరట కలిగించే విధంగా పన్ను సంస్కరణలపై కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం దసరా, దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసి ఉపసమనం కలిగించడం శుభసూచకమని హర్షం వ్యక్తం చేశారు. గతంలో జీఎస్టీ పన్ను విధానంలో నాలుగు స్లాబ్లు ఉండేవి, కానీ ఇప్పుడు నాలుగు స్లాబ్ లను కుదించి 2 స్లాబ్స్ గా మార్చి 5% మరియు 18 % పన్ను విధానాన్ని తీసుకువచ్చారు. ఈ నెల 21 నుంచి కొత్త స్లాబ్ విధానాలు అమలులోకి వస్తాయని తెలియజేశారు. నిత్యావసరాలు హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్ ఫేస్ట్, టూత్ బ్రష్, తదితర వస్తువులపై 5 శాతం పన్ను తగ్గించారు. ఫుడ్ ఐటమ్స్ వెన్న, నెయ్యి, పరోటా, బెకరీ ఉత్పత్తులు, సాలాడ్స్, ఇతర ఫుడ్ ఐటమ్స్ పై 5 శాతం పన్ను తగ్గించారు. ఆరోగ్యానికి సంబంధించి ఆరోగ్య భీమా, వ్యక్తిగత భీమా, జీవితా భీమా పాలసీలు 0% పన్ను తగ్గించారు. వ్యవసాయ రంగ పరికరాలు ట్రాక్టర్లు , బయో పెస్టిసైడ్స్, డ్రిప్ పైపులు, స్పింకర్లు, జీఎస్టీ 5% తగ్గింపు చేశారని తెలిపారు. ఎలక్ట్రానిక్, టీవీలు, లాప్ టాప్స్ పై 5 % శాతం పన్ను తగ్గించారని చెప్పారు. ఇలా అన్ని వస్తువులు, తినుబండారాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ఇకా నుంచి 5 %శాతం, 18 %. శాతం పన్నులు మాత్రమే ఉంటాయని దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సితారమన్ అన్ని వర్గాల ప్రజలకు దసరా దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు భోనంజా అందించారని హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు మేలు చేసి, వారి జీవన ప్రమాణాలో మార్పులు తీసుకువచ్చి, అభివృద్ధి పథంలో నడపటమే భారత ప్రధానమంత్రి మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి మోదీ గారి నినాదం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి, మన దేశ వ్యాపారస్తులకు బాసటగా నిలువలని వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వెల్పుల నాగార్జున్, బోడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్లెపల్లి లక్ష్మయ్య,అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, సీనియర్ నాయకులు బొనగిరి రవి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవత్ శారద, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్, నాయకులు చిలుపూరి రాజేష్, కోయ్యడ రాంచంద్రం, సూగుర్తి నాగేశ్వర్ చారీ, తదితరులు పాల్గొన్నారు.

## రావూస్ కళాశాల విద్యార్థులను సన్మానించిన డిఐఈఓ



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని రావూస్ జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను డిఐఈఓ ఎర్రం అంజయ్య శాలువాలతో సన్మానించి అభినందించారు. శనివారం రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల (ప్రెషర్స్) డే వేడుకలను ఎంబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎర్రం అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం డిఐఈఓ ఎర్రం అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ఈ. రాంకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకొని మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉత్తమ మార్కులు సాధించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటే కళాశాలతో పాటు మీ తల్లిదండ్రులకు కూడా మంచి పేరు వస్తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు ఏ. శ్రీనివాస్, కే. శ్రీనివాసులు పి. అమరేందర్ రెడ్డి, బి. రమేష్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులు డిఐఈఓ ఎర్రం అంజయ్య ను శాలువాలతో సన్మానించారు.

## అంగరంగ వైభవంగా ఆర్ఎస్ ప్లాజా గణేష్ శోభాయాత్ర

**గంగమ్మ ఒడికి పార్వతీ తనయుడు**

**భక్తజన సందోహం మధ్య నిమజ్జన వేడుకలు**



**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 06(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ యొక్క తొమ్మిది నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు వేలం పాట కైవసం చేసుకున్న భక్తులు 25 కేజీల గణేష్ ని యొక్క లడ్డు పులిచింతల కరుణాకర్ రెడ్డి 60,116/- రూపాయలకు కైవసం చేసుకున్నారు.రెండవ లడ్డు రావుల సుమంత్ రెడ్డి శివలింగం ఆకారం గణేష్ నీ యొక్క లడ్డు 50,116/- రూ, గణేష్ యొక్క అరచేతిలోని మినీ లడ్డు తొమ్మిది నవరాత్రులు పూజలందుకున్న మినీ లడ్డు లక్కీ డ్రా 51/- రూ తో 166 మంది పేర్లతో లక్కీ డ్రా తీయగా గంధసిరి సునీత రమేష్ దంపతులు లక్కీ డ్రా లడ్డుని కైవసం చేసుకున్నారు.గణేష్ ని యొక్క ఉండి పాట మునిపాల శ్రీదేవి 17,116/- రూ కైవసం చేసుకున్నారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలు అశేష భక్తజన సందోహం మధ్య శనివారం రాత్రి వరకు జరిగాయి.గణేష్ మార్గ్ గుండా నిమజ్జన ఊరేగింపు మరిపెడ బంగ్లా ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ( రత్న స్కూల్ సందులో ) తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు కన్నులపండువగా సాగిన శోభాయాత్ర అనంతరం స్థానిక మరుకల పెద్ద చెరువు లో వినాయక ప్రతిమలను భక్తులు కమిటీ సభ్యులు నిమజ్జనం చేశారు.దారి పొడవునా అడుగుల భజనలు, భక్తి పాటలు, కోలాటాలు,డప్పు మేళాలతో యువకులు రంగులను చల్లుకుంటూ అత్యంత శోభాయమానంగా వేడుకలు కొనసాగాయి.నిమజ్జనం వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి వేడుకలను తిలకించారు. ప్రత్యేక నిమజ్జన అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. మరిపెడ మండలం కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడిని కొలువుదీరిన నాటి నుండి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు రేసు సత్తిరెడ్డి సునీత, మల్లారెడ్డి ఝాన్సీ,బండి వేణు కుమారుడు బండి అరుణ్, రాజశేఖర్ రావు,ఆకాష్ ,వీసారపు శ్రీపాల్ రెడ్డి, కృష్ణ, బద్రి,కరుణాకర్ రెడ్డి, ఉపేందర్, నరసింహారెడ్డి, దోగుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మరో 20 ఏళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది..!

**-20 నెలల్లో రూ.1759 కోట్ల అభివృద్ధి**

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం) :** మరో 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో, మండలాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ ఒకే నినాదంతో జై కాంగ్రెస్ అంటూ పనిచేయాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో వనపర్తి నియోజకవర్గం విద్యా, వైద్య, వ్యవసాయపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతోందన్నారు. వనపర్తికి టాప్ టెన్ లో నిలబెడతామని ఆయన అన్నారు. వనపర్తి నియోజకవర్గానికి 6 కొత్త సింగిల్ విండోలు, 2 కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులు, రాబోతున్నాయని, ఈ సందర్భంగా కొంత మందికి రాజకీయపరమైన పదవులు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. విద్యాపరంగా త్వరలోనే వనపర్తికి కేంద్రీయ విద్యాలయం, నవోదయ, వెటర్నరీ కళాశాల, అనుసంధానంగా వెటర్నరీ ఆసుపత్రులు, స్పోర్ట్స్ స్కూల్, టర్ఫ్ హాకీ మైదానం, స్విమ్మింగ్ పూల్, అనుసంధానంగా జిమ్ము, పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, హంప్ ప్రాజెక్టు ద్వారా రహదారుల బలోపేతం చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు వనపర్తి నియోజకవర్గంలో రూ.1759 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత పదేళ్ల పాలనలో కేవలం జీవోలకే పరిమితమయ్యారని కానీ నిధులు మంజూరు చేయలేదన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని సూచించారు. వనపర్తి నియోజక వర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, తాను ఎక్కడ మాట తప్పే ప్రసక్తే ఉండదని అన్నారు.నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ఓ సోషల్ మీడియా వారియర్ గా పని చేయాలని, మనం చేసే చిన్న పనైనా ప్రజలకు తెలిసేలా చూడాలన్న బాధ్యత మన అందరి పైన ఉందని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, నాయకులు సత్యశీలారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ శంకర్ ఝా మృతి ఉద్యమాలకు తీరని లోటు



**నర్సంపేట, సెప్టెంబర్ 6(నినాదం)** యంసిపిఐ(యు) మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు,ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్ధాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేత విజయ్ శంకర్ ఝా చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా శనివారం నివాళి అర్పించారు.అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ విజయ్ శంకర్ ఝ కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడన్నారు. ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య, పెట్టుబడిదారీ, పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా, కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనే ఆయనకు ఇచ్చే ఘననివాళి అని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న, వంగల రాగసుధ, పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు,నాగెల్లి కొమురయ్య,కనకం సంధ్య, జిల్లా నాయకులు మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్,ముక్కెర రామస్వామి,కొత్తకొండ రాజమౌళి,కేశెట్టి సదానందం, ఐతమ్ నాగేష్, మాలోత్ మల్లికార్జున్, ప్రభాకర్, ఓదేలు,దాసు కుమారస్వామి, నరసయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్ గీత భాస్కర్



**నర్సంపేట, సెప్టెంబర్ 6(నినాదం):** నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గీత భాస్కర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సొంత పార్టీ బిఆర్ఎస్ లో శనివారం చేరారు. భాస్కర్ తో పాటు పూజారి సాంబయ్య బిఆర్ఎస్ లో చేరగా వీరికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కండువాలుకప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘం సూరయ్య , సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ , మాజీ పాక్స్ చైర్మన్ మారం రాము,సూరపల్లి గ్రామ ఇంచార్జి కారింగుల సురేష్ గౌడ్,సీనియర్ నాయకులు ధోనికాల సారంగపని, గుంటుక సోమయ్య, నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గాదె భద్రయ్య, అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, గడ్డం సురేష్, దొమ్మటి పురుషోత్తం, రాజశేఖర్,బి ఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి చెరుకు లెనిన్ పాలుగోన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులకు, సంక్షేమ పథకాలకు ఆకర్షించి వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన15 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇన్చార్జ్ మంద సత్యశీలారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నామని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో అందరితో కలిసి పనిచేయాలని ఇష్టంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వేణు, చెన్నకేశవులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం



**నల్లబెల్లి సెప్టెంబర్ 6(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నాగరాజు పల్లె పంతులు పల్లి గ్రామంలో ఆసం చంద్రమౌళి, గోనె శ్రీదేవి మాజీ సర్పంచ్లు ఇద్దరి ఆధ్వర్యంలో పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురు పూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ పంతులుపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క కృషిని అంకిత భావాన్ని అభినందించారు విద్యార్థులు లేక మూతబడి పోయే ప్రమాదస్థితిలో ఉన్న పాఠశాలను ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి గ్రామస్తులను ఒప్పించి ప్రైవేట్ స్కూళ్లకి వెళ్లే విద్యార్థులను కూడా తమ పాఠశాలకు రప్పించుకుని విద్యార్థులు విద్యా బోధనలు నేర్పడం అభినందనీయమని పేర్కొన్నారు. ముందు ముందు ఇంకా ఎక్కువ కృషిచేసి మండలంలోని పలు పాఠశాలలకు ఆదర్శవంతంగా తయారు చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి ఉపాధ్యాయుడు కూనమల్ల రాజన్ బాబు మామిండ్ల వీరయ్య పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అమ్మోజు రాము పూలమాలలు శాలువాలతో సత్కరించారు.

### సునార్ సంఘం ఆధ్వర్యంలో

# నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు





**దోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 06 (నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ గోల్డ్ బజార్ సునార్ సంఘం ఆధ్వ ర్యంలో కొలువుదీరిన గణనాథుడు నవరాత్రులు పూజలు అందుకున్నారు. విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించగా గోగునాద్ సంతోష దౌలత్ రామ్ దంపతులు 30616 ( 30 వేల 616 రూపా యల) అక్షరాల లడ్డు వేలం పాటలో దక్కించు కున్నారు.విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడి మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న వేలంలో హుండీ ను మాలి అన్నమ్మ ప్రతాప్ సింగ్ దంపతులు 8116/- అక్షరాల (ఎనిమిది వేల నూట పదహారు రూపాయలు) వేలం పాటలో దక్కించుకున్నారు. మరో లడ్డును టేకుమట్ల వీరభద్రం స్వాతి దంపతులు 7616/- రూపాయలతో వేలం పాటలో లడ్డూను అందుకున్నారు.గణనాథుని విగ్రహ దాత మాలి దేవి రాంసింగ్ కమిటీ సభ్యులకు అందజే శారు.ప్రతి సంవత్సరం లాగానే గణనాథుని గంగమ్మ తల్లి ఒడికి చేర్చడానికి సంఘం పెద్ద లు,మహిళలు, యువకులు డీజె చప్పులతో,డప్పు డోలు వాయిద్యాలతో మళ్లీ రావయ్య గణపయ్య అంటూ గంగమ్మ తల్లి ఒడికి చేర్చారు.తొమ్మిది రోజులు ఘనంగా కొలుచుకున్న భక్తులకు సిరిసంపదలు,ఆయు ఆరోగ్యాలతో, కుటుం బంలో బాగుండేలా దీ వి ం చా ల ని కోరుకున్నారు.ఈ కా ర్యక్రమంలో మాలి బాలాజీ,మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్, గోగునాథ్ దౌలత్ రామ్,మునావర్ నాగేశ్వరరావు, మాలి చరణ్ సింగ్,గోగునాథ్ గోపి, మాండన్ కరణ్ సింగ్,మౌర్య పరమేష్, మునావర్ అనిల్, తున గర్ గోపి, తునగర్ సైదులు, తున గర్ తులసి,మాలి గణేష్,మౌర్య రాజా, దాసరోజ్ రమేష్, గోగునాథ్ రాజు, తున గర్ విజయ్,తునగర్ కళ్యాణ్, మాలి విజయ్, మౌర్య యాకుబ్, మౌర్య సందీప్,తునగర్ సాయి తేజ, తునగర్ జశ్వంత్, మునావర్ రవి, మౌర్య చిన్న,ఆడా నియా అశోక్, మాండన్ మహేందర్, మునావర్ శేషు సింగ్, గోగునాథ్ అరవింద్, మౌర్య స్వామి, పప్పు సింగ్, మీరా సాబ్, నాగేష్, వినోద మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...


## బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సత్కారం



**మల్హర్ సెప్టెంబర్ 06(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్ర తాడిచెర్ల తహసిల్దార్ కార్యాలయం నుండి (జిపిఓ) గ్రామ పాలనాధికారులను నియమిస్తున్న క్రమంలో మండల తహశీల్దార్ కార్యాలయం నుంచి ముగ్గురు జూనియర్ అసి స్టెంట్లు, ఇద్దరు రికార్డ్ అసిస్టెంట్ శనివారం జిపిఓలుగా బదిలీపై వెళుతున్న సందర్భంగ తహశీల్దార్, రవికుమార్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## విద్యార్థుల భవిష్యత్ టీచర్ల బాధ్యతే

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో గురు పూజోత్సవ వేడుకలకు ఆయన పాల్గొని డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులదేనని, గురువుకు మించిన దైవం ఈ లోకంలో లేదన్నారు. విద్యా బోధనలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులను విదేశాలకు పంపి ఆధునిక విద్యా విధానాలపై అధ్యయనం చేయించి అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 11 వేల ఉపాధ్యాయుల నియామకాలు, పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వాహనాలు ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించారు. సర్కారు పాఠశాలల్లో సీటు కావాలనే పరిస్థితి రావడం లక్ష్యమని, అందుకోసం మౌలిక సదుపాయాల కల్పనకు సీఎస్ఆర్, సిడిపి, మినరల్ డెవలప్మెంట్ నిధులు వినియోగిస్తామని తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. డీఈఓ రాజేందర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# ముందస్తు చర్యలు

## -కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం)** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జ్వరాలతో వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని, ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తే రక్త నమినాను ఎలిజా పరీక్షకు పోయించాలని వైద్యులను ఆదేశించారు.ప్రాథమిక స్థాయి లోనే రోగాన్ని గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించవచ్చని, జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, కే.జి.బి.వి లు, అన్ని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి రోజు కొన్ని పాఠశాలల చొప్పున అందరికీ ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేదా మరేదైనా సమస్యలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం, గర్భిణీలకు సమయానుసారం పరీక్షలు చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## హత్య కేసులో ఆరుగురి నిందితుల అరెస్ట్

**- డీఎస్పీ సంపత్‌రావు వెల్లడి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 04న నమోదైన కిడ్నాప్ కేసులో, కిడ్నాప్‌కు గురైన ఎండి బాసిత్ అనే వ్యక్తిని పాత కక్షలు మనసులో పెట్టుకొని ఆరుగురు వ్యక్తులు కలిసి హతమార్చినట్లు డిఎస్పి సంపత్ రావు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లికి చెందిన రాదపాక భాస్కర్ అలియాస్ బబ్లు, బుస్స ప్రశాంత్ అలియాస్ సోను, గాజుల కుషాల్, పందిల్ల శ్రవణ్ అలియాస్ పవన్, బరిగల ప్రణయ్, చొప్పరి నవీన్ లు కలిసి మృతుడు ఎండి బాసిత్‌ను కారులో తీసుకొని మేడారం శివారులో గల అటవి ప్రాంతానికి తీసుకువెళ్లి. అక్కడ కత్తితో పొడిచి చంపి, ఆ తర్వాత మృతదేహంపై పెట్రోల్ పోసి అంటించారని ఆయన తెలిపారు. ఈ నేరంలో పాల్గొన్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ డి నరేష్ కుమార్ , ఎస్ఐ సాంబమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నరేంద్రాచారి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కటకం నరేంద్రా చారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం, సన్మానం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన కటకం నరేంద్ర చారికి అవార్డును అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణాచారి, ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శ్రీనివాసులు తోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసులు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన యువకులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. శనివారం తెల్లవారుజామున వనపర్తి పట్టణంలోని రాయగడ్డలో వీర హనుమాన్ యూత్ యువకులు డిజె సౌండ్ పెట్టి అక్కడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పట్టణ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అక్కడికి వెళ్లారు. యూత్ కు చెందిన యువకులు మొగిలి మణిశంకర్, శివకృష్ణ, సింగనమోని రాజేష్ లు ఎస్సైతో గొడవ పెట్టుకున్నారు. ప్రభుత్వ ఇన్నోవా వాహనానికి అడ్డంగా పడుకొని విధులకు ఆటంకం పరిచారని ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ వాహనం వెనుక వైపు ఉన్న అద్దాలను పలగొట్టారని వివరించారు. విధులకు ఆటంకపరిచి ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన విషయంలో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు

# లంబాడీల శాంతి ర్యాలీనీ విజయవంతం చేయండి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్ధ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్ అగ్రహం వ్యక్తం చేశారు. లంబాడిలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాం తిని రగలిస్తున్నారని, రాజ్యాంగ బద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొల గించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదని. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదని పేర్కొన్నారు. కోయ గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధత లేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్‌ను కోయ గోండు రాజకీయ నాయకులు వదిలేశారని జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు. కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధ మేనని వివరించారు. వీరన్న నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కులాల సామాజిక హోదా ఒకే రకంగా లేదని. కొన్ని బీసీ కులాలు కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీలు గాను మరికొన్ని రాష్ట్రాల్లో ఓసీ లుగా ఉన్నారన్నారు. అదేవిధంగా గిరి జన తెగలు సైతం అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా లేరని, కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీ లోను ఎస్సీ, బీసీ లోను వారి ప్రాంత సామాజిక సంస్కృతిక హోదాను బట్టి కొనసాగుతున్నారు తెలిపారు. దేశం మొత్తం స్వాతంత్ర పూర్వం బ్రిటిష్ పాల నలో ఉంటే, తెలంగాణ మాత్రం నిజాం పాలనలో ఉందన్నారు. స్వతంత్రం సిద్ధించే నాటికి తెలంగాణ నిజాం పాలనలోనే సంస్థానంగా ఉందని, రాజ్యాంగం అమల్లోకి వచ్చే నాటికి తెలంగాణలో ఉన్న కోట్లాది మంది ప్రజల సామాజిక హోదాపై కేంద్ర ప్రభుత్వం వద్ద గానీ, తెలంగాణ ప్రభుత్వం వద్ద గానీ స్పష్టమైన సమాచారం లేదు కను కనే లంబాడీలు ఎస్టీ జాబితాలోకి చేర్చ డంలో జాప్యం జరిగిందన్నారు. రాజ్యాంగ సూత్రాలను అనగా ఆర్టికల్ 342 అనుసరించి మాత్రమే లంబాడీలు ఎస్టీ జాబితాలో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చేర్చాయని, అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలు వేసి నిర్ధారించిన తర్వాతనే పార్లమెంట్ బిల్లు అమెండ్మెంట్ ద్వారా లంబాడీలకు ఎస్టీ హోదా దక్కిందని వివరించారు. లంబాడీల ఎస్టి హోదాను క చ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి అత్యధికంగా తరలివచ్చి 9న జరిగే శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లంబాడి జా యింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త బానోత్ సేవ నాయక అధ్యక్షతన తెలంగాణ సింగరేణి ఉద్యో గుల సంఘం భవనంలో జరిగింది. ఈ సమావేశానికి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ సమన్వయకర్త అజ్మీర పూల్ సింగ్ నాయక్, పి వి నాయక్, వీరన్న నాయక్, వెంకట్, శ్రీనివాస్ నాయక్ మాలోత్, అజ్మీరా సమ్మయ్య ,హాట్కర్ అక్కిరాం నాయక్, నవరాం నాయక్ భూక్యా సురేష్ రాజేందర్ భానోత్ కిషన్ గుగులోత్ సంతోష్ లావుడియా హరిభూషణ్ పాల్గొన్నారు.

## ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్
# సకాలంలో తయారు చేయాలి

-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

-మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 06 (నినాదం):**
ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఇసుక లభ్యత సంబంధించి జిల్లా సర్వే నివేదికను రెవెన్యూ శాఖ,మైన్స్ అండ్ జియాలజి, టి.జి.ఎం.డి.సి,గ్రౌండ్ వాటర్,అటవీశాఖ,నీటిపారుదల శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి అక్టోబర్ 1 నాటికి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వే రిపోర్ట్ ఆధారంగా లీజులు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభిస్తాయని, నిబంధనల ప్రకారం సర్వే రిపోర్ట్ కట్టుదిట్టంగా తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి శాఖ తమకు సంబంధించిన నివేదికలను సెప్టెంబర్ 15 లోపు అందజేయాలని తద్వారా తుది నివేదిక అక్టోబర్ 1 నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఏడి మైన్స్ శ్రీనివాస్,లావణ్య,శివయ్య, శ్రీనివాస్,బావ్ సింగ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని సెప్టెంబర్ 6(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని మండలం గద్దలపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి ఓదమ్మ అనారోగ్యంతో బాధపడు తుండగా వైద్య చికిత్సకు సంబంధించి లక్ష రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. తోటపల్లి ఓదమ్మ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందు తున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలు పగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి లక్ష రూపాయల మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్ప త్రి సహాయకులు శనివారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరా బాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఎసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మీలాద్ ఊన్ నబి సందర్బంగా పండ్ల పంపిణీ

-హాజరైన సీఐ సుబ్బారెడ్డి, ఓదెల డైరెక్టర్ యమునా హరికృష్ణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06 (నినాదం):**
ఆదర్శప్రాయమైన సేవా కార్య క్రమాల్లో ముస్లిం సోదరులు ముందుం టారని సుల్తానా బాద్ సిఐ సుబ్బారెడ్డి, ఓదెల దేవస్థాన డైరెక్టర్ సామల యము న హరికృష్ణ అన్నారు. సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని అలంగీర్ మజీద్ కమిటీఅధ్యక్షుడు యూ సుఫ్ అలీ బేగ్ పుచ్చు ఆధ్వర్యంలో అన్నదాన కా ర్యక్రమం నిర్వహించి, ఓదెల దేవాలయ డైరెక్టర్ సామల యమున హరికృష్ణ లను ఘనంగా శాలు వాతో సన్మానించారు. ముందుగా స్థానిక ప్రభు త్వాసుపత్రిలో రోగులకు ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ రమాదేవి, సిఐ సుబ్బారెడ్డి తో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు పుచ్చు, నాయకులు అబ్దుల్ గోరే, ఎం డి వసీం, ఆసిఫ్, ఎండి బాబర్, నయీం, సాజిద్, మేరాజ్, ఆర్థిక, సల్మాన్ తో పాటు యువకులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు

శాఖ మంత్రితో ఫోన్ మాట్లాడిన ఎమ్మెల్యే

పిఏసిఎస్ ల ద్వారా రైతులందరికీ యూరియా అందిస్తాం

పక్కా ప్రణాళికతో పంపిణీకి కృషి చేయాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 06 (నినాదం) :** జిల్లాలోని పెద్దపల్లి నియోజకవర్గం లో మరియు జిల్లాలోని రైతులకు సరిపడా యూరియా సక్ర మంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి క్యాంపు కార్యా లయంలో వ్యవసాయ శాఖ అధికా రులతో ఎమ్మెల్యే విజయర మణా రావు శనివారం సమీక్షా సమా వేశం నిర్వహిం చారు. జిల్లాలో, పెద్దపల్లి నియోజక వర్గంలో రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వ ల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కు వగా లేకుండా నియంత్రించామని తెలి పారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచింది పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనం తరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు. పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# మిమిక్రీ రాజ్‌కుమార్ ఘన సన్మానం




**మంథని సెప్టెంబర్ 6 (నినాదం న్యూస్):**
మంథని ప్రభుత్వ బాలల జూనియర్ కళాశాలలో పౌర శాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న సుంకనపల్లి రాజ్ కుమార్‌ను శుక్రవారం హైదరాబాదులో ఘనంగా సన్మానించారు. రాజ్‌కుమార్ మిమిక్రి కళాకారుడిగా,సినీ టీవి నటుడిగా తెలుగు సినిమా పరిశ్రమలో కృషి చేశారు. రాజ్ కుమార్ కళారంగానికి చేసిన సేవల కు గాను ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఘన సన్మానం పొందారు. మిమిక్రి కళా నైపుణ్యం పై లోతైన పరిశోధన గ్రంధం "ధ్వన్యనుకరణ శాస్త్రం" రచించి తన గురువు డా.నేరేళ్ల వేణుమాధవ్ కి కాకతీయ విశ్వ విద్యాలయంలో అంకితం ఇచ్చారు. ఆకాశవాణి వరంగల్ రేడియోలో క్యాజువల్ కాంపియర్ గా పని చేస్తూ,1993 నుంచి 2006 వరకు "సావటి ముచ్చట్లు" ద్వారా 'రాజయ్య మామ'గా గుర్తింపు పొందారు.దూరదర్శన్,ఈటీవి పలు టీవిలలో "నవ్వుల రకాలు" ప్రదర్శనలు ఇచ్చారు.కాకతీయ విశ్వ విద్యాలయం దూరవిద్యలో విద్యార్థులకు 'మిమిక్రి' కోర్స్ ఆంగ్లంలో "ద సైన్స్ ఆఫ్ మిమిక్రి" పుస్తకాన్ని తెలుగు నుంచి ఆంగ్లంలోకి అనువాదం చేశారు.అప్పటి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా ఆ గ్రంధాన్ని ఆవిష్కరించారు.

**చలన చిత్రాల వేషాలు**
కీ.శే.జంధ్యాల దర్శకత్వంలో "విచిత్రం" సినిమాలో ఎం.ఎస్.నారాయణ మిమిక్రి వేషం చేశారు. ముప్పాలనేని శివ దర్శకత్వంలో "అమ్మాయి కోసం" సినిమాలో బస్ కండక్టర్ వేషం పోషించారు.2007లో మైసూర్ పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి జీవిత చరిత్ర ను తన కళ్ళముందు ప్రదర్శన చేసినందుకు లక్ష రూపాయాల రివార్డును అందించి సన్మానించారు.ఉత్తమ మిమిక్రి కళాకారుడిగా గుర్తించి 51,1116 రూపాయాలు తెలంగాణ ప్రభుత్వం తరపున 2015లో రివార్డును పొందారు.తెలంగాణ రచయితల సంఘం జగిత్యాల వారి చేత "హాస్య కళావాచస్పతి' అవార్డును అందుకున్నారు.రాజ్ కుమార్ ఈ ప్రాంతంలో పనిచేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 6( నినాదం):**
విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం కొమురం భీం కాంప్లెక్స్ లోని పి ఎం ఆర్ సి హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడంలో ఉపాధ్యాయుల సహకారం ఎంతో కీలకమైనదని అన్నారు. ఏ రంగంలోనైనా రాణించడానికి గురువు అవసరమని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, బదిలీలు, పదోన్నతులు, కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. విద్యార్థుల జీవితానికి దృఢమైన పునాది వేసి భవిష్యత్తులో సమాజం గౌరవించే స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని అన్నారు. ఉపాధ్యాయులు వారి గురుతర బాధ్యతను నిర్వర్తించి దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు. ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తరగతి గది దేశ భవిష్యత్తు నిర్మాణంలో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని, తరగతి గది జ్ఞానాన్ని అందించే కర్మాగారం అని అన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఉమ్మడి జిల్లాల ఆశ్రమ పాఠశాలలలో ఉత్తమ సేవలు అందించిన 64 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గిరిజన సంక్షేమ శాఖల ఉపసంచాలకులు అంబాజీ, రమాదేవి, జనార్ధన్, ఆర్. సి. ఓ. అగస్టీన్, పి వి టి జి ఎ. పి. ఓ. మెస్రం మనోహర్, ఉమ్మడి జిల్లాల సంక్షేమ శాఖల అధికారులు, క్రీడా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం

సిఐ,ఎస్ఐ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 05(నినాదం):**
సుల్తానాబాద్ పట్టణం తోపా టు మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం శుక్రవా రం అంగరంగ వైభవంగా నిర్వహించారు.9 రోజులపాటు ప్రజల భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న శ్రీ వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్లా యి. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో ఊరేగుతూ డీజే పాటలతో, డప్పు చప్పుళ్లతో, మహిళల కోలాటాల మధ్య వినాయకుడి విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువకులు సంతోషాలతో డాన్సులు చేస్తూ నిమజ్జనానికి తరలి వెళ్లాయి.ఎలాంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వ ర్యంలో అదనంగా 20 మంది పోలీసులు, 20 మంది వా లంటీర్లతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, క్రేన్ సహా యం తో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.

## చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 06 (నినాదం):**
జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసి, క్రీడాకారులు ఆటల వలన ఉన్నత స్థాయికి చేరుకుంటారని, చదువుతో పాటు ఆటల లో ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యమని వివరించారు. క్రీడాకారులు ఎ.సింధు 100 మీ, 200 మీ రన్నింగ్ లో బంగారు పతకం, బి.అక్షిత 400 మీ బంగారు పతకం, కె.శ్రీనాథ్ 200మీ బంగారు పతకం, ఎ.లాస్యప్రియ షార్ట్ పుట్ లో కాంస్య పతకం, వరసిద్దు షార్ట్ పుట్ లో కాంస్య పతకం గెలుపొందారు. క్రీడాకారులు ఈ నెల జరిగే 9,10,11 వ తేదీలలో జోనల్ స్థాయిలో క్రీడలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల మరియు పాఠశాల సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

# పట్టణాల్లో పాలన సమర్థవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 06 (నినాదం)
పట్టణాలలో పాలన సమర్థవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శనివారం మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పని తీరుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో రోడ్లపై పశువులు ఉండకుండా గోశాలలకు తరలించాలని, కోతుల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ చీకటి ప్రదేశం ఉండకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పట్టణాలలో నివసించే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నీటి సరఫరా చేయాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణలో భాగంగా రోడ్లపై ఎలాంటి చెత్త లేకుండా చూడాలని,వీధి కుక్కలు పందులను ఊరికి దూరంగా తరలించాలని అన్నారు.పట్టణ ప్రణాళిక విభాగంలో భాగంగా ఎటువంటి ఆక్ర మణలు రోడ్లపై లేకుండా చూడాలని,అనుమతి లేని నిర్మాణాలను వెంటనే తొలగించుటకు చర్య లు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటి పన్ను ఆస్తి పన్ను డెడ్లైన్ ప్రకారం 100శాతం వసూలు చేయాలని,పట్టణాల్లోని మురికి కాలు వలు,నాళాలలో సిల్టును పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో టి.యూ. ఎఫ్.ఐ.డి. సి, అమృత్ 2.0 క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు మంథని వెంకన్న, సుల్తానాబాద్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువు... కరువు

యూరియా కోసం రైతుల కష్టాలు

రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా...?



**సుల్తానాబాద్, సెప్టెంబర్06(నినాదం):**
యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్ర భుత్వానికి కనిపించడం లేదని రైతులు ప్రశ్నిస్తు న్నారు.రోజు రోజుకి రైతులకి యూరియా కష్టాలు ఇప్పట్లో తీరేలా కనబడటం లేదు.ప్రభుత్వం ఒకవైపు యూరియా నిలువలు ఉన్నాయని చెప్పినప్ప టికీ క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు కరువు ఏర్ప డే దుస్థితి నెలకొంది. గత 15 రోజులుగా యూరి యా రాకపోవడంతో శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం గో దాముల వద్ద రైతులు, మహిళా రైతులు ఆందోళ న చేపట్టారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై శ్రా వణ్ కుమార్ చేరుకొని రైతులను శాంతింపజేసి, అధికారులచే ఎకరానికి రెండు బస్తాల చొప్పున 340 బస్తాలు పంపిణీ చేయించారు.ఈ సందర్భం గా రైతులు మాట్లాడుతూ,గత ప్రభుత్వం 10 ఏం డ్లుగా యూరియా సకాలంలో అందించారని, ఏ నాడు రైతులు ఇబ్బందులు పడ్డ రోజులు లేవని అన్నారు. నేడు రైతు ప్రభుత్వమని చెప్పుకుంటు న్న ప్రజా ప్రభుత్వం రైతులను అధోగతి పాలు చే స్తున్నారని,యూరియా సకాలంలో అందకపోవడం వల్ల పొలాలు ఎర్రబడుతున్నా యని, దిగుబడి త గ్గుతుందని రైతులు గగ్గోలు పెడుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. పంట చివరి దశలో సరిపడా ఎరువులు అందజేయాలని కోరారు. అధికారులు చొరవ తీసుకొని రైతులకు సరిపడా ఎరువులు అందజేసి ఆదుకోవాలని కోరారు.

## ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ

ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06(నినాదం):**
ఓటర్ల ముసాయిదా జాబితాఎంపీడీవో ,గ్రామ పం చాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిం దనిఎంపీడీవో దివ్యదర్శన్ రావుతెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం శనివారం ఎం పీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు సంబంధించిన ముసా యిదా ఓటర్ లిస్టు,పోలింగ్ స్టేషన్ల వివరాలు సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో పా టు గ్రామ పంచాయతీలలో ప్రదర్శించడం జరిగిం దని అన్నారు.ఈ ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రకా రము మండలంలో 1 జడ్పిటిసి, 13 ఎంపీటీసీ స్థా నాలు కలవని అన్నారు. ఈ ఎంపీటీసీ స్థానాల్లో పురుషులు 19227, స్త్రీలు 19973 మొత్తము 39, 200 మంది ఓటర్లు ఉన్నారని,74 పోలింగ్ స్టేషన్లో ఎంపీటీసీ వారిగా ఓటర్ల వివరాలు జతపరిచామ ని ఆయన అన్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మంథని టౌన్ సెప్టెంబర్ 06 (నినాదం):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు పేద ప్రజల నిత్యవసర, ఆటోమొబైల్ రంగంలోని వస్తువులపై గణనీయంగా జివిస్టి తగ్గించిన నేపథ్యంలో పెద్దపెల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ప్రతి సామాన్యుడికి నిత్యవసర వస్తువుల ధరలు భారంగా మారకుండా జివిస్టిని తగ్గించి మధ్యతరగతి ప్రజానీకానికి చేరువయ్యేలాగా నిత్యవసర వస్తువులపై 12 శాతం ఉన్న జీఎస్టీ ని 5 శాతం, ఆటోమొబైల్ రంగంలో 28 శాతం ఉన్న జీఎస్టీ ని 18 శాతం తీసుకు రావడం హర్షించదగ్గ విషయ మని అన్నారు. అదేవిధంగా ప్రతి భారతీయుడు హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేస్తూ వీటిపై ఉన్న జీఎస్టీ ని పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకర మైన విషయ మని వారు తెలిపారు. పేద ప్రజల పై వివిధ టాక్స్ ల పేర్లతో ప్రజలను పట్టిపీడిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోనరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు నిత్యవసర వస్తువులను చవుకగా అందించే విధం గా చర్యలు తీసుకోవాలని అన్నారు. భారతదేశం సర్వసత్తాక దేశం అని పుష్కలమైన సహజ వనరులు, ఆర్థిక వనరులు, మానవ వనరులు కలిగిన దేశమని ఈ దేశం ఎవరికి తలవంచదని ఈ దేశంలో తయారైనటువంటి వస్తువుల పైన కక్షపూరితంగా పన్నులను విధిస్తూ తమ దారిలోకి తెచ్చుకోవాలని కుటిల బుద్ధిని ప్రదర్శిస్తున్న కొన్ని దేశాలకు ఈ జీఎస్టీ తగ్గింపు అనేది ఒక చెంపపెట్టు లాంటిదని వారు పేర్కొన్నారు. ఈ దేశం స్వచ్ఛమైన స్నేహం కోసం ఎంత దూరమైనా వెళ్తుందని కుటిల బుద్ధితో బెదిరింపులకు కుట్రలకు పాల్పడితే దానికి తగ్గ సమాధానం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్ర ప్రసాద్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజుశ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్,నారమల్ల కృష్ణ, బూడిద తిరుపతి, సామల అశోక్, ఎడ్ల సాగర్,బొల్లంపల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు రేపాక శంకర్, వేల్పుల సత్యం, ఈసంపల్లి కొమరయ్య, గుడ్ల గురువేష్, మియాపురం ప్రభాకర్, తాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం.. అంతా ప్రశాంతం


కోలాహలంగా మంత్రపురి గోదావరి

250 విగ్రహాల నిమజ్జనం



**మంథని సెప్టెంబరు 6(నినాదం):**
మంథని పట్టణంలో శుక్రవారం గణపతి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. వివిధ ఆకృతుల్లో కొలువైన గణనాథులను భారీ ఊరేగింపు చేపట్టి ఆనందోత్సాహాల మధ్య నిమజ్జనం నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా భక్తులు చేపట్టిన సంస్కృతిక కార్యక్రమాలు పట్టణవాసులను అలరించాయి. చిన్నారుల భరతనాట్యాలు మహిళల కోలాటాలు యువకుల నృత్యాలతో నిమజ్జనం జరిగింది. ఆర్డిఓ సురేష్ సీఐ రాజు గౌడ్ పర్యవేక్షణలో పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు. ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలమేరకు సింగరేణి ఆర్జీ 3 జియం సుధాకర్ రావు భారీ క్రేన్ ఏర్పాటు చేసారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకన్న ఏర్పాట్లను పరిశీలించగా, పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటుచేసిన సుమారు250 గణపతి విగ్రహాలకు నిమజ్జనం జరిగింది. నిర్వహణ కార్యక్రమంలో ఎస్సై రమేష్ ఆయా శాఖల సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా అనంత కోటి
# పద్మనాభ స్వామి వ్రత వేడుకలు





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 06(నినాదం):**
సుల్తానాబాద్ మండలం నీరు కుల్ల గ్రామంలోని శ్రీ రంగనా యక ఆలయంలో శ్రీ అనంత కోటి పద్మ నాభ స్వామి వ్రత వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. శనివారం వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 100 దంపతులు భక్తి శ్రద్ధలతో అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథ చార్యు లు, గోవర్ధనగిరి వే ణు మనోహరచార్యులు,గోవర్ధనగిరి శ్యామ్ సుంద రచారి వారి మంత్రోత్సవాలతో కోటి వత్తుల పద్మ నాభ స్వామి వ్రత వేడుకలు ఆచరించారు. ఈ సందర్భంగా శ్రీ అనంత చతుర్దశి కోటి పద్మనాభ స్వామి వ్రతం ఆచరించిన వారికి సకల శుభము లు చేకూర్చి, అష్టైశ్వర్యాలు లభించునని దంపతు లను అర్చకులు దీవించారు. అనంతరం సుల్తా నాబాద్ పట్టణానికి చెందిన భూమన్న ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. మాజీ సర్పంచ్ కోటగిరి విజేందర్ గౌడ్ తో పాటు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## సంకల్ప్ ప్రత్యేక కార్యక్రమంలో చట్టాలపై అవగాహన

**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 6(నినాదం):**
జిల్లా మహిళా సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 10 రోజుల పాటు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండలం బెండారలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా, సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో అణిచివేతకు గురవుతున్న వర్గాల లోని మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని అణిచివేతను అధిగమించేందుకు ముందుకు రావాలని తెలిపారు. రాజ్యాంగం చట్టాల ద్వారా కొన్ని ప్రత్యేక హక్కు లను కల్పించిందని, వరకట్న వేధిం పుల నిషేధ చట్టం, బాల్యవివాహాల నిషేధం, ఫోక్సో, మహిళల అక్రమ రవాణా, లింగ సమానత్వం, ప్రాథ మిక హక్కుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి రంగంలో మహిళలు రాణి స్తున్నారని, అంతరిక్షం వరకు వెళ్లే ఆత్మసైర్యం, ఓర్పు మహిళలకు సొం తమని అన్నారు. అక్షరాస్యత, పాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో రాణిస్తున్నారన్నారు.

# సామాజిక బాధ్యతకు సముచిత గౌరవం

**ఉత్తమ వ్యాపారవేత్తగా "ఆదిత్య" దేవేందర్ రెడ్డికి గుర్తింపు**
**కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు**
**ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ తో ప్రత్యేక గుర్తింపు**





**జమ్మికుంట, సెప్టెంబర్ 6 (నినాదం) :** ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది. రాజ్ న్యూస్ చైర్ పర్సన్ లక్ష్మీ రావు.. తెలంగాణ రాష్ట్ర పరిధిలో బిజినెస్ లో కీలకంగా రాణించిన 50 మంది బిజినెస్ మాన్స్ ని తమ సర్వే ద్వారా ఎంచుకొని అవార్డులు అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో జమ్మికుంట వాస్తవ్యులు, ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి ఉన్నారు. బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథులు దేవేందర్ రెడ్డి కి అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.




**మనీతో కాకుండా మానవత్వంతో వైద్యం అందించాలి.. ఆదిత్య ఆసుపత్రి మేనేజ్మెంట్ దేవేందర్ రెడ్డి..**

ఈ సందర్భంగా ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే రోగులకు మనీతో కాకుండా మానవత్వంతో వైద్యాన్ని అందించాలని వారికి ఉన్న రోగాన్ని డాక్టర్ అందించే సలహాతో సగం వ్యాధి నయం అవుతుందని తెలిపారు. రోగుల కు ఆస్పత్రి డాక్టర్లు సిబ్బంది ఇచ్చే మానసిక ధైర్యంతో పూర్తిగా కోలుకుంటారని ఆదిత్య ఆసుపత్రిలో మొదటి నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారి అభిమానాన్ని సంపాదించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో వైద్య వృత్తి కత్తి మీద సాము లాంటిదని అలాంటి పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించడం సంతోషంగా ఉందని, తమ మీద ఇంత అభిమానాన్ని చూపిస్తున్న జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంతాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు నిజంగా గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ అవార్డు తన బాధ్యతలను మరింతగా పెంచాయని, భవిష్యత్తులో మరింత సేవ చేస్తూ.. ఆదిత్య ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలను అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ అవార్డు కి కారణమైన మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా ఆస్పత్రి అభివృద్ధికి కారణమైన మా డాక్టర్ల బృందానికి సిబ్బందికి దేవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అత్యాధునిక పరికరాలతో చక్కటి వైద్యం అందించడం తమ ఆసుపత్రి ప్రత్యేకతని వెల్లడించారు. సమాజ సేవలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ.. ప్రజల ఆరోగ్య సంరక్షణ విషయమై పాటుపడుతున్న ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలు మరింత విస్తరించాలని, ఆస్పత్రి ఎండీ దేవేందర్ రెడ్డి కి మరిన్ని అవార్డులు వరించి రావాలని పలువురు ఆకాంక్షించారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**స్పీకర్ ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, సెప్టెంబర్ 6 (నినాదం) :** మహిళలు తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సీ మహిళకు ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సభాపతి మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత నిమిత్తం వివిధ రంగాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు కుట్టు మిషన్ లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ లు పంపిణీ అభినందనీయమన్నారు. కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలు తమ కుటుంభాలకు ఆర్థిక తోడ్పడుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. కుట్టు మిషన్ లో నైపుణ్య శిక్షణ పొందిన మహిళల ఆర్థిక అభివృద్ధికి వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. చదువుతోపాటు మహిళల్లో ఉపాధి కల్పనకు గాను ఉచిత నైపుణ్య శిక్షణలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంత యువతను కూడా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల కుటుంభాలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా మరిన్ని ఉచిత శిక్షణ కేంద్రాలను నిర్వహించేందుకు తనవంతు సహకారం అందిస్తానని స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, టెక్నికల్ ట్రైనింగ్ ఇంచార్జ్ ప్రసన్న లు తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో కూచిపూడి నృత్య ప్రదర్శన



**కీసర, సెప్టెంబర్ 06, ( నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్నా రాంపల్లి ఒకటో వార్డు రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీలో వినాయకచవితి 10వ రోజు సందర్భంగా రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో లలిత కళ నాట్యమండలి, నంది అవార్డు గ్రహీత, మాధురి వేణుగోపాల్ వారి కూచిపూడి నాట్య బృందంచే నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి స్ఫూర్తిని పంచుతూ సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు కూడా ప్రదర్శించరు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది కూచిపూడి నృత్య ప్రదర్శన. చిన్నారులు అద్భుతమైన కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు, సంప్రదాయ శైలిలో అందంగా అలంకరించుకున్న చిన్నారుల ప్రదర్శన కాలనీవాసులను మంత్రముగ్ధులను చేసింది, వారి నృత్య నైపుణ్యం, వినాయక చవితి శోభను మరింత పెంచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ ని ఆహ్వానించి సాలువాతో సత్కరించారు. అనంతరం తమ చేతులు మీదుగా మాధురి వేణుగోపాల్ ను సాల్వాతో సత్కరించి సంతోషం వ్యక్తం చేశారు, తదుపరి చిన్నారులను అభినందిస్తూ ప్రశంస షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గణనీయ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరీ దేవికి కుంకుమార్చన నిర్వహించి, వినాయకుడిని దర్శించుకొని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాయల్ ఫోర్ట్ కల్చర్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ పరమేశ్వర్, స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ డాక్టర్ ప్రదీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్ కమిటీ ఇంచార్జ్ సురేష్, జయప్రకాష్ శర్మ , ట్రెజరర్ నాగార్జున రెడ్డి, సెక్రటరీ రామకృష్ణ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రసన్నకుమార్, ఎస్ దినేష్ కుమార్, మహేందర్ రెడ్డి, కిషోర్, నాగేంద్ర రెడ్డి, చంద్రశేఖర్, చంద్రారెడ్డి, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పురాతన ఉన్నత పాఠశాల భవనాన్ని సైన్స్ మ్యూజియంగా మార్చాలి

**విద్యార్థులకు ఉపయోగపడేలా మ్యూజియంను తీర్చిదిద్దాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 6(నినాదం) :** ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని పూర్తిగా సైన్స్ మ్యూజియంగా విద్యార్థులకు ఉపయోగపడేలా ఆధునికంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు కేటాయిస్తామని.. పారదర్శకంగా సద్వినియోగం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగుతున్న సైన్స్ మ్యూజియంను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పురాతన పాఠశాల తరగతులను పక్కనున్న నూతన భవనంలోకి వారం రోజుల్లోగా తరలించాలన్నారు. ప్రస్తుతం అక్కడే కొనసాగుతున్న డీసీబీ ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం కార్యాలయం మరోచోటకు, ఓపెన్ స్కూల్ కేంద్రం సీతారాంపూర్ లోని ఎంపీపీఎస్ పాఠశాల సమీప భవనంలోకి తరలించాలన్నారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియం కలియ తిరుగుతూ మినీ ప్లానిటోరియం, డైనోసారోస్, ఇతర సైన్స్ పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పురాతన పాఠశాల భవనాన్ని పూర్తిగా సైన్స్ మ్యూజియానికే కేటాయించాలన్నారు. సైన్స్ మ్యూజియంలో రోబోటిక్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆర్ట్ (క్రాఫ్ట్) కంప్యూటర్ ల్యాబ్ కోసం ప్రత్యేక గదులు, విద్యార్థుల కోసం సెమినార్ హాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించకుండా సకాలంలో మరమ్మత్తులు చేపట్టి పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్ , జిల్లా సైన్స్ అధికారి జైపాల్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్ట్ ప్రారంభం



**చేవెళ్ళ సెప్టెంబర్06(నినాదం):** చేవెళ్ల పట్టణంలో న్యాయసేవలను మరింత అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో నిర్మించిన అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టను శనివారం హైకోర్టు న్యాయమూర్తి అభినంద్ కుమార్ షేవిలి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్జీలు, స్థానిక ఎమ్మెల్యే, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కొత్త కోర్టు ప్రారంభం వల్ల స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని హాజరైన వారు అభిప్రాయపడ్డారు.

NINADAM CINEMA


# పుష్ప-3 ఖచ్చితంగా ఉంటుంది

**సైమా వేడుకల వేదికపై సుకుమార్**



అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పుష్ప. అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్న ఈ మూవీ దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా లోనూ సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్ బాబు) విభాగాల్లో 'పుష్ప 2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం రానున్నట్లు– గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు 'పుష్ప 3' ఉంటుందా.. ఉండదా అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ– ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందిగా..' అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబర పడుతున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌కు ఒక పాట షూట్ చేశారు. అది విని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చి 'అదరగొట్టావ్.. నీ పాటతో చాలా రోజుల తర్వాత నాలో డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్' అని అన్నారు. ఆ మాటకు గాల్లో తేలిపోయానని దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. మహేశ్ – రాజమౌళి ప్రాజెక్ట్ (ఎస్ఎస్ఎంబి29) కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. త్వరగా విడుదలవ్వాలని నేనూ ఎదురుచూస్తున్నా. కానీ మన చేతుల్లో ఏమీ లేదు. అంతా రాజమౌళి చేతుల్లోనే ఉందని సుధీర్ బాబు అన్నారు. నేను ప్రభాస్‌తో చేయనున్న ప్రాజెక్ట్ కోసం అందరూ వేచి ఉండండి. ఆయన డేట్స్ ఇవ్వగానే మొదలు పెట్టేస్తాం. మోక్షజ్ఞతో చేయనున్న సినిమా గురించి నిర్మాతలు ప్రకటించే వరకూ నేను రివీల్ చేయను అని ప్రశాంత్ వర్మ అన్నారు. పెద్ది సినిమా 50 శాతం పూర్తయింది. రామ్ చరణ్ అద్భుతంగా చేశారు ఇప్పటి వరకూ చూడని చరణ్‌ను ఈ సినిమాలో చూస్తారని రత్నవేలు తెలిపారు. నన్ను అభిమానించే ఆడియన్సే నాకు స్ఫూర్తి. నేను ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగులు వేస్తున్నాను. మీ అందరి సపోర్ట్ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటున్నా. మరింత కష్టపడి పని చేస్తానని మీకు ప్రామిస్ చేస్తున్నానంటూ భాగ్య శ్రీ బోర్సే అన్నాడు. గతేడాది విడుదలైన సినిమాల్లో నాకు 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' నచ్చాయని నిహారిక తెలిపింది.

# దసరాకు విజయవాడ ఉత్సవ్ : సందడి చేయనున్న స్టార్ హీరోలు



ప్రతీ యేటా దసరా సీజన్‌లో సినిమాల జాతర ఉంటుందని తెలిసిందే. మూవీ లవర్స్‌తోపాటు– అభిమానులకు పసందైన వినోదాన్ని అందించేందుకు స్టార్ యాక్టర్లు థియేటర్లలో సందడి చేస్తుంటారు. అయితే ఈ సారి మాత్రం దసరా వస్తారనుకున్న హీరోలు మాత్రం థియేటర్లలోకి రావడం లేదు. కానీ అభిమానులను ఏ మాత్రం నిరాశపర్చకుండా విజయ దశమిని ప్రత్యేకంగా జరుపుకునేలా ప్లాన్ చేశారు. దసరా ఫెస్టివల్‌కు ఏకంగా ముగ్గురు స్టార్ హీరోలు ఈవెంట్స్‌తో సందడి చేయనున్నారు. కనగదుర్గ అమ్మవారు కొలువుదీరిన విజయవాడలో వీరు కలవబోతున్నారు.. చిరంజీవి, పవన్ కల్యాణ్, బాలకృష్ణలు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేయనున్నారు. తాజా కథనాల ప్రకారం చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు, బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 ఆడియో ఆల్బమ్ లాంచ్ ఈవెంట్స్‌తోపాటు– పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ విజయవాడ ఉత్సవ్‌లో హైలెట్‌గా నిలువనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ ఈవెంట్స్‌లో తెలుసు కదా టీం మెంబర్స్ అయిన సిద్దు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి సందడి చేయనున్నట్టు– ఇన్‌సైడ్ టాక్. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కాలేజీల్లో ఈవెంట్స్ ప్లాన్ చేయగా.. మ్యూజికల్ నైట్స్‌లో టాలీవుడ్ టాప్ మ్యూజిక్ కంపోజర్లు, సింగర్లు శంకర్ మహదేవన్, ఆర్‌పీ పట్నాయక్, సునీత, గీతామాధురి, రాహుల్ సిప్లిగంజ్ సందడి చేయనున్నారని సమాచారం. అంతేకాదు కృష్ణా నది తీరాన ది మిస్ విజయవాడ బ్యూటీ– పీజియాంట్, మారథాన్ రేస్, బోటు– రేసు ఫెస్టివల్‌కే హైలెట్‌గా నిలువనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 జరిగే ఈ ఈవెంట్స్‌కు విజయవాడ వేదిక కానుంది.

# మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం



ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభో త్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు–డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్టును చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు– సమాచారం.

# అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక



సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప–2, కల్కిబౌశ) చిత్రాలకు నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు–డిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.

# ఆ పార్ట్ చూపిస్తూ రచ్చ చేస్తున్న వర్ష బొల్లమ్మ..


**సిగ్గు లేకుండా ప్రేమలో పడిపోయానంటూ పోస్ట్**



యంగ్ హీరోయిన్ వర్ష బొల్లమ్మ 'సతురన్' మూవీతో పరిచయం అయింది. ఇక 'చూసి చూడంగానే' సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. పలు మూవీస్ చేసినప్పటికీ వర్ష బొల్లమ్మ పెద్దగా ఫేమ్ సంపాదించుకోలేకపోయింది. ఇక గత ఏడాది 'ఊరు పేరు భైరవ కోన' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవల 'తమ్ముడు'(%ఝ్ఘుఎఎబఒబ%)తో వచ్చి భారీ డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఇక ఆ తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్ రాకపోవడంతో సోషల్ మీడియాపై తన పూర్తి ఫోకస్ పెట్టింది. నిత్యం పలు హాట్ ఫొటోలతో క్రేజీ పోస్టులు పెడుతోంది. తాజాగా, వర్ష ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫొటోలు షేర్ చేస్తూ షాకింగ్ క్యాప్షన్ ఇచ్చింది. డెనిమ్ షర్ట్ ధరించి ప్యాంటు వేసుకోకుండా ఒంటరిగా బీచ్‌కు వెళ్లిన ఈ భామ థైయ్స్ చూపిస్తూ రచ్చ చేసింది. ఇక ఈ పోస్ట్‌కు సిగ్గు లేకుండా సముద్రంతో ప్రేమలో పడిపోయానంటూ క్యాప్షన్ పెట్టింది. దీంతో ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు సిచ్యువేషన్ షిప్‌లో ఉన్న ఆనందంలో ప్యాంట్ వేసుకోవడం మర్చిపోయావా.. అని కొందరు అంటుంటే.. మరికొందరు మాత్రం ఎక్కడ దొరుగుతాయి ఇలాంటి క్యాప్షన్స్.. నీ తోడలు నువ్వు పెట్టిన క్యాప్షన్ సూపరో సూపర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# హైప్‌ను క్రియేట్ చేస్తున్న స్పిరిట్

**బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తి**



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే భారీ స్థాయిలో హైప్‌ను క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సందీప్ రెడ్డి స్వయంగా ఒక షాకింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ మూవీ షూటింగ్ త్వరలో మొదలవుతుందన్నారు. ఇప్పటికే బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. యానిమల్ –టైంలో మాదిరిగానే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తిచేస్తే, సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో ముందే అర్థమవుతుంది. ఇది –టైమ్, ప్రొడక్షన్ బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తుంది అని అన్నారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా నిజాయితీగలవాడు, కోపం లేకుండా పని చేసే వ్యక్తి. స్టార్ అన్న అహంకారం ఆయనలో ఏమాత్రం లేదు. నేను ఊహించిన దానికన్నా ఎక్కువగా ఆయన ఈ సినిమాకు సహకరిస్తున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వస్తాం అని అన్నారు. 'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787